

# నేటిధాత్రి ®
తెలుగు వార్త పత్రిక

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

గురువారం 12-02-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 270 రూ॥ 6.00


# రేవంత్‌కు ప్రతిష్టాత్మకంగా




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


# మున్సిపల్ ఎన్నికలు






## మున్సిపల్ శాఖ ఆయన కింద ఉండటమే ప్రధాన కారణం

- మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణపై మున్సిపల్ ఫలితాల ప్రభావం
- 2029 ఎన్నికల వరకు రేవంత్ పదవికి ఢోకా వుండదు
- ఫలితాలు తారుమారైతే అసమ్మతి గళాలు బలపడవచ్చు
- సానుకూల ఫలితాలు బీఆర్ఎస్‌కు మళ్లీ ఊపిరిపోస్తాయి
- రేవంత్ ప్రభుత్వంపై మరింత దూకుడు పెంచవచ్చు
- కొన్ని అర్బన్ ప్రాంతాల్లో తన పట్టును నిలుపుకోవడానికి బీజేపీ కృషి
- పట్టణ వోటర్ల మనోగతం వేరు
- పంచాయతీ ఎన్నికల ఫలితాలను ప్రామాణికంగా తీసుకోవడం సరికాదు

## రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు మరింత ఆత్మవిశ్వాసాన్నివ్వగలవు

హైదరాబాద్, నేటిధాత్రి:
పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు హోరాహోరీ తలపడ్డాయి. గతఉప ఎన్నికల్లో సాధించిన విజయాలు, పంచాయతీ ఎన్నికల్లో సాధించిన 53 నుంచి 55 శాతం పంచాయతీలు అధికార కాంగ్రెస్‌లో పూర్తిస్థాయి ఉత్సాహాన్ని నింపాయనడం కంటే, విపక్ష బీఆర్ఎస్‌పై తన ఆధిపత్యాన్ని కొంతమేర నిలబెట్టుకున్నదని చెప్పాలి. ముఖ్యంగా గత అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో పూర్తిగా దెబ్బతిన్న బీఆర్ఎస్ పంచాయతీ ఎన్నికల్లో 26.99% నుంచి 33% వరకు పంచాయతీలను కైవసం చేసుకోవడం ద్వారా పడిలేస్తున్న సంగతిని కాంగ్రెస్‌కు సుస్పష్టంగా తెలియజెప్పింది. ఇవి ఒకరకంగా అధికార పార్టీకి ప్రమాదఘంటికలేనని చెప్పాలి. కంటోన్మెంట్, జూబిలీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలవడం వెనుక స్థానిక కారణాలుండవచ్చు. కానీ పంచాయతీ ఎన్నికల్లో 80 నుంచి 85శాతం పంచాయతీలను గెలుచుకున్నప్పుడు మాత్రమే అధికార కాంగ్రెస్‌కు రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలపై గట్టి పట్టున్నదని స్పష్టమవుతుంది. కానీ 50% కంటే కొద్దిగా ఎక్కువ స్థానాలు గెలవడం కాంగ్రెస్‌కు శుభసూచికం కాదు. రైతుభరోసా, వంటి సంక్షేమ పథకాల సత్వర అమలు, నీటిపారుదల, పంచాయతీల పనితీరు గ్రామీణ ఓటర్ల ను ప్రధానంగా ప్రభావితం చేస్తాయి. 80 నుంచి 85శాతం పంచాయతీలు కైవసం చేసుకున్నట్లయితే గ్రామీణ తెలంగాణలో కాంగ్రెస్‌కు సానుకూల పవనాలు వీస్తున్నట్టుగా భావించాలి. కానీ పంచాయతీ ఎన్నికల ఫలితాలు దీనికి సంకేతించడంలేదు. పట్టణ వోటర్ల ప్రాధాన్యతలు గ్రామీణఓటర్లకు భిన్నం. ముఖ్యంగా వీరు మౌలిక సదుపాయాలు, సమర్థవంతమైన పాలన, సంక్షేమ పథకాల అమలు, శాంతిభద్రతలపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరిస్తారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల వోటర్ల మధ్య తమ అవసరాలకనుగుణమైన భిన్నత్వం వుండటంవల్ల పంచాయతీ ఎన్నికల్లో కాం గ్రెస్ సాధించిన కొద్దిపాటి సానుకూలత ప్రభావం, మున్సిపల్ ఎన్నికలపై పడుతుందనుకోవడంఅంత సమంజసం కాదు. గ్రామీణ ప్రాంతాల్లో కాంగ్రెస్ పూర్తి సానుకూలతను సాధించలేకపోవ డానికి ప్రధాన కారణం, ఇచ్చిన హామీలు, సంక్షేమ పథకాల అమల్లో జరిగిన జాప్యం. తెలంగాణ ప్రజల మనోభావాల్లో 2025 రెండో అర్థభాగం నుంచి 2026 ప్రారంభం వరకు ఎంతో తేడా కనిపిస్తోంది. ముఖ్యంగా ప్రభుత్వ పాలనపై వారి అభిప్రాయాలు, ప్రాధాన్యతల్లో వచ్చిన మార్పులు ఇందుకు ప్రధాన కారణం. దీన్ని అధికార కాంగ్రెస్ గుర్తించి జాగ్రత్త పడకపోతే బీఆర్ఎస్ ఈ పరిస్థితిని తప్పకుండా తనకు అనుకూలంగా మార్చుకోగలదు.

ఇక రేవంత్‌రెడ్డి భవిష్యత్తును ఈ మున్సిపల్ ఎన్నికలు నిర్దేశించనున్నాయి. ఇందులో గెలుపోట ముల ప్రభావం మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణపై తప్పనిసరిగా పడితీరుతుంది. పార్టీ అధిష్టానం కూడా మంత్రివర్గంలో ఇద్దరు, ముగ్గురు మంత్రుల పనితీరు బాగాలేదన్న ఉద్దేశంలో వున్న నేప థ్యంలో, ఎన్నికల ఫలితాలను మంత్రివర్గంలో మార్పులు చేర్పులకు ఉ పయోగించుకోవచ్చు. ఎన్నికల్లో విఫలమైతే, ఆరుగ్యారంటీలు, ఇతర సంక్షేమ పథకాలు పున్ణసమీక్షకు గురయ్యే అవకాశ ముంది. మున్సిపల్ శాఖ కూడా తన ఆధీనంలోనే వుండటంతో ఇక్కడ గెలుపు రేవంత్‌కు ప్రతి ష్టాత్మ కంగా మారింది. ఫలితాలు ఎలావున్నా 2029 అసెంబ్లీ ఎన్నికలవరకు రేవంత్‌రెడ్డి పదవికి ఎటు వంటి ఢోకా వుండదు. ఈ ఎన్నికల్లో విజయం పట్ల ధీమాగా వున్నప్పటికీ, ఇటీవల రేవంత్‌రెడ్డి హడావుడిగా మంత్రివర్గ అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడంతో, పార్టీ అంతర్గత స ర్వేలపై అనుమానాలు వ్యక్తమయ్యాయి. మున్సిపల్ ఎన్నికల ఫలితాలు సానుకూలంగా లేకపోతే, పార్టీలో నివురుగప్పిన నిప్పులా వున్న అసంతృప్తి ఒక్కసారి బయటకు వెల్లడికావచ్చు. ఆసంతృప్తులు అప్పుడు తమ గళాన్ని మరింత గట్టిగా వినిపించడం మొదలుపెడతారు. ఇక పెరిగిన పం చాయతీ స్థానాలు బీఆర్ఎస్‌లో జోష్ నింపాయనడంలో ఎంతమాత్రం సందేహం లేదు. ముఖ్యంగా గత అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో చూపిన దారుణ పనితీరుకు ఈ ఫలితాలు పార్టీకి వెలుగు రేఖలుగా కనిపించివుండవచ్చు. ఓటర్ల మనోగతాన్ని రెండు అంశాలు ప్రభావితం చేస్తాయి. మొదటిది ప్రభుత్వ పనితీరు కాగా రెండవది విపక్షం ప్రదర్శించే చురుకుదనం. ఈ రెండు అంశాల ఆధారంగా ముఖ్యంగా పట్టణ ఓటర్లు తమ ఆలోచనాశైలిని మార్చుకుంటారు. పట్టణ ప్రాంత ఓటర్లలో వస్తున్న మార్పును ఎప్పటికప్పుడు పసిగట్ట గలిగే రాజకీయ సునిశితత్వం ప్రదర్శించగలిగే పార్టీలు వెంటనే మేల్కొని పరిస్థితిని తమకు అనుకూలంగా మలచుకోవడమో, మరింత దెబ్బతినకుండా జాగ్రత్త పడటమో జరుగుతుంది. మొద్దునిద్ర ప్రదర్శించే పార్టీలు కనుమరుగు కాక తప్పదు. బీఆర్ఎస్ విపక్ష స్థానంలో వుండటం వల్ల సంక్షేమ పథకాల అమలు, పరిపాలన, శాంతి భద్రతలు వంటి అంశాలపై ప్రభుత్వంపై ఎప్పటికప్పుడు చేసే విమర్శలు, తమ పాలనలోని సానుకూలతలను ప్రజల మెదళ్లలో చొప్పించడానికి దోహదం చేస్తున్నాయి. కాంగ్రెస్‌కు ప్రభుత్వ యం త్రాంగం యావత్తు చేతిలో వున్నప్పటికీ, తమ పనితీరుపై ప్రజల్లో అసంతృప్తిని గుర్తించకపోతే ప్రమాదంలో పడక తప్పదు. ఎంత రాజకీయ చాతుర్యం వున్నా ప్రజల్లో వ్యతిరేకత ఒక్కసారి మొదలైతే అది సునామీ మాదిరిగా రూపొందకమానదు.

ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల్లో 85% నుంచి 90% స్థానాలు కైవసం చేసుకుంటామన్న ధీమా మంత్రుల్లో వ్యక్తమవుతోంది. ఇందుకు ప్రధాన కారణం అంతర్గత సర్వేల్లో కనిపించిన సాను కూలత! ఇప్పటికే ఏకగ్రీవమైన 14 వార్డుల్లో 12 వార్డులను కాంగ్రెస్ గెలుచుకోవడం కొంత మానసికపరమైన సానుకూలతను కలుగజేయడం కూడా కాంగ్రెస్ మంత్రుల్లో కనిపిస్తున్న ధీమాకు కారణం కావచ్చు. అదీకాకుండా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతి మున్సిపల్ పట్టణానికి ఒక మాస్టర్‌ప్లాన్‌ను ప్రకటించడం, చెత్త తొలగింపు, మౌలిక సదుపాయాల కల్పన వంటివి తమకు అఖండ విజయాన్ని కట్టబెడతాయని కాంగ్రెస్ నేతలో గట్టి ధీమా వ్యక్తమవుతోంది. ఇదిలావుండగా 2023 అసెంబ్లీ ఎన్నికలను స్ఫురణకు తెచ్చుకుంటే, కాంగ్రెస్ గ్రామీణ ప్రాంతాల్లో అద్భుతమైన పనితీరు ప్రదర్శించగా, పట్టణ ప్రాంతాల్లో బీఆర్ఎస్ తన పట్టును కోల్పోలేదని స్పష్టమైంది. అదీకాకుండా ఇప్పుడు చాలా వార్డుల్లో కాంగ్రెస్ రెబెల్ అభ్యర్థుల బెడదను ఎదుర్కొనడం ఒక మైనస్‌గా మారింది. తెలంగాణలో అత్యంత కీలకమైన వరంగల్, కరీంనగర్ వంటి నగరాల్లో బీఆర్ఎస్‌కు సంస్థాగతంగా గట్టి పట్టును కొనసాగిస్తోంది. ఆయా నగరాల్లో బీఆర్ఎస్ నాయకులు హరీష్‌రావు, కేటీఆర్‌లు విస్తృతంగా పర్యటించి ప్రచార కార్యక్రమాల్లో పాల్గన్నారు. ముఖ్యంగా ఆ యా మున్సిపాలిటీలకు నిధుల కేటాయింపు, సంక్షేమ పథకాల అమలులో జాప్యంపై ప్రభుత్వాన్నిగట్టిగా నిలదీయడమే కాదు, తమ పార్టీ అధికారంలో వున్నప్పుడు ఈ పట్టణాల అభివృద్ధికి ఎటువంటి చర్యలు తీసుకున్నదీ స్పష్టంగా వివరించారు. విమర్శలు, ప్రతివిమర్శలతో ప్రచారం ముందుకు సాగిందనేది సత్యమే అయినప్పటికీ, ఎంతమేర ఇవి ఓటర్లను ప్రభావితం చేసి, తమకు అనుకూలంగా ఓట్లు పడేలా చేస్తాయనేది ప్రశ్నార్థకమే! ఇదిలావుండగా మహబూబ్‌నగర్, నల్గండ,రామగుండం మున్సిపల్ కార్పొరేషన్లలో మేయర్/ఛైర్‌పర్సన్ పదవులకు కాంగ్రెస్ గట్టిపోటీ ఇచ్చే స్థితిలో వున్నది. అయితే ఈ కార్పొరేషన్లలో 60–65% వరకు వార్డులను గెలుచుకొని సునాయా సంగా మేయర్ పదవులను పొందగలుగుతామన్న ఆత్మవిశ్వాసం ఇక్కడి కాంగ్రెస్ నాయకుల్లో కనిపిస్తోంది.

ఇక ఈ మున్సిపల్ ఎన్నికలు బీఆర్ఎస్‌కు అత్యంత కీలకంగా మారాయి. చావోరేవో అనే స్థాయిలో ప్రచారం నిర్వహించిన హరీష్, కేటీఆర్‌లకు మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ ఎక్కువ స్థానాలను కై వసం చేసుకోవడం చాలా అవసరం. రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు ఇవి సెమిఫైనల్స్‌గా భావించడమే ఇందుకు కారణం. 2020 మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ 100 మున్సిపాలిటీలను కైవ సం చేసుకుంది. రెండేళ్ల కాంగ్రెస్ పాలనకు ఈ ఎన్నికలు ఒక రెఫరెండంలా బీఆర్ఎస్ భావిస్తు న్నది. ఈ నేపథ్యంలో పార్టీ పటిష్టం కోసం "బీఆర్ఎస్ 3.0" వ్యూహాన్ని అమలు చేస్తోంది. బూత్‌స్థాయిలో పార్టీని మరింత పటిష్టం చేయడం, కొత్త నాయకత్వానికి స్థానం కల్పించడం. అభ్యర్థుల ఎంపికను స్థానిక నాయకత్వానికే అప్పగించడం ద్వారా విభేదాలకు తావులేకుండా చేయడం, కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థుల చేతిలో ఓటమిపాలైన నాయకులను తిరిగి ఆహ్వానించడాన్ని "బీఆర్ఎస్ 3.0" వ్యూహం కింద పార్టీ నాయకత్వం అమలు చేసింది. ఇదే సమయంలో కాంగ్రెస్‌లో చేరిన పదిమంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అనర్హత కేసు ఇప్పటికీ పెండింగ్‌లో కొనసాగుతుండం కూడాపట్టణ ప్రాంత ఓటర్లకు బీఆర్ఎస్ పట్ల సానుకూలతకు కారణమయ్యే అవకాశాలు లేకపోలేదు. మహారాష్ట్ర, కర్ణాటక సరిహద్దు ప్రాంతాల్లో తమకు తిరుగులేదని కమలనాథులు విశ్వాసంతో వు న్నారు. ఆదిలాబాద్, ఉత్తర తెలంగాణ ప్రాంతాల్లో గణనీయంగా వోట్లను చీల్చడంలో బీజేపీ కీలక పాత్ర పోషించనుంది. స్థానిక అభ్యర్థి బలాన్ని బట్టి, బీజేపీ చీల్చే ఓట్లు, బీఆర్ఎస్ గెలుపునకు లేదా ఓటమికి కారణం కాగలవు. ఇక ఏఐఎంఐఎం మహబూబ్‌నగర్‌కు చెందిన 16 డివిజన్లలోపోటీచేస్తున్నది. ఇదే సమయంలో తనకు గెలుపు కష్టమని భావించిన ప్రదేశాల్లో కాంగ్రెస్‌కు మద్దతిస్తోంది. మొత్తంమీద చెప్పాలంటే తెలంగాణ రాజకీయాలను మలుపుతిప్పే రీతిలో ఈ మున్ని పల్ ఎన్నికలు జరిగాయని చెప్పవచ్చు.




నిష్పక్షపాత వార్తల నిజరూపం
నేటిధాత్రి®
తెలుగు వార్త పత్రిక
21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం
గురువారం 12-02-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 21 సంచిక : 270 రూ॥ 6.00

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

నిష్పక్షపాత వార్తల నిజరూపం
నేటిధాత్రి®

# 21వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా , ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "20 మైలు రాళ్లు " దాటుకొని ముందుకు సాగుతూ , తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని , తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ పత్రికా ప్రయాణం సాగిస్తూ "21 వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో

మీరు ఇప్పటివరకు అందించిన , అందిస్తున్న సహాయ , సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....



మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444




వసంతాల అక్షరోద్యమం



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999

Corporate Office Address :

Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03
Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034




21st ANNIVERSARY 2004-2025
వసంతాల అక్షరోద్యమం

# నేటిధాత్రి ®

తెలుగు వార్త పత్రిక



## న్యాయవాదులకు ఆహ్వానం

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాలలో 21 సంవత్సరాల అనుభవం కలిగిన "నేటిధాత్రి" పత్రికలో "లీగల్ టీం" లో చేరడానికి జిల్లాల వారీగా ఐదు సంవత్సరాల అనుభవం కలిగిన ఆశావాహులైన న్యాయవాదులకు ఆహ్వానం.

ఆసక్తి కలిగిన న్యాయవాదులు బయోడేటాను కింది నెంబర్లకు వాట్సప్ ద్వారా పంపించగలరు.

"నేటిధాత్రి" కార్యాలయము. రోడ్ నెం. 3, బంజరహిల్స్,హైదరాబాద్
9908658888, 9989138678, 6281849354



గురువారం 12-02-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 270 రూ॥ 6.00


## ఓటేసిన పలువురు ప్రముఖులు




- కొడంగల్‌లో ఓటేసిన సీఎం రేవంత్
- మధిరల ఓటేసిన భట్టి విక్రమార్క

04 లో

## ఓటు హక్కు వినియోగించుకున్న పిసిసి చీఫ్




నిజామాబాద్, నేటిధాత్రి:
పట్టణంలోని నన్ ఫ్లవర్ హైస్కూల్‌లో టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ గారు తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన గొప్ప వరం ఓటు అని, ఓటింగ్ శాతం పెరిగినప్పుడే సమా జానికి మేలు చేసే నాణ్యమైన నాయకులు వస్తారని పేర్కొ న్నారు. నిజామాబాద్ గడ్డపై కాంగ్రెస్ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేస్తూనే, బీజేపీ మతం పేరుతో ప్రజలను రెచ్చగొట్టాలని చూస్తోందని విమర్శించారు. అభివృద్ధికి పట్టం కట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు వేయాలని ఆయన పిలుపునిచ్చారు.



## వేములవాడలో ఓటు వేసిన ఎన్నారై

వేములవాడ, నేటిధాత్రి:
ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని చెబుతున్న కొందరు

04 లో



# స్వర్ణాంధ్ర లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం

- 19 నెలల కాలంలోనే రాష్ట్రాన్ని గాడిలో పెట్టగలిగాం
- 2019 తర్వాత వ్యవస్థాగత పాలనా వైఫల్యాలు
- విద్యుత్, సాగునీటి పారుదల రంగాల్లో తిరోగమనం
- వ్యవస్థల నిర్వీర్యంతో కుంటు పడిన అభివృద్ధి రంగం
- ఉభయ సభలను ఉద్దేశించిన గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగం

### అభివృద్ధి, సంక్షేమం జోడెడ్లుగా ప్రగతి పయనం

అమరావతి, నేటిధాత్రి:
రాష్ట్ర విభజన తర్వాత ఏపీ ఎన్నో కీలక మార్పులు, పరిణామాలను చవిచూసిందని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అన్నారు. పరిమిత వనరులు ఉన్నప్పటికీ దీర్ఘకాలిక అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేసిందని చెప్పారు.

04 లో




# ముగిసిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్

- సాయంత్రం క్యూలో ఉన్న వారికి ఓటింగ్ అవకాశం
- చెదురుమొదురు ఘటనలు మినహా ప్రశాంతం

హైదరాబాద్, నేటిధాత్రి:
చెదురుమొదురు ఘటనలు మినహా తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ముగిసింది. సాయంత్రం 5 గంటల లోపు క్యూలో నిలుచున్న వారికి మాత్రమే అధికారులు ఓటు వేసే అవకాశం ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా 7 కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు పోలింగ్ పూర్తయింది. రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడా చెదురుమదురు ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఈ నెల 13న ఓట్లు లెక్కింపు ఉంటుందని, 16న కార్పొరేషన్ల మేయర్, డిప్యూటీ మేయర్, మున్సిపాలిటీల చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ఉంటుందని అధికారులు తెలిపారు. తుది ఓటింగ్ శాతం రాత్రికి వెల్లడి కానుంది. ఎన్నికల బరిలో ఉన్నవారి అదృష్టం ఈనెల 13న తేలబోతుంది. ఈ నెల 13న ఉదయం 8 గంటలకు



136 కేంద్రాల్లో ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. 16న కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్, మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక ఉంటుంది.:ఉదయం 7 గంటలకే ప్రారంభమైన ఓటింగ్ పక్రియ, సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. అక్కడక్కడా స్వల్ప ఉద్రిక్తతలు మినహా రాష్ట్రవ్యాప్తంగా ఓటర్లు ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే సాయంత్రం 5 గంటల సమయానికి క్యూలైన్లలో వేచి ఉన్న ఓటర్లందరికీ అధికారులు ఓటు వేసే అవకాశం కల్పించారు. రద్దీ ఎక్కువగా ఉన్న చోట టోకెన్లు జారీ చేసి ఓటింగ్ నిర్వహిస్తున్నారు. పోలింగ్ ముగిసిన వెంటనే ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్సులను సీల్ చేస్తారు. పోలీసుల భారీ భద్రత నడుమ వీటిని నిర్దేశించిన స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించారు. మధ్యాహ్నం 3 గంటల సమయానికే దాదాపు 62శాతం పైగా పోలింగ్ నమోదైంది. మున్సిపాలిటీల్లో ఓటింగ్ శాతం కార్పొరేషన్ల కంటే మెరుగ్గా ఉన్నట్లు ప్రాథమిక గణాంకాలు చెబుతున్నాయి. ఈ ఎన్నికలను ప్రధాన పార్టీలన్నీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి.

## గవర్నర్‌కు స్వాగతం పిలకిన సీఎం, స్పీకర్




అమరావతి, నేటిధాత్రి:
ఎపి అసెంబ్లీ సమావేశాలు బుధవారం ప్రారంభం అయ్యాయి. అసెంబ్లీ వద్దకు చేరుకున్న గవర్నర్ నజీర్‌కు సీఎం చంద్రబాబు, స్పీకర్ అయ్యన్నపాత్రుడు స్వాగతం పలికారు. అసెంబ్లీ సమావేశాలకు మాజీ సీఎం జగన్ సహా వైకాపా సభ్యులు



హాజరయ్యారు. గవర్నర్ ప్రసంగానికి పదేపదే ఆటంకం కలిగిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం కాసేపటికే సభ నుంచి జగన్‌తో పాటు ఎమ్మెల్యేలు బయటకు వెళ్లిపోయారు.

## మారిన గుర్తుల క్రమసంఖ్య



ఆందోళన వ్యక్తం చేసిన అభ్యర్థులు

మహబూబ్‌నగర్, నేటిధాత్రి:
మున్సిపల్ ఎన్నికల్లో

04 లో



## ఓటు వేసిన జగదీశ్ రెడ్డి

ఫోన్ ట్యాపింగ్‌పై పొంగులేటి వ్యాఖ్యలపై ఆగ్రహం

సూర్యాపేట, నేటిధాత్రి:
తన ఫోన్‌ను బీఆర్ఎస్ నాయకులు ట్యాపింగ్ చేస్తున్నారని మంత్రి పొంగులేటి వ్యాఖ్యానించడం

04 లో


## గవర్నర్ ప్రసంగం అడ్డుకునే యత్నం

సభలో నినాదాలు చేస్తూ వైసిపి వాకౌట్



అమరావతి, నేటిధాత్రి:
ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు బుధవారం గవర్నర్ ప్రసంగంతో ప్రారంభం అయ్యాయి. గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగిస్తున్న సమయంలో వైసీపీ సభ్యులు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ.. సభ నుంచి వాకౌట్ చేశారు. లడ్డు కల్తీ ఆరోపణలు,

12 లో



## వైకాపా కుట్రలపై అప్రమత్తంగా ఉండాలి

- మతాన్ని రాజకీయంగా వాడుకోవాలనే ఎత్తుగడ
- కూటమి నేతలకు పవన్ కళ్యాణ్ హెచ్చరిక

అమరావతి, నేటిధాత్రి:
వైకాపా కుట్రల పట్ల తెదేపా, జనసేన, భాజపా సభ్యులు అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్

12 లో



## బైక్‌పై తిరుగుతూ మంత్రి వివేక ప్రచారం

మంచిర్యాల, నేటిధాత్రి:
రాజ్యాంగ విలువను,

04 లో

# మూడు కార్పోరేషన్లుగా హైదరాబాద్

- జలమండలి పరిధి విస్తరిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు
- జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఆర్వీ కర్ణన్

హైదరాబాద్, నేటిధాత్రి:
జలమండలి పరిధిని విస్తరిస్తూ తెలంగాణ ప్రభుత్వం బుధవారం
జలమండలి పరిధిని విస్తరిస్తూ తెలంగాణ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. జీహెచ్ఎంసీతో పాటు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్(సీఎంసీ), మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్(ఎంఎంసీ)గా విభజించింది. ఈ క్రమంలోనే మూడు కార్పొరేషన్లకు కమిషనర్లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఆర్వీ కర్ణన్ కొనసాగుతుండగా.. సైబరాబాద్‌కు శ్రీజన, మల్కాజ్‌గిరి వినయ్ కృష్ణారెడ్డిలను రాష్ట్ర సర్కార్ నియమించింది.
కాగా.. ఓఆర్ఆర్ పరిధిలో నీటి సరఫరా, సివరేజ్ నిర్వహణను జీహెచ్ఎంసీ నుంచి జలమండలికి బదిలీ చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. నీటి సరఫరా, మురుగు వ్యవస్థలతో పాటు సంబంధిత మౌలిక వసతుల అభివృద్ధిని కూడా జలమండలి చేపట్టనుంది. నీటి




సరఫరా, మురుగు వ్యవస్థలతో పాటు సంబంధిత మౌలిక వసతుల అభివృద్ధి కూడా చేపట్టనుంది. మల్కాజ్‌గిరి జలమండలి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఎస్.పంకజ, హైదరాబాద్ ఈడీగా సామ్రాట్ అశోక్, సైబరాబాద్ ఈడీగా ఎం.సంతోష్, లోక్‌భవన్ జాయింట్ సెక్రటరీగా కె.శశి కిరణాచారిలను రాష్ట్ర సర్కార్ నియమించింది.
అలాగే.. కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి, కుత్బుల్లాపూర్ జోన్‌లతో కలిపి సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌గా ఏర్పాటు చేసింది. ఎల్‌బీ నగర్, ఉప్పల్, మల్కాజిగిరి జోన్ ప్రాంతాలతో మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్‌గా ఏర్పాటు చేయగా.. సికింద్రాబాద్, ఖైరతాబాద్, గోల్కొండ, చార్మినార్, రాజేంద్రనగర్, శంషాబాద్ జోన్‌లతో జీహెచ్ఎంసీని విభజించింది. ప్రస్తుతం 1450 చదరపు కిలోమీటర్ల

04 లో

## 11 వ తేదీ..11మంది..11 నిముషాలు

వైకాపా హాజరుపై స్పీకర్ ఛలోక్తులు



అమరావతి, నేటిధాత్రి:
ఏపీ అసెంబ్లీ లాబీలో మీడియాతో స్పీకర్ అయ్యన్నపాత్రుడు సరదా వ్యాఖ్యలు చేశారు.

12 లో

## కానిస్టేబుల్‌ను నిలదీసిని బీఆర్ఎస్, బీజేపీ

ఎల్లారెడ్డిలో మాజీ ఎమ్మెల్యే జాజుల ఆందోళన

కామారెడ్డి, నేటిధాత్రి:
మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా పలు

04 లో

## మహా శివరాత్రికి 2,243 ప్రత్యేక బస్సులు.. 43 శైవ క్షేత్రాలకు సర్వీసులు



హైదరాబాద్, నేటిధాత్రి:
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) రాష్ట్రవ్యాప్తంగా 2,243 ప్రత్యేక బస్సులను నడపాలని నిర్ణయించింది. శివరాత్రి సందర్భంగా వివిధ శైవక్షేత్రాలకు వెళ్లే భక్తులకు ఎలాంటి రవాణా అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టింది.
ఈ నెల 15న మహా శివరాత్రి ఉండటంతో, ఫిబ్రవరి 14 నుంచి 16 వరకు (మూడు రోజులు) ఈ ప్రత్యేక సర్వీసులు నడవనున్నాయి. రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి 43 శైవక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు.

**ప్రధాన క్షేత్రాలకు కేటాయించిన బస్సులు:**

- శ్రీశైలానికి – 781
- వేములవాడకు – 416
- ఏడుపాయలకు – 249
- కీసరగుట్టకు – 326
- వేలాలకు – 127
- కాళేశ్వరానికి – 71

అదనంగా కొమురవెల్లి, అలంపూర్, ఉమామహేశ్వరం, పాలకుర్తి, రామప్ప తదితర ఆలయాలకు 273 ప్రత్యేక సర్వీసులు నడపనున్నారు.
హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్, జేబీఎస్, సీబీఎస్, ఐఎస్ సదన్, కేపీహెచ్‌బీ,

04 లో

## కరీంనగర్‌లో ఓటేసిన బండి దంపతులు



- ఫోన్ ట్యాపింగ్‌పై రేవంత్‌కు చిత్తశుద్ధి లేదని వ్యాఖ్య
- కేసీఆర్‌పై చర్యలకు వెనకాడుతున్నారని విమర్శ

కరీంనగర్, నేటిధాత్రి:
మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా జ్యోతినగర్ ఎస్ఆర్ హైస్కూల్లో కుటుంబ సభ్యులతో కలిసి కేంద్రమంత్రి బండి సంజయ్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బండి సంజయ్ మరోసారి విరుచుకుపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ ఎవరు చేస్తున్నారో సీఎం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్‌పై రేవంత్ రెడ్డివి ఊకదంపుడు ప్రసంగాలు మాత్రమే అని ఎద్దేవా చేశారు. కేసీఆర్‌కు రేవంత్ భయపడుతున్నారా? కేసీఆర్ కుటుంబంపై చర్యలు తీసుకోరా? అని మంత్రి ప్రశ్నించారు. అంతేకాకుండా.. రేవంత్ రెడ్డికి రాజకీయాల మీద ఉన్న శ్రద్ధ.. రైతులపై లేదని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. యూరియా పక్కదారి పడుతున్నా ఏమీపట్టడం లేదా అని ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ నేతలు బ్లాక్‌లో యూరియా అమ్ముకుంటున్నారని ఆరోపించారు. కేంద్రాన్ని విమర్శించడం తప్ప.. రాష్ట్రం ఏం చేస్తోందని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం.. రైతు ద్రోహి అంటూ వ్యాఖ్యానించారు. టీవీల ముందు తప్ప.. రైతుల పట్ల బాధ్యత లేదా అని, యూరియా మీద కనీసం సమీక్ష చేయరా అని నిలదీశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ హయాంలో రైతులు గోసపడారని మంత్రి అన్నారు.

## మార్చి 7 వరకు అసెంబ్లీ సమావేశాలు




- 14న బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న మంత్రి కేశవ్
- 15,16. సెలవులు..17, 18వ తేదీల్లో బడ్జెట్‌పై చర్చ
- 24, 25, 26 తేదీల్లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు క్రీడాపోటీలు
- బిఎసి సమావేశంలో సమావేశాల నిర్వహణపై నిర్ణయం

అమరావతి, నేటిధాత్రి:
ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు మార్చి 7 వరకు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. 14

12 లో

# స్వర్ణాంధ్ర లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం



అమరావతి, నేటిధాత్రి:

రాష్ట్ర విభజన తర్వాత ఏపీ ఎన్నో కీలక మార్పులు, పరిణామాలను చవిచూసిందని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అన్నారు. పరిమిత వనరులు ఉన్నప్పటికీ దీర్ఘకాలిక అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేసిందని చెప్పారు. 2019లో జరిగిన ప్రభుత్వ మార్పు రాష్ట్ర పురోగతికి విఘాతం కలిగించిందన్నారు. ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా బుధవారం ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించారు. ప్రజా సంక్షేమం అనే కోణంలోనే.. ప్రభుత్వం ప్రతీ నిర్ణయాన్ని తీసుకుంటోందని తెలిపారు. ఏడాదికి రూ.33వేల కోట్లతో సూపర్ సిక్స్ సహా ఇతర డీబీటీ కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. 63.12 లక్షల మందికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల ద్వారా ప్రయోజనం చేకూరుతోంద న్నారు. 66 లక్షలకు పైగా విద్యార్థులకు తల్లికి వందనం ద్వారా ఆర్థిక సాయం అందుతోందని గవర్నర్ వెల్లడించారు. 2019 తర్వాత వ్యవస్థాగత పాలనా వైఫల్యాలు తలెత్తాయి. రాష్ట్ర అభివృద్ధి స్తంభించింది. ఆర్థిక ఒత్తిడి తీవ్రమైంది. వ్యవస్థలు విధ్వంసమయ్యాయి. మౌలిక సదుపాయాలు, విద్యుత్, సాగు నీటి పారుదల రంగాలు తీవ్ర తిరోగమనం చవిచూశాయి. గత చేదు అనుభవాలతో విసిగి వేశారిన ప్రజలు.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారు. గత 19 నెలలుగా మా ప్రభుత్వం పునరుద్ధరణ దశ నుంచి ప్రగతి పథం వైపు పయనిస్తోంది. సూపర్-6, ఇతర సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. అభివృద్ధి కార్యకలాపాలను పునఃప్రారంభించడంపై ప్రధానంగా దృష్టి పెట్టాం. విధానాలు, వ్యవస్థలు, వ్యయ ప్రాధాన్యాలలో కీలక సవరణలు చేశాం. 7 శ్వేతపత్రాల విడుదల ద్వారా పారదర్శకతకు పెద్దపీట వేశాం. సంక్షేమాన్ని అభివృద్ధితో సమతుల్యం చేయడానికి పది సూత్రాలు రూపొందించాం. సంపదను సృష్టించే ప్రగతి చక్రాన్ని నిర్మించడమే దీని లక్ష్యం. స్వర్ణాంధ్ర విజన్ ఒక స్పష్టమైన ఆర్థిక మార్గాన్ని నిర్దేశించిందని గవర్నర్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అందుతోందని గవర్నర్ తెలిపారు. అన్నదాత సుఖీభవ ద్వారా రూ.20 వేల చొప్పున 46.86 లక్షల మంది రైతులకు లబ్ది చేకూరుతోందన్నారు. దీపం 2.0 పథకం ద్వారా 1.08 కోట్ల మంది పేద కుటుంబాలకు ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని పేర్కొన్నారు. మెగా డీఎస్సీ ద్వారా 15,941 ఉపాధ్యాయ పోస్టుల భర్తీతో పాటు 5,757 మంది కానిస్టేబుళ్ల రిక్రూట్మెంట్ కూడా ప్రభుత్వం పూర్తి చేసిందని వివరించారు. మత్స్యకార సేవలో పథకం ద్వారా 1.2 లక్షల మందికి రూ.20 వేల చొప్పున ఆర్థిక సాయం అందుతోందని తెలిపారు. లక్ష మందికి పైగా హ్యాండ్లూమ్, పవర్‌లూమ్‌లపై ఆధారపడిన చేనేత కుటుంబాలకు 200, 500 యూనిట్ల చొప్పున ఉచిత విద్యుత్ అందిస్తోందని గవర్నర్ చెప్పారు. విభజన సమస్యలతో పాటు వారసత్వంగా వచ్చిన ఆర్థిక నష్టాలతో ప్రభుత్వం పాలన ప్రారంభించిందని అబ్దుల్ నజీర్ చెప్పుకొచ్చారు. విభజన తర్వాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం చేసిన అభివృద్ధిని గత పాలకులు ధ్వంసం చేశారన్నారు. వ్యవస్థలను నిర్వీర్యం చేయడంతో అభివృద్ధి ఆగిపోయిందని.. ఆర్థికపరమైన ఇబ్బందులు పెరిగాయని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగేలా గత పాలకులు పాలించారని.. 22ఏ అధికరణను దుర్వినియోగం చేశారన్నారు. మౌలిక వసతులైన విద్యుత్, సాగునీరు, రహదారులు లాంటి రంగాల్లో అభివృద్ధి కుంటుపడిందని గవర్నర్ తెలిపారు. 2024లో రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేసే బాధ్యతను ప్రజలు కూటమికి అప్పజెప్పారని.. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నాయకత్వంలో ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో ప్రభుత్వ పాలన అద్భుతంగా సాగుతోందని వెల్లడించారు. 19 నెలల కాలంలోనే రాష్ట్రాన్ని పునర్నిర్మించి గాడిలో పెట్టిందన్నారు. రాష్ట్రంలో సూపర్ సిక్స్ సహా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు రీస్టార్ట్ అయ్యాయని తెలిపారు. తొలి 9 నెలల కాలంలో దిద్దుబాటు చర్యలు, పాలసీలు, వ్యవస్థల పునరుద్ధరణ వంటి అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పారు. ఏడు శ్వేతపత్రాలను విడుదల చేసి పారదర్శకమైన పాలనను కూటమి ప్రభుత్వం చేపడుతోందని వివరించారు. స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంతో పాలన సాగిస్తోందన్నారు. పది సూత్రాలను నిర్దేశించుకుని.. ప్రజలకు సుపరిపాలన అందించేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అభివృద్ధిని, సంక్షేమాన్ని సమతూకంగా చేసుకుని ప్రభుత్వ పాలన సాగుతోందని అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు. జీరో పావర్టీ లక్ష్యంగా ప్రభుత్వం పాలన సాగిస్తోందని గవర్నర్ వెల్లడించారు. ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్మెంట్ సిస్టమ్ ద్వారా ప్రతీ కుటుంబానికి అవసరమైన ప్రయోజనాలను అందిస్తున్నామన్నారు. త్వరలో ఫ్యామిలీ కార్డును అందించేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని తెలిపారు. పీ4 ద్వారా పేద, ధనిక వర్గాల మధ్య తారతమ్యాలను తగ్గించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఎవరూ ఆకలితో ఉండకూడదనే సూత్రంతో 113 నియోజకవర్గాల్లో 205 అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేసిందని చెప్పారు. త్వరలో మిగిలిన నియోజకవర్గాల్లోనూ గ్రామీణ అన్నా క్యాంటీన్లను ప్రభుత్వం ఏర్పాటు చేయనుందని గవర్నర్ నజీర్ వెల్లడించారు. అందరికీ ఇల్లు.. అనే లక్ష్యంతో గృహ నిర్మాణ పథకాన్ని ప్రభుత్వం చేపడుతోందన్నారు గవర్నర్. ఎస్సీ వర్గీకరణ ద్వారా అన్ని వర్గాలకూ న్యాయం జరిగేలా చేసిందన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యం కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పుకొచ్చారు. బీసీల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న ప్రభుత్వం.. వారికి మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రయత్నిస్తోందన్నారు. ఎంఎస్ఎంఈల ద్వారా బీసీ వర్గాలను బలోపేతం చేసేందుకు కార్యాచరణ చేపట్టిందన్నారు. మైనారిటీలకు భద్రత, వారికి అభివృద్ధిలో భాగస్వామ్యం, విద్య, ఆర్థిక సహకారంతో మేలు చేకూరుస్తోందని తెలిపారు. వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని గవర్నర్ స్పష్టం చేశారు.రాష్ట్రం ఐటీ, క్వాంటమ్ కంప్యూటింగ్ లాంటి రంగాల్లో దూసుకెళ్తోందని గవర్నర్ పేర్కొన్నారు. ప్రముఖ పరిశ్రమల భాగస్వామ్యంతో రాష్ట్రానికి అంతర్జాతీయ గుర్తింపు వస్తోందన్నారు. అంతర్జాతీయ సంస్థలు.. ఏపీని పెట్టుబడులు, నాలెడ్జ్ ఎకానమీకి గమ్యస్థానంగా ఎంచుకున్నాయని తెలిపారు. టెక్నాలజీని అందిపుచ్చు కోవటం ద్వారా యువతకు భవిష్యత్తులో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంచేలా ప్రణాళికతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తోందని గవర్నర్ వివరించారు. ప్రజలకు వైద్య ఖర్చులు తగ్గించేలా.. సంజీవని కార్యక్రమం ద్వారా ప్రజల ఆరోగ్య భద్రతను బలోపేతం చేస్తోందన్నారు. యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా రాష్ట్రంలో ప్రజలందరికీ ఉచిత ఆరోగ్య బీమా కల్పించేందుకు కృషి చేస్తోందని గవర్నర్ తెలిపారు. రాష్ట్రంలోని ప్రతీ వ్యక్తికి రూ.2.5 లక్షల వరకూ సమగ్ర ఆరోగ్య బీమా కల్పించేందుకు ప్రభుత్వం ఈ పథకాన్ని అందుబాటులోకి తెస్తోందన్నారు. 1.43 కోట్ల పేద కుటుంబాలకు రూ.25 లక్షల వరకు నగదురహిత వైద్యం అందుబాటులోకి తీసుకువస్తోందని అన్నారు. క్యాన్సర్ సహా ఇతర ఖరీదైన చికిత్సలకు ఎలాంటి పరిమితి లేకుండా ప్రభుత్వం ఈ బృహత్ పథకాన్ని చేపడుతోందని చెప్పారు గవర్నర్. వృద్ధుల సంఖ్య పెరగడం వివిధ దేశాలకు సవాల్‌గా మారిందని.. దీనిపై సరైన విధానాన్ని రూపొందించాలని సభను కోరుతున్నట్లు గవర్నర్ తెలిపారు. అక్రమ మద్యం తయారీ నుంచి విముక్తి కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని.. గంజాయి నిర్మూలనలో పురోగతి సాధించిందన్నారు. యువతకు నైపుణ్య శిక్షణ అందించి మెరుగైన ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభించేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పనకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని స్పష్టం చేశారు. 'వీబీ జీ రామ్ జీ' పథకం ద్వారా ఉపాధి రోజులను 100 నుంచి 125 రోజులకు పెంచారన్నారు. అభివృద్ధి వ్యూహంలో మహిళలే కేంద్ర బిందువులని.. ఆర్థిక భాగస్వాములు, స్వయం పేరుతో డ్వాక్రా మహిళలు రూపొందించిన ఉత్పత్తులకు బ్రాండింగ్ చేస్తోందన్నారు. ఏడాదికి లక్ష మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా ప్రభుత్వం తీర్చిదిద్దుతోందని.. వచ్చే ఏడాది 5 లక్షల మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా మార్చాలనే లక్ష్యాన్ని నిర్దేశిరచుకుందని తెలిపారు. అంగన్ వాడీలను బలోపేతం చేసి.. గర్భిణులు, పిల్లలకు పౌష్టికాహారాన్ని అందిస్తోందన్నారు. మిషన్ వాత్సల్య, మిషన్ శక్తి ద్వారా మహిళలకు న్యాయ సహకారం కూడా అందిస్తోందని గవర్నర్ అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు.



## సైబర్ నేరాల పట్ల అవగాహనతో ఉండాలి

### నల్లబెల్లి గ్రామ సర్పంచ్ -జక్కి అనిత శ్రీకాంత్



వర్ధన్నపేట, నేటిధాత్రి:

నల్లబెల్లి గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమాన్ని బుధవారం రోజున నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నల్లబెల్లి గ్రామ సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్ మరియు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సౌజన్య పాల్గొని ప్రజలకు ఈ కేవైసీ పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలియజేస్తూ సైబర్ నేరగల పట్ల అవగాహనతో మెలగాలని ఎలాంటి ఓటీపీలు ఎవరికి చేరు చేయకూడదని తెలియజేశారు అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఇన్సూరెన్స్ గురించి తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మేకల దేవేందర్, ఆర్థిక అక్షరాస్యత కోఆర్డినేటర్ రాజేశ్వరి, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## ఓటేసిన పలువురు ప్రముఖులు






హైదరాబాద్, నేటిధాత్రి:

మున్సిపల్ ఎన్నికలను పురస్కరించుకుని పలువురు ప్రముఖులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. కొడంగల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు కొనసాగుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 116 మున్సిపాలిటీల్లో ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ ప్రారంభమైంది. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగిం చుకుంటున్నారు. సీఎం రేవంత్ రెడ్డి, కొడంగల్ లో ఓటు వేశారు. వికారాబాద్ జిల్లాలోని కొడంగల్ జడ్పీ హైస్కూల్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ కు వెళ్లి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఆయన హైదరాబాద్‌కు తిరిగి బయల్దేరారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మధిరలో ఓటేశారు. నిజామాబాద్ పట్టణంలో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఓటు హక్కు వినియోగించుకున్నారు. కరీంనగర్ పట్టణంలో ఓటేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్.. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు అనే ఆయుధాన్ని కుటుంబ సభ్యులతో కలిసి వినియోగించుకోవాలని బండి సంజయ్ కోరారు. మంచిర్యాలలోని హైటెక్‌సిటీలో 227వ నంబర్ పోలింగ్ బూత్‌లో మంత్రి వివేక్ వెంకటస్వామి ఓటు వేశారు. కామారెడ్డి పట్టణంలోని 151 పోలింగ్ బూత్ లో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎంపి ధర్మపురి అర్వింద్ తదితరులు కూడా తమ ఓటు హక్కను వినియోగించుకున్నరు. రాష్ట్రంలోని ఏడు కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు జరుగుతున్న ఈ పోలింగ్ సాయంత్రం 5 గంటలకు ముగిసింది.

## మహా శివరాత్రికి 2,243 ప్రత్యేక బస్సులు..

# 43 శైవ క్షేత్రాలకు సర్వీసులు



హైదరాబాద్, నేటిధాత్రి:

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) రాష్ట్రవ్యాప్తంగా 2,243 ప్రత్యేక బస్సులను నడపాలని నిర్ణయించింది. శివరాత్రి సందర్భంగా వివిధ శైవక్షేత్రాలకు వెళ్లే భక్తులకు ఎలాంటి రవాణా అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టింది.

ఈ నెల 15న మహా శివరాత్రి ఉండటంతో, ఫిబ్రవరి 14 నుంచి 16 వరకు (మూడు రోజులు) ఈ ప్రత్యేక సర్వీసులు నడవనున్నాయి. రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి 43 శైవక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు.

ప్రధాన క్షేత్రాలకు కేటాయించిన బస్సులు:

శ్రీశైలానికి -- 781

వేములవాడకు -- 416

ఏడుపాయలకు -- 249

కీసరగుట్టకు -- 326

వేలాలకు -- 127

కాళేశ్వరానికి -- 71

అదనంగా కొమురవెల్లి, అలంపూర్, ఉమామహేశ్వరం, పాలకుర్తి, రామప్ప తదితర ఆలయాలకు 273 ప్రత్యేక సర్వీసులు నడపనున్నారు.

హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్, జేబీఎస్, సీబీఎస్, ఐఎస్ సదన్, కేపీహెచ్‌బీ, బీహెచ్ఈఎల్ ప్రాంతాల నుంచి శ్రీశైలానికి ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయి. ఆయా ప్రాంతాల్లో షామియానాలు, కుర్చీలు, తాగునీరు, పబ్లిక్ అడ్రస్ సిస్టంలు ఏర్పాటు చేస్తున్నారు.

రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం ప్రత్యేక బస్సుల్లో టికెట్ ధరలను 1.5 రెట్లు సవరించారు. అయితే రెగ్యులర్ సర్వీసుల టికెట్ చార్జీల్లో ఎలాంటి మార్పు లేదు. ఫిబ్రవరి 14 నుంచి 16 వరకు నడిచే ప్రత్యేక బస్సులకు మాత్రమే సవరణ చార్జీలు వర్తిస్తాయి. ఏడుపాయలకు నడిచే ప్రత్యేక బస్సులకు ఫిబ్రవరి 15 నుంచి 17 వరకు సవరణ చార్జీలు అమల్లో ఉంటాయి.

పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలకు ప్రభుత్వ జీవో ప్రకారం ఉచిత ప్రయాణ సదుపాయం యథావిధిగా అమల్లో ఉంటుంది. మహిళలు ప్రయాణ సమయంలో తప్పనిసరిగా జీరో టికెట్లు తీసుకోవాలని అధికారులు సూచించారు.

హైదరాబాద్ నుంచి శ్రీశైలం వెళ్లే ప్రత్యేక బస్సులకు ముందస్తు రిజర్వేషన్ సదుపాయం కల్పించారు. టికెట్లను

www.tgsrtcbus.in

వెబ్‌సైట్‌లో బుక్ చేసుకోవచ్చు. మరిన్ని వివరాల కోసం టీజీఎస్ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040-69440000, 040-23450033లను సంప్రదించవచ్చు.

శివరాత్రి ఆపరేషన్స్‌పై సంస్థ వీసీ ఉ ఎండీ వై. నాగిరెడ్డి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. గత శివరాత్రితో పోలిస్తే ఈసారి 208 అదనపు బస్సులను నడుపుతున్నట్లు అధికారులు తెలిపారు. భక్తుల రద్దీకి అనుగుణంగా మరిన్ని ప్రత్యేక సర్వీసులు ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.

## వేములవాడలో ఓటు పేసిన ఎన్నారై

వేములవాడ, నేటిధాత్రి:

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని చెబుతున్న కొందరు గడప దాటని విధానం ఇంకా కొనసాగుతూనే ఉంది. వేములవాడ పురపాలక సంఘం ఎన్నికల్లో మాత్రం ఏకంగా వేల కిలోమీటర్ల ప్రయాణం చేసి అమెరికా నుండి వచ్చి ఒకరు పురపాలక సంఘం ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవడం సర్వత్రా హర్ష వ్యక్తమవుతోంది.అమెరికాలో ఉద్యోగంలో స్థిరపడిన కార్తికేయ తన ఓటు హక్కును వినియోగించుకునేందుకు వేములవాడకు వచ్చి 28వ వార్డులో తన ఓటు వినియోగించుకున్నారు. యువతకు ఆయన ఓటుకున్న విలువను గురించి తెలియజేసినట్లుగా స్థానికులు తెలిపారు.

## మారిన గుర్తుల క్రమసంఖ్య

### ఆందోళన వ్యక్తం చేసిన అభ్యర్థులు

మహబూబ్‌నగర్, నేటిధాత్రి:

మున్సిపల్ ఎన్నికల్లో గందరగోళం నెలకొంది. మహబూబ్‌నగర్‌లోని 45వ డివిజన్‌లో ఓటర్లకు ఇస్తున్న బ్యాలెట్ పేపర్లపై సీరియల్ నంబర్లు, గుర్తులు తారుమారు కావడంపై అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేసారు. నామినేషన్ల ఉపసంహరణ అనంతరం అధికార యంత్రాంగం ఇచ్చిన బ్యాలెట్ నమూనా ఒకలా ఉంటే.. పోలింగ్ రోజు మరోలా ఇస్తున్నారని వాపోయారు. ముందుగా ఇచ్చిన నమూనా బ్యాలెట్‌లో ముందు ప్రధాన పార్టీల గుర్తులు.. ఆ తర్వాత జనసేన, ఇతర పార్టీల గుర్తులను ఇచ్చారు. కానీ అనూహ్యంగా పోలింగ్ రోజు ఇచ్చిన బ్యాలెట్‌లో జనసేన పార్టీకి ఒకటో నంబర్ ఇచ్చారు. దీంతో ప్రధాన పార్టీల గుర్తులన్నీ మారిపోయాయి. ఎన్నికలు ప్రారంభమయ్యాక ఇది గమనించిన అభ్యర్థులు ఆందోళన చేపట్టారు. దీంతో 20 నిమిషాల పాటు పోలింగ్ నిలిచిపోయింది.అభ్యర్థుల ఆందోళనతో రంగంలోకి దిగిన అధికారులు అభ్యర్థులతో చర్చించారు. సమన్వయంతో ఓటింగ్ పక్రియను పున:ప్రారంభించారు.

## బైక్‌పై తిరుగుతూ మంత్రి వివేక ప్రచారం

మంచిర్యాల, నేటిధాత్రి:

రాజ్యాంగ విలువను, ఎన్నికల విధానాలను రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ తుంగలో తొక్కారు. పోలింగ్ జరుగుతున్న బుధవారంసైతం మంచిర్యాల జిల్లా చెన్నూర్ మున్సిపాలిటీలో ప్రచారం చేశారనే విమర్శలు వచ్చాయి. చెన్నూర్ 4, 5 బూత్ లలో కాంగ్రెస్ కార్యకర్తలు, అభ్యర్థులతో కలిసి బైక్ పై తిరుగుతూ ప్రచారం చేశారు. దాదాపు మధ్యాహ్నం 12.25 గంటల సమయంలో బైక్ పై తిరుగుతూ ప్రచారం చేస్తూ కెమెరా కంటపడ్డారు. ఇందుకు సంబంధించిన ఫోటోలు నిమిషాల వ్యవధిలోనే సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. నిన్న సైతం ఇదే తరహాలో క్యాతన్ పల్లి, చెన్నూరు మున్సిపాలిటీ ల్లో తిరుగుతా మంత్రి ప్రచారం చేశారు. దీంతో రాజ్యాంగం, ఎన్నికల కమిషన్ అంటే గౌరవం లేదా.. విచ్చలవిడిగా ఇలా అధికార దుర్వినియోగం చేయడం ఏంటి.. మంత్రి స్థాయి వ్యక్తి ఇలా చేయడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎంత జరుగుతున్న అడ్డుకోవాల్సిన ఎన్నికల సంఘం, అధికారుల తీరు పై విమర్శలు వెల్లువెత్తాయి.మంచిర్యాల జిల్లా లక్సెట్టిపేటలోని ఓ పోలింగ్ కేంద్రం దగ్గర బీఆర్ఎస్ ఏజెంట్ శ్రీనివాస్ గౌడ్‌ను పోలీసులు దౌర్జన్యంగా బయటికి ఈడ్చుకెళ్లారు.

## ఓటు వేసిన మాజీమంత్రి జగదీశ్ రెడ్డి

### ఫోన్ ట్యాపింగ్‌పై పొంగులేటి వ్యాఖ్యలపై ఆగ్రహం




సూర్యాపేట, నేటిధాత్రి:

తన ఫోన్‌ను బీఆర్ఎస్ నాయకులు ట్యాపింగ్ చేస్తున్నారని మంత్రి పొంగులేటి వ్యాఖ్యానించడం సిగ్గుచేటని కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బుధవారం సూర్యాపేటలో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా తన ఓటు హక్కు వినియోగించుకున్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. అధికారంలో ఉన్నది వారేనని అయినా హోం మంత్రి చేతకానితనమే దీనికి నిదర్శనమా అని ప్రశ్నించారు. ప్రభుత్వంలో ఉండి కూడా ఫోన్లు ట్యాప్ అవుతున్నాయని అనడం హాస్యాస్పదమని జగదీష్ రెడ్డి ఎద్దేవా చేశారు.

మా ఫోన్లు ట్యాప్ అవుతున్నాయని మంత్రి పొంగులేటి అనడం అంటే తమది దద్దమ్మ ప్రభుత్వం అని వారు ఒప్పుకున్నట్లేనని, రాష్ట్రంలో పోలీసింగ్ లేదని, ప్రభుత్వం చేతగాని స్థితిలో ఉందని వారి మాటల్లోనే తేటతెల్లమవుతోందని విమర్శించారు. హోం మంత్రిగా ఉన్న వ్యక్తి విఫలమయ్యారని మంత్రులే పరోక్షంగా ఒప్పుకుంటున్నారని ఆయన ధ్వజమెత్తారు. పోలీసులను కాంగ్రెస్ కార్యకర్తలుగా మార్చేశారు. రాష్ట్రంలో పోలీసు వ్యవస్థకు స్వేచ్ఛ లేకుండా పోయిందని జగదీష్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

పోలీసులను కాంగ్రెస్ కార్యకర్తల్లా వాడుకుంటూ బీఆర్ఎస్ నాయకులపై దాడులు చేయిస్తున్నారని, బీఆర్ఎస్ ఫోన్ల ట్యాపింగ్ చేస్తోందనేదనేది కేవలం అపోహ మాత్రమేనని, నిజానికి మంత్రుల ఫోన్లను కూడా ఈ ప్రభుత్వం ట్యాప్ చేస్తోందని మేము మొదటి నుంచీ చెబుతూనే ఉన్నామన్నారు. నిజంగా ట్యాపింగ్ జరుగుతుంటే, అది ఎవరో తేల్చే ధైర్యం ఈ ప్రభుత్వానికి ఉందా అని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల్లో లబ్ది పొందేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని జగదీష్ రెడ్డి ఆరోపించారు. ఎన్నికల సమయంలో సహకరించాలని ఉద్యోగులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించడం వారి బలహీనతకు నిదర్శనమన్నారు. ప్రజల్లో ఆదరణ లేక ఇప్పుడు ఉద్యోగుల వద్దకు కాళ్ల బేరానికి వెళ్తున్నారని, ఎవరు ఎన్ని కుట్రలు చేసినా, ఎన్ని దాడులు చేసినా రాబోయేది మళ్లీ కేసీఆర్ రాజ్యమే అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## కానిస్టేబుల్‌ను నిలదీసిని బీఆర్ఎస్, బీజేపీ

### ఎల్లారెడ్డిలో మాజీ ఎమ్మెల్యే జాజుల ఆందోళన

కామారెడ్డి, నేటిధాత్రి:

మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా పలు ప్రాంతాల్లో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు. అధికార పార్టీకి అనుకూలంగా, ప్రతిపక్షాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారు. బాన్సువాడ మున్సిపాలిటీలో ఓ కానిస్టేబుల్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ఓటర్లను ప్రలోభపెట్టారు. బాన్సువాడ మున్సిపాలిటీ 9వ వార్డులో బందోబస్తు నిర్వహిస్తున్న ఓ కానిస్టేబుల్.. కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని ఓటర్లకు చెబుతుండగా అక్కడే ఉన్న బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులు నిలదీశారు. దాంతో అక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. అధికార పార్టీ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు పోలీసులు వత్తాసు పలుకుతున్నారని ఆరోపిస్తూ ఎల్లారెడ్డి పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆందోళన చేపట్టారు. రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఎన్నిక సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి పోలీసులు వత్తాసు పలుకుతున్నారని జాజాల సురేందర్ ఆరోపించారు. డీఎస్పీ, సీఐ, ఎస్సై మూకుమ్మడిగా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేకు మద్దతు తెలుపుతున్నారని, ఎన్నికల పక్రియను అపహస్యం చేస్తున్నారని మండిపడ్డారు. కాగా, బీఆర్ఎస్ నిరసనను పోలీసులు అడ్డుకున్నారు. ఆందోళన చేస్తున్న జాజాల సురేందర్, ఇతర బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసి ఇతర ప్రాంతాలకు తరలించారు.

## రాహుల్‌పై సభా హక్కుల ఉల్లంఘన నోటీసు ఇస్తాం.. కిరణ్ రిజిజు

న్యూఢిల్లీ, నేటిధాత్రి:

లోక్‌సభలో ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేసి, సభను తప్పుదారి పట్టించిన విపక్ష నేత రాహుల్ గాంధీ పై సభా హక్కుల ఉల్లంఘన నోటీసు ఇవ్వనున్నట్టు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. అమెరికాతో కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందంపై నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వంపై బడ్జెట్ చర్చలో రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. వీటిని మంత్రి రిజిజు తోసిపుచ్చారు. రాహుల్ గాంధీ బడ్జెట్ ప్రసంగాన్ని కిరణ్ రిజిజు ప్రస్తావిస్తూ.. 'రాహుల్ గాంధీ సభను తప్పుదారి పట్టించారు. నిరాధార ఆరోపణలు చేశారు. దీనిపై మేము సభా హక్కుల ఉల్లంఘన నోటీసు ఇస్తాం. ఉభయసభల్లోనూ సభా కార్యక్రమాల నిర్వహణకు స్పష్టమైన నియమ, నింబంధనలు ఉన్నాయి. ఒక సభ్యుడు మరో సభ్యుడిపై తీవ్ర ఆరోపణలు చేయాలనుకుంటే నోటీసు ఇవ్వాలి, ఆరోపణలను రుజువు చేయాలి' అని అన్నారు. తన వాదనలను నిరూపించే ఆధారలతో సభకు రావాల్సిందిగా రాహుల్‌కు సూచించాలని సభాపతికి తాను కోరనున్నట్టు చెప్పారు.

ఏ ఆధారంతో ఆ మాటలు అంటారు?

ప్రధానిపైన, ప్రభుత్వంపైన రాహుల్ నిరాధార ఆరోపణలు చేశారని రిజిజు చెప్పారు. 'ప్రధానమంత్రి దేశాన్ని, దేశ ప్రయోజనాలను అమ్మేశారని ఆయన చెబుతున్నారు. దీనికి ఆధారాలున్నాయా? ఎలాంటి నోటీసు ఇవ్వకుండా కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీపై కూడా రాహుల్ తీవ్రమైన ఆరోపణలు చేశారు' అని రిజిజు చెప్పారు. ఎలాంటి సాక్ష్యాలు, విధానపరమైన నోటీసులు లేకుండా రాహుల్ ఈ ఆరోపణలు చేశారని, ఆయన చేసిన తప్పుడు ఆరోపణలు, అమర్యాదకర వ్యాఖ్యలతో సహా ఆయన ప్రసంగం మొత్తాన్ని రికార్డుల నుంచి తొలగించాలని, ముఖ్యంగా ఆయన చెప్పిన అబద్ధాలు, నిరాధార ఆరోపణలను తొలగించాలని అన్నారు.

ఎవరూ దేశాన్ని అమ్మలేరు..

దేశాన్ని అమ్మేశారంటూ రాహుల్ చేసిన వ్యాఖ్యలపై రిజిజు మండిపడ్డారు. ఏ ఒక్కరూ దేశాన్ని అమ్మడం కానీ, కొనడం కానీ చేయలేరని అన్నారు. కనీసం ఊహించడం కూడా సాధ్యం కాదని అన్నారు.

రాహుల్ ఏమన్నారంటే..

భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం ద్వారా 'భరతమాతను అమ్మేశారు' అని రాహుల్ తన ప్రసంగంలో ప్రభుత్వంపై తీవ్రారోపణలు చేశారు. ఇంధన భద్రత, రైతుల ప్రయోజనాలపై రాజీపడ్డారని, గుత్తగా లొంగిపోయారని విమర్శించారు. అదే కనుక 'ఇండియా' కూటమి ప్రభుత్వం ట్రేడ్‌డీల్‌పై సంప్రదింపులు జరిపి ఉంటే ఇండియాను సమాన భాగస్వామిగా గుర్తించాలని అమెరికాకు గట్టిగా చెప్పి ఉండేవాళ్లమని అన్నారు. 'మీరు ఇండియాను అమ్మేశారు. ఇది సిగ్గుగా అనిపించడం లేదా? మీరు మన తల్లి భరతమాతను అమ్మేశారు' అంటూ తీవ్ర విమర్శలు చేశారు. భారతదేశ ఇంధన భద్రత ఇప్పుడు బలహీనమైందని, అమెరికా నిర్ణయాలపై ఆధారపడి చమురు కొనాల్సి వస్తుందని అన్నారు. రైతుల ప్రయోజనాలపై కేంద్రం రాజీపడిందని, ఇప్పుడు దేశీయ మార్కెట్‌లోకి అమెరికా వ్యవసాయ ఉత్పత్తులు వరదలా వచ్చిపడతాయని చెప్పారు. టెక్స్‌టైల్ పరిశ్రమపై ఇప్పటికే తీవ్ర ప్రభావం పడిందని, ప్రస్తుత విధానాలతో ఆ రంగం పూర్తిగా ఫినిష్ అయినట్టేనని అన్నారు. యుద్ధాల శకం ముగిసిందని ప్రధానమంత్రి మోదీ, ఎన్ఎస్ఏ అజిత్ దోభాల్ గతంలో చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, నిరంతర ఘర్షణలే నేటి ప్రపంచ వాస్తవం అని అన్నారు.

# మూడు కార్పొరేషన్లుగా హైదరాబాద్






హైదరాబాద్, నేటిధాత్రి:

జలమండలి పరిధిని విస్తరిస్తూ తెలంగాణ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. జీహెచ్ఎంసీతో పాటు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్(సీఎంసీ), మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్(ఎంఎంసీ)గా విభజించింది. ఈ క్రమంలోనే మూడు కార్పొరేషన్లకు కమిషనర్లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఆర్వీ కర్ణన్ కొనసాగుతుండగా.. సైబరాబాద్‌కు శ్రీజన, మల్కాజ్‌గిరి వినయ్ కృష్ణారెడ్డిలను రాష్ట్ర సర్కార్ నియమించింది.

కాగా.. ఓఆర్ఆర్ పరిధిలో నీటి సరఫరా, సివరేజ్ నిర్వహణను జీహెచ్ఎంసీ నుంచి జలమండలికి బదిలీ చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. నీటి సరఫరా, మురుగు వ్యవస్థలతో పాటు సంబంధిత మౌలిక వసతుల అభివృద్ధిని కూడా జలమండలి చేపట్టనుంది. నీటి సరఫరా, మురుగు వ్యవస్థలతో పాటు సంబంధిత మౌలిక వసతుల అభివృద్ధి కూడా చేపట్టనుంది. మల్కాజ్‌గిరి జలమండలి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఎస్.పంకజ, హైదరాబాద్ ఈడీగా సామ్రాట్ అశోక్, సైబరాబాద్ ఈడీగా ఎం.సంతోష్, లోక్‌భవన్ జాయింట్ సెక్రటరీగా కె.శశి కిరణాచారిలను రాష్ట్ర సర్కార్ నియమించింది.

అలాగే.. కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి, కుత్బుల్లాపూర్ జోన్‌లతో కలిపి సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌గా ఏర్పాటు చేసింది. ఎల్‌బీ నగర్, ఉప్పల్, మల్కాజిగిరి జోన్ ప్రాంతాలతో మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్‌గా ఏర్పాటు చేయగా.. సికింద్రాబాద్, ఖైరతాబాద్, గోల్కొండ, చార్మినార్, రాజేంద్రనగర్, శంషాబాద్ జోన్‌లతో జీహెచ్ఎంసీని విభజించింది. ప్రస్తుతం 1450 చదరపు కిలోమీటర్ల మేర మంచినీటి సరఫరాతో పాటు 650 చ.కి.మీ.ల మేర సివరేజ్ నిర్వహణ చేస్తున్న జలమండలి.. ఇక నుంచి 2,053 చ.కి.మీ. మేర మంచినీటి సరఫరాతో పాటూ సివరేజ్ నిర్వహణ చూడనుంది. కొత్తగా అవసరమైన ప్రాంతాల్లో సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లు నిర్మించేందుకు జలమండలి చర్యలు తీసుకోనుంది.

# గాంధీ ఆసుపత్రి లో చికిత్స పొందుతు వ్యక్తి మృతి.



**చిట్యాల, నేటిదాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని చిట్యాల మండలం రామచంద్రాపురం కు చెందిన దుబాసీ రమేష్ 59 సం//లు, అనునతడు తన కిరాణా షాపులో తల తిరిగి కింద పడగా తల వెనక భాగం లో గాయం కాగా చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స అనంతరం ఎస్ ఎస్ ఆర్ హిస్పిటల్ లో చేర్పించంగా అక్కడి నుండి హైదరాబాద్ గాంధీ ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మంగళవారం రోజున అనగా తేదీ 10.02.2026 రోజున మ// 12.00 గం//ల సమయములో మరణించినాడని, తగు చర్య గురించి రమేష్ పెద్ద కొడుకు శివ ప్రసాద్ పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు. మృతిడి రమేష్ కు ఇద్దరు కొడుకులు ఒక కూతురు వున్నారు,

# ఓటు హక్కును వినియోగించుకున్న ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం..



**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో 3వ వార్డులో వస్తాపూర్ గ్రామంలోని వార్డు కార్యాలయం 9వ పోలింగ్ కేంద్రంలో లో ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం గారు తన ఓటు వేసి ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో సి.యం.విష్ణువర్ధన్ రెడ్డి, పురుషోత్తమ్ రెడ్డి,చెంగల్ జైపాల్,సి.యం.అశోక్ రెడ్డి, యస్.రాములు,తదితరులు ఉన్నారు,

# ఇస్నాపూర్ మున్సిపాలిటీలో ఓటు హక్కు వినియోగించుకున్న

## నీలం కవిత, నీలం మధు



**పఠాన్‌చెరువు, నేటిధాత్రి:** ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్ జిల్లాపరిషత్ హై స్కూల్ లో మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కునువిని యోగించుకున్నారు.

నాలుగో వార్డ్ నుంచి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నీలం కవిత, తన కూతుర్లు సింధుజ, కీర్తి తో కలసి ఓటు వేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ స్థానిక మున్సిపల్ ఎన్నికల్లో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు స్వచ్ఛధంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటే తగిన ఆయుధమని ప్రతి ఒక్కరు ఓటు వేసి తమ ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# ఉత్తమ ఫీల్డ్ ఫెసిలిటర్ అవార్డు గ్రహీత సునీల్ ఎంపిక

## బీసీఐ.ప్రజ్వల్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్



**శాయంపేట, నేటిధాత్రి:** శాయంపేట క్లస్టర్ లో పని చేస్తున్న పోతు సునీల్ ఈ సంవత్సరం అంతర్జాతీయ స్థాయిలో ఉత్తమ ఫీల్డ్ ఫెసిలి టర్ అవార్డును పొందడం జరిగినది మహిళా సాధికారిత ను సాధించడంలో ఈయన చేసిన సేవలను గుర్తించి అంతర్జాతీయ స్థాయిలో మన శాయంపేట కు ఈ అవార్డు రావడంతో పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు రాజకీయ ప్రముఖులు సంతోషాన్ని వ్యక్త పరుస్తున్నారు ఈ కార్యక్రమం లో ప్రపంచ పర్యావరణ సంస్థ అధికారులు బెటర్ కాటన్ ఇన్సియేటివ్ 13 దేశాల అధికారులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో ఏఎల్ఎంఎస్సి కమిటీ ఎన్నిక



**నడికూడ, నేటిధాత్రి:** మండలంలోని కౌకొండ గ్రామంలో 1 అలాగే 4 అంగన్వాడి కేంద్రాలలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ ఓదెల శ్రీలత చైర్పర్సన్ గా అలాగే మొత్తం 11 మంది సభ్యులతో ఏఎల్ఎంఎస్సీ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఐసిడిఎస్ సూపర్వైజర్ హేమలత పాల్గొని అంగన్వాడి సెంటర్ల పనితీరు మెరుగుపడేలా ఉండటానికి ఈ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ప్రధాన ఉపాధ్యాయురాలు ప్రసూనాంబ,ఉపాధ్యాయులు రాజేందర్,అంగన్వాడీ టీచర్లు,ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జిల్లా ఉపాధ్యక్షుడిగా భోగి ప్రశాంత్



**జైపూర్, నేటిధాత్రి:** జైపూర్ మండలం ఇందారం గ్రామానికి చెందిన ప్రజా సేవకుడు బోగే ప్రశాంత్ సమాచార హక్కు చట్టం సాధన కమిటీ మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఆ కమిటీ రాష్ట్ర సెక్రెటరీ కండె సాగర్ ప్రకటించారు. కమిటీ వ్యవస్థాపకులు జాతీయ అధ్యక్షులు చంటి ముదిరాజ్ ఆదేశాల మేరకు బుధవారం నియామక పత్రాన్ని జిల్లా కేంద్రంలో అందించామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా బోగే ప్రశాంత్ మాట్లాడుతూ అవినీతి, అక్రమాలు రూపుమాపడానికి సమాచార హక్కు చట్టం ప్రజలకు బలమైన ఆయుధమని పేర్కొన్నారు. ప్రజలు ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకుంటే సమాజంలో పారదర్శకత నెలకొంటుందని తెలిపారు. అవినీతి, అక్రమాలను వెలికితీసి చట్టపరంగా అరికట్టడమే కాకుండా,నిరుపేదలకు ప్రజాసేవ చేయడవే ప్రధాన లక్ష్యమని అన్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం,పేదలకు ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి చేయడం,అన్ని శాఖల్లో ఆర్టీఐ చట్టం పూర్తి స్థాయిలో అమలయ్యేలా పర్యవేక్షించడం కమిటీ ముఖ్యమైన విధానాలుగా వివరించారు. తన నియామకానికి సహకరించిన ఆ కమిటీ పెద్దలందరితోపాటు,రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఓట్ల జాతర



**యాదగిరిగుట్ట, నేటిధాత్రి:** ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రస్తుత యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజక వర్గంలోని యాదగిరిగుట్ట మున్సిపాలిటీ లో 12 వార్డులలో అన్ని రాజకీయ పార్టీలు ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి శాయశక్తుల శ్రమించాయి. ఓటర్లు దూరప్రాంతాల నుంచి వచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నారు. అన్ని వార్డులలో గణనీయంగా ఓట్లు పోలయ్యాయి. పోలింగ్ బూతుల వద్ద అభ్యర్థుల అనుచరులు ఓటింగ్ సరళిని గమనిస్తూ ఫోన్ల ద్వారా అభ్యర్థులకు చేరవేస్తున్నారు. అభ్యర్థుల భవిత బ్యాలెట్ బాక్స్ లలో భద్రపరచబడ్డాయి.. యాదగిరిగుట్ట 12 వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులు గెలుపోటముల గురించి కౌంటింగ్ తేదీ 13 ఫిబ్రవరి శుక్రవారం వరకు వేచి ఉండాలి...

# లయన్స్ క్లబ్ చే శివరాత్రి కి చీరలు పంపిణీ..



## లయన్స్ క్లబ్ అధ్వర్యంలో మహిళలకు చీరలు పంపిణీ..

**తిరుపతి, నేటిధాత్రి:** ఈరోజు ఉదయం 11 గంటలకు తిరుపతి తిరుమల బైపాస్ రోడ్డు ఉంది గల ప్రకాశం మున్సిపల్ పార్కు నందు లయన్స్ క్లబ్ ఆఫ్ తిరుపతి శ్రీనివాస ఆధ్వర్యంలో 50 మంది మహిళలకు ఉచితంగా చీరలు పంపిణీ చేయడం జరిగింది. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీకాళహస్తి నందు ఉత్సవాల్లో భాగంగా కోలాటం ఆడే మహిళలకు ఒకే రకమైన చీరలు ఉచితంగా లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవా సంస్థ పేదలకు వృద్ధులకు అనాధలకు ఆసరాగా ఉండే సమస్య అని రాబోయే శివరాత్రి పండుగను పురస్కరించుకొని మహిళలకు చీరాల పంచడం ఆనందంగా ఉందని తెలిపారు తర్వాత లయన్స్ క్లబ్ కోశాధికారి జగన్నాథం మాట్లాడుతూ మానవసేవయే మాధవ సేవలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తర్వాత లయన్స్ క్లబ్ సభ్యురాలు శాంతి గారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ద్వారా శివరాత్రి పండగ పండగకు చీరలు మహిళలకు అందివ్వడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అఫ్ తిరుపతి శ్రీశ్రీనివాస ప్రతినిధులు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్, జగన్నాథం, శాంతి, బసికర్ల రఘు, శేషాద్రి మహిళలు లతా రాయల్, శ్రీదేవి, మీనా తదితరులు పాల్గొన్నారు.

# యువత పెడదోవ పట్టొద్దు ఎస్.ఐ దుర్గా ప్రసాద్




## అలిపిరి పోలీస్ స్టేషన్ ఎస్.ఐ దుర్గా ప్రసాద్ చే నారాయణ కళాశాల విద్యార్తిని లకు అవగాహన

## డ్రగ్స్, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

**తిరుపతి, నేటిధాత్రి:** నేటి యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ, సాంకేతికతను జాగ్రత్తగా వినియోగించుకోవాలని అలిపిరి ఎస్సై దుర్గా ప్రసాద్ పిలుపునిచ్చారు. బుధవారం అలిపిరి సిఐ రామ్ కిషోర్ ఆదేశాల మేరకు, వరదరాజ నగర్‌లోని నారాయణ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు డ్రగ్స్ మరియు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. గంజాయి, డ్రగ్స్ వంటి అలవాట్లు జీవితాలను నాశనం చేస్తాయని, విద్యార్థులు వీటి బారిన పడకుండా చదువుపై దృష్టి సారించాలని కోరారు. మత్తు పదార్థాల రవాణా లేదా వినియోగంపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలపాలని కోరారు. ఆన్‌లైన్ మోసాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అపరిచిత వ్యక్తులకు వ్యక్తిగత వివరాలు, ఓటిపి (ఫూ)లు షేర్ చేయవద్దని హెచ్చరించారు. ఒకవేళ సైబర్ మోసానికి గురైతే ఆలస్యం చేయకుండా 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

# స్నేహితుని కుటుంబానికి చేయూత



**శాయంపేట, నేటిధాత్రి:** శాయంపేట మండల కేంద్రా నికి చెందిన బాసని సాంబ య్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సాంబయ్య తో పాటు 1982-83 పదవ తరగ తి చదువుకున్న చిన్ననాటి స్నేహితులు బుధవారం సాంబయ్య చిత్రపటానికి పూ లమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సాంబయ్య కుటుంబానికి రూ. 10 వేల ఆర్థిక సాయం అందజేశారు అందజేసిన వారిలో వలుప దాసి రమేష్, వినుకొండ శంకరాచారి, దుబాసి రవీందర్, శ్రీరామోజు జయప్రకాష్, పసునూటి ప్రకాష్, బూర ఈశ్వరయ్య, రేణిగుంట్ల ఐలయ్య తదిత రులు పాల్గొన్నారు.

# నేడు దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

## ఐ ఎఫ్ టి యు. తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ మరియు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుగ్గిళ్ళ వెంకన్న



**కొత్తగూడ, నేటిధాత్రి:** మోడీ సర్కార్ కార్మిక వ్యతిరేక,రైతు కూలీల వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 12న, నేడు జరుగు దేశవ్యపిత సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కామ్రేడ్ పాలడుగు కృష్ణ స్మారక భవనంలో ఏఐకేఎంఎస్, ఐ ఎఫ్ టి యు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ముఖ్యుల సమావేశం కామ్రేడ్ గట్టి సురేందర్ అధ్యక్షతన నిర్వహించారు.

ఈ సందర్బగా గుగ్గిళ్ళ వెంకన్న, ఐఎఫ్ టి యు తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ మరియు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాట్లాడుతూ 2014లో అధికారంలోకి వచ్చిన మోడీ సర్కార్ కార్పొరేట్ వ్యాపారులకు వత్తాసు పలుకుతూ లాభాలు చేకురుస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. బ్రిటీష్ పాలనలో పోరాడి సాదించుకున్న కార్మిక చట్టాలను, మేడే స్ఫూర్తి తో సాదించుకున్న 8గంటల పనిదినాలను రద్దు చేస్తు నాలుగు లేబర్ కోడ్లను తీసుకవచ్చి కార్మిక వర్గానికి ద్రోహం చేసారని ఆవేదన వ్యక్తం చేశారన్నారు. దేశానికి,ప్రపంచానికి అన్నం పెడుతున్న రైతాంగానికి సాదించుకున్న సబ్సిడీ లను ఎం ఏస్ పి చట్టాన్ని అడ్డుకోవడమే కాకుండ వ్యవసాయ రంగాన్ని మొత్తం కార్పోరేట్లకు దారాదత్తం చేయడానికి నూతన విద్యుత్ చట్టం, నూతన విత్తన చట్టం రూపొందించి అమలుకు పూనుకోవడం.రైతు వ్యతిరేక విధానాలకు అద్దం పడుతుందని అన్నారు. పోరాడి సాదించుకున్న ఉపాధి హామీ పథకం చట్టాన్నకి తిలోదకాలు ఇస్తున్నారని ఎద్దెవ చేసారు. రైతు, కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకోవచ్చారని అన్నారు. బిజెపి మోడీ ప్రజావ్యతిరేక, కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఈ నెల 12న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ప్రజలకు,ప్రజాస్వామిక వాదులకు, కార్మికులకు, మేదావులకు పిలుపునిచ్చారు. ఈ యొక్క బందుకు కొత్తగూడ స్థానిక వర్తక వాణిజ్య వ్యాపారస్తులు సంపూర్ణంగా తమ మద్దతును ప్రకటించి బందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం, సోమన్న, బూర్కా బుచ్చి రాములు, ఉడుత వెంకన్న, జామ్లు, రాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

## డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రీధర్



**చర్ల , నేటిధాత్రి:** చర్ల మండలంలోని పూసుగుప్ప గ్రామంలోని సంచార వైద్యశాలను అక్కడ జరుగుతున్నటువంటి వైద్య సేవలను డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రీధర్ ఆకస్మిక తనఖీ చేసి అన్ని రిజిస్టర్లు పరిశీలించి వ్యాధి గ్రస్తులకి జరుగుతున్న వైద్యసేవలు అడిగి తెలుసుకోనీ మారు మూల ప్రాంతం అయిన పుసుగుప్ప లో ఉన్నటువంటి ఈ మొబైల్ హాస్పిటల్ వలన చాలా మంది నిరుపేదలు వైద్యసేవలు పొందుతున్నారు అని అన్నారు పుసుగుప్ప చుట్టుపక్కల గ్రామాలే కాక ఛత్తీస్గఢ్ స్టేట్ వాళ్ళు ఎక్కువగా వైద్య సేవలు పొందుతున్నారని తెలియజేశారు అనంతరం వెంకటచెరువు గ్రామం సందర్శించి ఫీవర్ తో బాధ పడుతున్న వ్యక్తులను సందర్శించి తగు జాగర్తలు తెలియ జేశారువైద్య సిబ్బంది మారుమూల ప్రాంతాలను మలేరియా ప్రభావిత ప్రాంతాలను ప్రతి రోజు వైద్యసిబ్బంది ఆశ కార్యకర్తలు సందర్శించి ఫీవర్ సర్వే చేయాలని ఎవరైనా ఫీవర్ తో బాధ పడుతుంటే రక్త పరీక్షలు చేసి వైద్యం అందించాలి అని ఇబ్బంది ఉన్నవాళ్లను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కి పంపించాలని తెలియజేశారు ప్రజల్లో ఫ్రైడే డ్రై డే మీద అవగాహన కల్పించాలని. అందరు దోమతెరలు ఉపయోగించుకునేలా అవగాహన కల్పించాలని పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత మీద ప్రజల్లో అవగాహన కల్పించాలని అదే విధముగా ఏ ఒక్కరు కూడా ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్ళి నష్ట పోవద్దు మన చర్ల లో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం కొయ్యూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అందుబాటులో ఉన్నాయి ఈ రెండు వైద్యశాలలో అన్ని రకాలవ్యాధులకు పరీక్షలు అన్ని రకాల మందులు ఉన్నాయి గనుక ప్రభుత్వ వైద్యశాల పై ప్రజల్లో పఅవగాహన కల్పించాలని తెలియ జేశారుఈ కార్యక్రమంలో డాక్టర్ హారిక వైద్యాధికారి ప్రాథమిక కేంద్రం చర్ల హెల్త్ సూపర్వైజర్ రాంప్రసాద్ ల్యాబ్ టెక్నీషియన్ గోపి హెల్త్ అసిస్టెంట్ నరసింహారావు మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ గీత ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు



# జిల్లాలో ప్రశాంతంగా కొనసాగిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ

## జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్




**మంచిర్యాల, నేటిధాత్రి:** 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా జిల్లాలోని 1 మున్సిపల్ కార్పొరేషన్, శ్రీ4 మున్సిపాలిటీలలో నిర్వహించిన పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ ద్వారా మున్సిపాలిటీలలో కొనసాగుతున్న ఓటింగ్ ప్రక్రియను పర్యవేక్షించారు.

అనంతరం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల,జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని రామకృష్ణాపూర్ ప్రాంతంలో గల అల్ఫోన్సా ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు చేపట్టడం జరిగిందని,ఈ క్రమంలో అర్హులైన ఓటర్లు నిర్ణీత సమయంలోగా తమ ఓటు హక్కు వినియోగించుకునేలా బూత్ స్థాయి ఏజెంట్లు కృషి చేయాలని సూచించారు. సాయంత్రం 5 గంటల లోపు పోలింగ్ కేంద్రం గేటు మూసివేసి,లోపల ఉన్నవారికి ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవకాశం కల్పించాలని తెలిపారు. జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో 60 డివిజన్లకు గాను 265 పోలింగ్ కేంద్రాలు, బెల్లంపల్లి మున్సిపాలిటీలో 34 వార్డులకు గాను 68 పోలింగ్ కేంద్రాలు,చెన్నూర్ మున్సిపాలిటీలో 18 వార్డులకు గాను 36 పోలింగ్ కేంద్రాలు,క్యాతనపల్లి మున్సిపాలిటీలో 22 వార్డులకు 45 పోలింగ్ కేంద్రాలు,లక్షెట్టిపేట మున్సిపాలిటీలో 15 వార్డులకు గాను 30 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల విధులు కేటాయించబడిన సర్వీస్ ఓటర్లు తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కొరకు జోనల్,నోడల్ అధికారులు, పి.ఓ.లు,ఎ.పి.ఓ.లు, ఓ.పి.ఓ.లు,వీడియో,స్టాటిస్టిక్ సర్వేయలెన్స్ బృందాలు, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ, మీడియా సెల్,ఇతర ఎన్నికల సంబంధిత సిబ్బందిని నియమించి,అధికారులు, సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించి,ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో 800 మంది ఓటర్లకు మించకుండా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడంతో ప్రజలకు అవసరమైన త్రాగునీరు,నీడ సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. పోలింగ్ రోజు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భద్రతా చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ఆడబిడ్డలకు అండగా ప్రభుత్వం ఎమ్మెల్యే నాయిని

**రూ. 1.59 కోట్ల విలువైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ..**
**హనుమకొండ, కాజీపేట మండలాల లబ్ధిదారులకు చేయూత..**




**హన్మకొండ, నేటిధాత్రి:** పేద కుటుంబాల్లో ఆడబిడ్డల పెళ్లిళ్లు భారం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా కొండంత అండగా నిలుస్తోందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. హనుమకొండ గోకుల్ నగర్ లోని అంబేద్కర్ భవన్‌లో బుధవారం హనుమకొండ మరియు కాజీపేట మండలాలకు సంబంధించిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మొత్తం 159 మంది లబ్ధిదారులకు సుమారు రూ. 1,59,18,444 విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఆడబిడ్డల వివాహాల కోసం తల్లిదండ్రులు అప్పుల పాలు కాకూడదన్నదే ప్రభుత్వ ప్రధాన ఆశయమని పేర్కొన్నారు. గతంలో పెళ్లిళ్లు చేయాలంటే పేదలు పడే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, ఈ పథకం ద్వారా లబ్ధిదారుల ఖాతాల్లోకి నేరుగా ఆర్థిక సాయం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి అర్హుడికి రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం లబ్ధిదారులతో ముచ్చటించిన ఎమ్మెల్యే, ప్రభుత్వం అందిస్తున్న ఈ సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు, మండల స్థాయి అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలింగ్ బూత్లను పరిశీలించిన మాజీ మంత్రి



**జహీరాబాద్,నేటిధాత్రి:** జహీరాబాద్ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా, మాజీ మంత్రి డాక్టర్ ఏ. చంద్రశేఖర్ బుధవారం ఉదయం 19వ వార్డులోని 60, 61 పోలింగ్ బూత్లను సందర్శించారు. సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్ పట్టణంలో జరుగుతున్న పురపాలక సంఘం ఎన్నికల పోలింగ్ సరళిని ఆయన పర్యవేక్షించారు. అధికారులతో మాట్లాడి, ఓటర్లు ప్రశాంతంగా, ఉత్సాహంగా ఓటు హక్కు వినియోగించుకోవడం సంతోషకరమని తెలిపారు. ఎన్నికలు నిష్పక్షపాతంగా, సజావుగా కొనసాగాలని సూచించారు.

# జహీరాబాద్ మున్సిపల్ ఎన్నికలు ఉదయం 9 వరకు 16.63% పోలింగ్



**జహీరాబాద్,నేటిధాత్రి:** సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్ పురపాలక సంఘం పరిధిలోని 37 వార్డుల్లో బుధవారం ఎన్నికలు జరుగుతున్నాయి. ఉదయం 9 గంటల వరకు 16.63 శాతం పోలింగ్ నమోదైంది. మొత్తం 78,819 మంది ఓటర్లలో 13,112 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు క్యూల్లో నిలబడి ఓటు వేస్తున్నారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, ఎలాంటి అంతరాయం లేకుండా పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతోంది. జహీరాబాద్ మున్సిపల్ కౌన్సిలర్ ఎన్నికల్లో 29వ వార్డు లో ఓటు వేసిన బిఆర్ఎస్, సీనియర్ నాయకులు షేక్ ఫరీద్ తమ నాయకులు కార్యకర్తలతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు,

# భూపాలపల్లిలో ప్రశాంతంగా పోలింగ్ ప్రక్రియ

**పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ.**



**భూపాలపల్లి,నేటిధాత్రి:** భూపాలపల్లి మున్సిపాలిటీలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం జడ్పి ఉన్నత పాఠశాల, హనుమాన్ నగర్‌లోని మాస్టర్ మైండ్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి సందర్శించి ఏర్పాట్లు, ఓటింగ్ విధానాన్ని పరిశీలించారు. పోలింగ్ సిబ్బందికి అవసరమైన సూచనలు ఇచ్చి, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 52,726 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కోనున్నారని తెలిపారు. వీరిలో 26,786 మంది పురుషులు, 25,936 మంది మహిళలు, ఇతరులు 4 మంది ఉన్నారని పేర్కొన్నారు. మొత్తం 30 వార్డులకు 86 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణ కోసం 104 మంది ప్రెసైడింగ్ అధికారులు, 104 మంది అసిస్టెంట్




ప్రెసైడింగ్ అధికారులు, 312 మంది ఇతర పోలింగ్ అధికారులు విధులు నిర్వహిస్తున్నారని వివరించారు. అనంతరం ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ను సందర్శించి వెబ్‌కాస్టింగ్ ప్రక్రియను పరిశీలించారు. 86 పోలింగ్ కేంద్రాల్లో 149 వెబ్‌కాస్టింగ్ యూనిట్ల ద్వారా ప్రత్యక్ష పర్యవేక్షణ కొనసాగుతోందని తెలిపారు. కొన్ని కేంద్రాల్లో లోపల మరియు బయట రెండు చోట్లా వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. పోలింగ్ ప్రక్రియ పారదర్శకంగా, ఎలాంటి అంతరాయాలు లేకుండా కొనసాగుతున్నదని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. ఎన్నికలు స్వేచ్ఛా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డీఓ హరికృష్ణ, తహసీల్దార్ శ్రీనివాసు, ఈడీఎం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బర్దిపూర్ ఉర్సు ఉత్సవాలు

**విద్యుత్తు దీపాలతో అలంకరణ**
**నేటి రాత్రికి సర్కార్ గంధం**



**జహీరాబాద్,నేటిధాత్రి:** ఝరాసంగం మండలం బర్దిపూర్ గ్రామంలోని ఊరిసే షరీఫ్ హజరత్ షానురే ఇమామ్ దర్గాలో ఉర్సు ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఉర్సు ఉత్సవాల సందర్భంగా దర్గాను రంగురంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. బుధవారం రాత్రి గ్రామం నుంచి దర్గా వరకు సర్కారీ వారి గంధం ఊరేగింపును భాజా భాజంత్రీలు డప్పు చప్పుళ్ళ మధ్య నిర్వహించనున్నారు. గురువారం కావాలి, దీపారాధన కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో జరగనున్నాయి. రెండు రోజులపాటు దర్గాను దర్శించుకునే భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులకు ఎలాంటి



అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు వారు పేర్కొన్నారు.

# ఎన్నికల కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ఐపిఎస్

**పటిష్టమైన భద్రతలో కేసముద్రం మున్సిపాలిటీ ఎన్నికలు**



**కేసముద్రం,నేటిధాత్రి:** నూతనంగా ఏర్పడిన కేసముద్రం మున్సిపాలిటీ ఎన్నికలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిస్ ఐపీఎస్ కేసముద్రం మున్సిపాలిటీ ఎన్నికల కేంద్రాలను సందర్శించారు వారితో పాటు డిఎస్పి తిరుపతిరావు, స్థానిక సీఐ సత్యనారాయణ, ఎస్ఐ క్రాంతి కిరణ్ ఉన్నారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు ప్రశాంతత వాతావరణంలో ముగిసేలా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించడం జరిగింది.

# కోటగుళ్లలో ఐఎఫ్ఎస్ అధికారి పూజలు



**గణపురం,నేటిధాత్రి:** గణపురం మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో ఐఎఫ్ఎస్ ప్రొబిషనరీ చంద్ర ప్రకాష్ సింగాల్ బుధవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# ములుగులో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సందడి

**తొలిసారిగా ఓటు హక్కు వినియోగించుకుంటున్న ఓటర్లు!**



**ములుగు,నేటిధాత్రి:** జిల్లా కేంద్రమైన ములుగులో తొలి మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ అత్యంత ఉత్సాహంగా ప్రారంభమైంది. బుధవారం ఉదయం 7 గంటల నుంచే ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. ఉదయం నుండే ఎన్నికల అధికారులు పోలింగ్ ప్రక్రియను ప్రారంభించగా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణం నెలకొంది. మహిళలు, వృద్ధులు మరియు యువ ఓటర్లు పెద్ద ఎత్తున పోలింగ్ కేంద్రాలకు తరలివస్తున్నారు. మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా పోలీస్ యంత్రాంగం భారీ భద్రతను ఏర్పాటు చేసింది. మొదటి మున్సిపల్ ఎన్నికలు కావడంతో స్థానిక ప్రజల్లో భారీగా ఆసక్తి నెలకొంది.

# రెవిన్యూ డివిజన్ ఆమోదం పొందకుండా అడ్డుకుంటున్నా మంత్రి మాటలు నమ్మి మోస పోకండి

**డా జాడి రామరాజు నేత**



ఏటూరునాగారం రెవిన్యూ డివిజన్ తో పాటు ఏటూరునాగారం మేజర్ గ్రామ పంచాయతీ ని మున్సిపాలిటీ గా ప్రకటించే వరకు కాంగ్రెస్ నాయకులను నిలతీయ్యాలని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు డా జాడి రామరాజు నేత అన్నారు

**ఏటూరునాగారం,నేటిధాత్రి:** బుధవారం రోజున ఏటూరునాగారం మండల కేంద్రం లో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు డా జాడి రామరాజు నేత మాట్లాడుతూ ఏటూరునాగారం రెవిన్యూ డివిజన్ ఆమోదం పొందకుండా అడుగు అడుగున అడ్డుకుంటూ రాక్షస నందం పొందుతున్న పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి మాటలు నమ్మి ఏటూరునాగారం మండలం లోని ఆదివాసీ దళిత బహుజన మైనార్టీ ప్రజలు మేధావులు ప్రజాసంఘాల నాయకులు ఒక్కసారి అలోచించి తెలంగాణ పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ని నిలదీయ్యాలని అన్నారు అదేవిదంగా నాడు ఎమ్మెల్యే గా ఉండగా రెవిన్యూ డివిజన్ కోసం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి లెటర్ ఇచ్చిన నాటి ఎమ్మెల్యే నేటి మంత్రి రెవిన్యూ డివిజన్ ప్రకటన చేసి జీవో రిలీజ్ చేసినప్పటికి ఆమోదం ఎందుకు పొందడం లేదో మంత్రి ఏటూరునాగారం ఏజెన్సీ ప్రాంత ప్రజలకు చెప్పాలని అన్నారు ఇప్పటికైనా ఏటూరునాగారం లో ఉన్నా కాంగ్రెస్ నాయకులు జెండాలు మొయ్యడానికి పరిమితం కాకుండా ఏటూరునాగారం రెవిన్యూ డివిజన్ ఆమోదం పొందే విదంగా మంత్రి పై ఒత్తిడి తేవాలని అన్నారు అదేవిదంగా

# ఓటు హక్కు వినియోగించిన మహిళ కన్వీనర్ కడారి జ్యోతి



**పరకాల,నేటిధాత్రి:** పట్టణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బుధవారం మేదరివాడలోని 13వ వార్డులో గల ప్రాథమిక పాఠశాలలో 26వ బూత్ నంబర్లో గల తమ ఓటు హక్కును పరకాల పట్టణ బీఆర్ఎస్ పార్టీ మహిళ కన్వీనర్ కడారి జ్యోతి వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓటు పౌరుని యొక్క బాధ్యతని వేసిన ఓటు సమాజానికి ఉపయోగపడలని పట్టణాలను అభివృద్ధి పరిచే నాయకులకు ఓటువేయాలని అన్నారు.

# ముగిసిన పుర ఎన్నికలు

**ప్రశాంత వాతావరణం లో ముగిస్తున్న మున్సిపల్ ఎన్నికలు**
**ఎంతో ప్రాయాస పడుతూ ఓట్లలో పాల్గొన్న వికలాంగులు... వృద్ధులు**



**కసముద్రం,నేటిధాత్రి:** నూతనంగా ఏర్పడిన కేసముద్రం మున్సిపాలిటీలో ఎన్నికలు ఎంతో ప్రశాంత వాతావరణంలో ముగిసాయి ఎవరు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మున్సిపాలిటీ ఎన్నికలకు అన్ని పార్టీల నాయకులు సవ్యమనం పాటిస్తూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించారు. ఓటర్లు ఎంతో ఉత్సాహంగా నూతనంగా ఏర్పాటు అవుతున్న మున్సిపాలిటీ ఎన్నికలలో పాల్గొన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఓటర్లు తమ ఓటు హక్కును అందరూ వినియోగించుకున్నట్టు కనబడుతుంది ఎన్నడూ లేని విధంగా ప్రతి ఒక్క ఓటరు కేసముద్ర మున్సిపాలిటీ అభివృద్ధి కొరకై తమ ఓటును వేసి మద్దతు తెలిపినట్టు వినపడుతుంది. ఎన్నికలు అయితే ముగిసాయి కానీ ఎవరికి పట్టం కడతారో అనేది అందరిలో ఉత్కంఠ రేపుతుంది. అటు అధికార పార్టీలో ఇటు ప్రతిపక్ష పార్టీలో పోటాపోటీగా ఎన్నికలు జరిగినట్టు సమాచారం. కేసముద్రం మున్సిపాలిటీ ఎన్నికలలో ఎవరికి విజయం వరిస్తుందో ఎవరికి అపజయం వరిస్తుందో చెప్పలేని పరిస్థితి కనపడుతుందని పలువురు భావిస్తున్నారు. పలువురు





నాయకులు ఎవరికివారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనాప్పటికీ ఎవరికి వారు ఎన్ని చెప్పుకున్నా ప్రజల తీర్పే తుది తీర్పు ఆ తీర్పు వెలువడే సమయం ఒక్కరోజు కన్నుమూస్తే మర్నాడు ఎవరి జాతకాలు ఏంటనేది తేలిపోతుంది అప్పటిదాకా అభ్యర్థులకు నాయకులకు కంటిమీద కు నుకు పట్టిన ప్రజలు మాత్రం ఎంతో ఉత్కంఠంగా ఎదురుచూస్తున్నట్టు కనపడుతుందని భావిస్తున్నారు. ఈ మున్సిపల్ ఎన్నికలు ఎంతో ఉత్కంఠ భరితంగా కొనసాగుతున్నాయి ఓటర్ల నాడి ఎవరు ఊహించలేని విధంగా తీర్పు ఇచ్చేలా ఓటర్లు అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు. మరి ఎవరి జాతకాలు ఎలా ఉన్నాయో ఎవరిని విజయం వరిస్తుందో ఈ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వెలువడే శుక్రవారం 13వ తారీకు వరకు వేచి చూడాల్సిందే.

# ఓటు హక్కు ప్రతిఒక్కరి బాధ్యత


**ఓటు హక్కు వినియోగించిన దేవస్థాన మాజీ ఛైర్మెన్ గందే వెంకన్న**



**పరకాల,నేటిధాత్రి:** బుధవారం మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో 17వార్డులో గల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన 34వ బూత్ నంబర్లో గల తమ ఓట్లను పరకాల పట్టణ కుంకుమేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మెన్ గందే వెంకటేశ్వర్లు తన కుటుంబంతో కలిసి వినియోగించుకున్నారు. ఉదయం నుంచే పోలింగ్ కేంద్రానికి చేరుకున్న ఆయన ఓటర్లతో కలిసి క్యూలో నిలబడి తన ఓటు వేశారు. అనంతరం మాట్లాడిన ఆయన ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని పేర్కొన్నారు. ప్రతి పౌరుడు తమ ఓటును తప్పనిసరిగా వినియోగించుకోవాలని ఆయన సూచించారు. 17వ వార్డులో ఉదయం నుంచే ఓటర్ల రాకపోకలు కొనసాగాయి. యువత, మహిళలు,వృద్ధులు ఉత్సాహంగా పోలింగ్ కేంద్రాలకు చేరుకుని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల సిబ్బంది శాంతియుతంగా పోలింగ్ నిర్వహించారని అన్నారు.

# తొలిసారి ఓటు, తొలకరి జల్లు ఎంతో మధురం

**నల్లా రుత్విక్ తొలిసారి ఓటు స్పందన..**



**కేసముద్రం,నేటిధాత్రి:** తొలిసారి ఓటు ఎంతో గొప్ప అనుభూతిని కలిగిస్తుంది, ప్రపంచంలో పెద్ద ప్రజాస్వామ్యంలో భాగస్వామ్యం అయినందుకు ఎంతో ఆనందం కలిగిస్తుందని నల్లా రిత్విక్ తన యొక్క అనుభూతిని మీడియాతో పంచుకున్నారు, అవినీతి రహిత సమాజానికి నా వంతు కృషి చేస్తానని, ఎప్పటికీ డబ్బుకు ఓటు అమ్ముకోనని మాట ఇస్తున్నానని.., తన తొలి ఓటు మున్సిపాలిటీ తొలి ఎన్నికలలో వినియోగించుకోవడం ఎంతో సంతోషంగా ఉన్నానని తొలి సారి ఓటు హక్కు వినియోగించుకున్న నల్లా రుత్విక్ తన తొలి ఓటు అనుభూతిని తెలిపారు.

# మల్యాల గ్రామంలో ఆత్మగౌరవ తీర్మానం



**చందుర్తి,నేటిధాత్రి:**చందుర్తి మండలం, మల్యాల గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఈరోజు నిర్వహించిన సమావేశంలో సంఘ సభ్యులు ముఖ్యమైన నిర్ణయం తీసుకున్నారు. సంఘం సభ్యుల ఆత్మగౌరవం, సమానత్వం మరియు సామాజిక చైతన్యాన్ని దృష్టిలో ఉంచుకుని, ఇకపై ఇతర కులాలకు సంబంధించిన కార్యక్రమాలు మరియు వ్యక్తిగత వేడుకలలో దప్పులు కొట్టే కార్యక్రమాల్లో పాల్గొనకూడదని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ నిర్ణయం సంఘ సభ్యుల అభివృద్ధి, విద్య, ఉపాధి మరియు సామాజిక సేవా కార్యక్రమాలపై దృష్టి సారించడానికి తీసుకున్నదని సంఘ నాయకులు తెలిపారు. సమాజంలో పరస్పర గౌరవం, సమానత్వం మరియు సౌభ్రాతృత్వం పెంపొందించడమే తమ ప్రధాన లక్ష్యమని వారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సంఘం భవిష్యత్తులో యువతకు ఉపయోగపడే విద్యా, సాంస్కృతిక మరియు సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

# కొత్తూరు గ్రామంలో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ రోడ్డు ప్రారంభం



**ఏటూరునాగారం, నేటిధాత్రి:** కన్నాయిగూడెంబుట్టాయిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో కోత్తురు గ్రామ 10వ, వార్డు సమీపంలో MG-NREGS నిధులతో టెంకాయ కొట్టి నూతన రోడ్డును ప్రారంభించిన బుట్టాయిగూడెం సర్పంచ్ జాడి రాంబాబు గారుఅలాగే కోత్తురు గ్రామంలో వేగవంతంగా నడుస్తున్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి ఈరోజు గ్రామస్తులు మారగోని ఉజయ -శంకరయ్య ఇందిరమ్మ ఇల్లు ఈరోజు స్లాబ్ ఉండగా వారి ఇంటి దగ్గరకు వెళ్లి టెంకాయ కొట్టి స్లాబ్ ముహూర్థంలో పాల్గొన్న సర్పంచ్ జాడి రాంబాబు గారుఈ కార్యక్రమం ఉప సర్పంచ్ కుమ్మరి సమత -సంతోష్, వార్డు మెంబెర్ గాందేర్ల సమ్మయ్య,వార్డు మెంబెర్ కుమ్మరి కుమాం Y,TA కోటేశ్వరరావు, FA నారాయణ,గ్రామ యూత్ నాయకులు తాటి లచ్చులు, చంటి, కుమ్మరి రంగారావు,కుమ్మరి సంతోష్, తాటి రాజు,గ్రామ పెద్దలు కల్వచర్ల నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ ఎన్నికల లో శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు

## ఎస్పీ హెచ్చరికలి



**వనపర్తి,నేటిధాత్రి: వనపర్తి** జిల్లా లో పట్టణం మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఆత్మకూర్, అమరచింత, మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సరళి, పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్త్ ఏర్పాట్లను మరియు కౌంటింగ్ సెంటర్ల భద్రత ఏర్పాట్లను జిల్లా ఎస్పీ శ్రీమతి సునిత రెడ్డి పరిశీలించారు. ఆత్మకూరు, అమరచింత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను స్వయంగా పరిశీలించి పోలింగ్ సరళి, పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను ఎస్పీ పరిశీలించిఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణం మున్సిపల్ ఎన్నికలు కొనసాగేలా చూడాలని తెలిపారు..పోలీసులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూమున్సిపల్ ఎన్నికలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఓటు వేయడానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, క్యూ లైన్ లో ఉండేలా చూడాలని ఆయన తెలిపారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు పోలీస్ విభాగం హై అలర్ట్‌లో కొనసాగాలని, శాంతిభద్రతలను కాపాడడంలో ప్రతి పోలీసు సిబ్బంది బాధ్యతగా ఉండాలని తెలిపారు. వనపర్తి ఆత్మకూరు, అమరచింత మున్సిపాలిటీలలో ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నాయని చివరి సమయంలో అత్యంత అప్రమత్తంగా ఉండి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిష్పక్షపాతంగా, పారదర్శకంగా జరగాలనే ఉద్దేశంతో కౌంటింగ్ కేంద్రం వద్ద భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ సమగ్రంగా పరిశీలించారు. ఎస్పీ వెంట వనపర్తి డిసిఆర్బి డిఎస్పి, బాలాజీ, ఆత్మకూరు సీఐ, శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, సిసిఎస్ సీఐ, అశోక్ కుమార్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఆత్మకూరు ఎస్సై, జయన్న, అమరచింత ఎస్సై, స్వాతి పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం మద్దతు




**నేటిదాత్రి,కేయూక్యాంపస్:**ఈరోజు కాకతీయ యూనివర్సిటీ లో ఉమ్మడి వరంగల్ జిల్లా పీ డీ ఎస్ యూ కార్యవర్గం, సమావేశం జరిగింది ఈనెల 12వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పి డి ఎస్ యు తెలియజేసింది. ఈ , సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలను అనుసరిస్తున్నది అని మోడీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని విద్యుత్ సవరణ చట్టం- 2025, వీబీజీఆర్ఎమ్జీ చట్టం, విత్తన సవరణ బిల్లు, ఎల్ఐసీలో 100శాతం విదేశీ పెట్టుబడులకు అనుమతించడం లాంటి ప్రజావ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని మొదలగు డిమాండ్లతో కేంద్ర కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు ఈ నెల 12న తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు మద్దతుగా సమ్మెలో పిడిఎస్యు కూడా పాల్గొంటుందని సమ్మెలో విద్యార్థులు కూడా పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ సభ్యులు వంగేటి మోహన్, సుభాష్ చంద్రబోస్, యూనివర్సిటీ నాయకులు రాజేష్,రాంబాబు, కోటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన చేవెళ్ల మున్సిపాలిటీ ఎన్నికలు

## పోలింగ్ సరళిని పరిశీలించిన జిల్లా కలెక్టర్, నారాయణరెడ్డి, ఫ్యూచర్ సిటీ సీపీ

## భారీ బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు



**చేవెళ్ల,నేటిధాత్రి:**రాష్ట్ర పురపాలక సంఘ ఎన్నికలలో భాగంగ చేవెళ్ల నియోజకవర్గ పధిలోని మొయినాబాద్, చేవెళ్ల, శంకర్పల్లి మున్సిపాలిటీలలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగాయి. ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల రద్దీ కనిపించగా, మహిళలు, యువత, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పోలింగ్ ప్రక్రియ శాంతియుతంగా కొనసాగుటుండగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. పోలింగ్ సరళిని పరిసిలించేందుకే రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి. ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు చేవెళ్ల జోన్‌డిప్యూటీ పోలీస్ కమిషనర్ యోగేష్ గౌతమ్, ఏసిపి కిషన్ చేవెళ్ల డివిజన్ ఇంచార్జ్ రాజేంద్రనగర్ ఆర్డీవో కొప్పుల వెంకట్ రెడ్డి లు పరిశీలించారు. మాజీ చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి కాంగ్రెస్ నేతలను కలిసి పోలింగ్ జరుగుతున్న ప్రాంతాలను తిరిగి పోలింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు.



**మధ్యాహ్నం 1 గంట వరకు 57.68 శాతం పోలింగ్.....**చేవెళ్ల మున్సిపాలిటీలో జరుగుతున్న ఎన్నికల్లో ఓటర్లు ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 9 గంటవరకు అంతంత మాత్రంగానే నమోదైన పోలింగ్, మధ్యాహ్నం 3 గంటల వరకు 73% శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. మధ్యాహ్నం వరకు 73% శాతంజరిగిన పోలింగ్ నమోదు సాయంత్రం 5 గంటలకు పోలింగ్ టైం ముగిసే సమయానికి పోలింగ్ శాతం 81% నమోదు అయ్యింది. అత్యధిక పోలింగ్ చేవెళ్ల మున్సిపాలిటీలో నమోదు కావడం ఎన్నికలపై ప్రజల్లో ఉన్న ఆసక్తిని సూచిందని అన్నారు.

**చేవెళ్లలో అత్యధిక పోలింగ్ నమోదు.. జిల్లా కలెక్టర్నారాయణ రెడ్డి........**మున్సిపాలిటీలలో ప్రశాంతంగా రంగారెడ్డి జిల్లా ఓటింగ్ జరుగుతుందని.. 274 పోలింగ్ కేంద్రాల్లో కూడా ఓటింగ్ ప్రశాంతమైన వాతావరణంలో జరుగుతుందని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి తెలిపారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 16,17,18 పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. పట్టణ ప్రాంతల్లో వారిపై ఒక అపవాదు ఉంది, పట్టణ ప్రాంతాల్లోని ప్రజలు ఓటింగ్ రారని ఆ రోజు హాలిడే వినియోగించుకొని ఓటు హక్కు కోసం వినియోగించుకోవాలన్నారు. అదేవిధంగా ఐదు గంటల తర్వాత పోలింగ్ కేంద్రంలో ఉన్న వారికి ఓటు హక్కు వేసుకునేందుకు వీలు కల్పిస్తున్నారని చెప్పారు. 13వ తేదీ నాడు కౌంటింగ్ ఉండటంతో పోలింగ్ అయిన తర్వాత బ్యాలెట్ బాక్స్ లను, ఎన్నికల మెటీరియల్ క్లోజ్ చేసే ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జిల్లాలోని ఆరు లొకేషన్ లలో



బ్యాలెట్ బాక్స్ లను భద్రపరుస్తున్నట్లు వివరించారు. ప్రాంతంలో పోలీస్ బందోబస్తు పాటు మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేశారు అని వివరించారు. 13వ తేదీ కౌంటింగ్ కు హాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మరోసారి గురువారం కౌంటింగ్ సిబ్బందికి ట్రైనింగ్ ఇస్తామన్నారు. ఉదయం 8 గంటలకే కౌంటింగ్ ప్రారంభమవుతుందన్నారు.

**ఫ్యూచర్ సిటీ పరిధిలో ప్రశాంతంగా పోలింగ్: సీపీ సుదీర్ బాబు.....**ఫ్యూచర్ సిటీ పరిధిలో పోలింగ్ ప్రశాంతంగా జరుగిందని ని కమిషనర్ సుధీర్ బాబు వెల్లడించారు. ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవడం కోసం ఉత్సాహంగా పోలింగ్ కు వచ్చిన్నట్లు కమిషనర్ వెల్లడించారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని 16, 17, 18 వార్డు లను డిసిపీ యోగేష్ గౌతమ్, ఏసీపీ కిషన్ గౌడ్, సీఐ భూపాల్ శ్రీధర్లతో కలిసి పరిశీలించారు. మధ్యాహ్నం తర్వాత మహిళలు ఓటు హక్కు వినియోగించుకునేందుకు అధికంగా వస్తారు. కాబట్టి వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. రోడ్ల పైన కూడా ట్రాఫిక్ సమస్య లేకుండా ఎప్పటికప్పుడు ట్రాఫిక్ సిబ్బంది ఏర్పాట్లు చేశారన్నారు. సమస్యాత్మక అతి సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ లను గుర్తించడంతోపాటు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నట్లు వెల్లడించారు. సాయంత్రం ఐదు గంటల వరకు 80% వరకు పోలింగ్ నమోదు కావచ్చని కమిషనర్ పేర్కొన్నారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు ఓటర్లకు పలు సూచనలు చేశారు. పోలింగ్ తర్వాత బ్యాలెట్ బాక్స్ లను తరలింపు ఉంటుంది అన్నారు. డిసిపి యోగేష్ గౌతమ్ పర్యవేక్షణలో ఎసిపి కిషన్ ఆధ్వర్యంలో మొయినాబాద్ చేవెళ్ల శంకరపల్లి ఇన్స్పెక్టర్లు పవన్ కుమార్ రెడ్డి, భూపాల్ శ్రీధర్, శ్రీనివాస్ గౌడ్ లు అదనపు బలగాలను మోహరించి భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రతి కేంద్రంలో ఎన్నికల సిబ్బంది పర్యవేక్షణలో క్రమబద్ధంగా ఓటింగ్ జరిగింది. పోలింగ్ ప్రక్రియలో ఎన్నికల అధికారి పాండురంగరావుచేవెళ్ల, శంకర్పల్లి, మొయినాబాద్,మున్సిపల్ కమిషనర్ లు, ఎస్. వెంకటేశం, యోగేష్, జాకీర్, మండల తహసీల్దార్ లు కృష్ణయ్య, సురేందర్, గౌతమ్ కుమార్, పోలింగ్ సిబ్బంది, పోలీస్ అధికారులు పోలింగ్ పివో, ఏపీవో, ఓపివో అధికారుల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్య పండుగకు పచ్చని అలంకారం

## పర్యావరణ చైతన్యం కల్పించేందుకు ప్రత్యేక పోలింగ్ కేంద్రాలు
## ఓటు హక్కు వినియోగం... పర్యావరణ పరిరక్షణకు సంకల్పం
## పోలింగ్ శాతాన్ని పెంచడం, ఓటర్లలో పర్యావరణ చైతన్యం కల్పించేందుకు ప్రత్యేక పోలింగ్ కేంద్రాల ఏర్పాటు
## నర్సంపేట వర్ధన్నపేట మున్సిపల్ ఎన్నికల సరళిని పరిశీలన
## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**నర్సంపేట,నేటిధాత్రి:**ప్రజాస్వామ్య పండుగ కోసం పచ్చని అలంకారం చేసి హరిత పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్,ఎన్నికల అధికారి కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. మున్సిపల్ ఎన్నికలను ప్రజాస్వామ్యానికి పచ్చని పండుగగా మార్చాలనే లక్ష్యంతో వరంగల్ జిల్లా పరిపాలన వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని కలెక్టర్ పేర్కొన్నారు. పోలింగ్ శాతాన్ని పెంచడంతో పాటు ఓటర్లలో పర్యావరణ చైతన్యం కల్పించేందుకు ఏర్పాటు చేసిన హరిత, పర్యావరణ హిత పోలింగ్ స్టేషన్లను బుధవారం నర్సంపేట వర్ధన్నపేట పట్టణాలలో కలెక్టర్ స్వయంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రజలకు చేరువ చేయడంతో పాటు పర్యావరణ పరిరక్షణపై బాధ్యతను పెంపొందించేందుకు హరిత పోలింగ్ కేంద్రాలు, ప్లాస్టిక్ రీసైక్లింగ్ విధానం,సాలిడ్ వెస్ట్ మేనేజ్‌మెంట్, శానిటేషన్ అంశాలతో పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నర్సంపేట పట్టణంలో ఆర్డీఓ కార్యాలయం ఎదురుగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హరిత పోలింగ్ స్టేషన్, బొందబడి ప్రభుత్వ పాఠశాలలో ప్లాస్టిక్ రీసైక్లింగ్ ప్రత్యేక పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేశారు. ప్లాస్టిక్ వ్యర్థాలతో నిత్యావసర వస్తువుల తయారీ ప్రదర్శనలు ఏర్పాటు చేసి, పునర్వినియోగ ప్రాధాన్యతను చాటి చెప్పారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాల్సిన అవసరాన్ని వివరించే సందేశాలు ప్రజల్లో చైతన్యం రేకెత్తించాయి. ఈ ప్రత్యేక ఏర్పాట్ల ద్వారా ఓటింగ్ ప్రక్రియను మరింత ఆహ్లాదకరంగా, బాధ్యతాయుతంగా మార్చడమే కాకుండా పోలింగ్ శాతాన్ని పెంచడమే ప్రధాన లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. "ప్రతి ఓటు ప్రజాస్వామ్యానికి బలమైన పునాది. ఓటు వేయడం మన హక్కు మాత్రమే కాదు, మన భవిష్యత్తు పట్ల మన బాధ్యత కూడా" అని ఆమె అన్నారు. ఈ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు వల్ల వోటింగ్ శాతం పెరుగుతుందని కలెక్టర్ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. వర్ధన్నపేట పట్టణంలోని ఫిరంగిగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన హరిత పోలింగ్ కేంద్రం పచ్చదనం, పరిశుభ్రత, పర్యావరణహిత అలంకరణలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్లాస్టిక్ రీసైక్లింగ్ అంశంతో రూపొందించిన ప్రత్యేక స్టేషన్‌లో అవగాహన బోర్డులు, సందేశాలు ఓటర్లను ఆలోచింపజేశాయి. ఓటర్లు ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించుకొని, ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ల వద్ద ప్రజాస్వామ్య క్షణాలను స్మరించుకున్నారు. ఓటు వేసిన ప్రతి ఓటరికి కలెక్టర్ పెన్‌తో పాటు "ఓటు" రిస్ట్ బ్యాండ్ అందించడం విశేషంగా నిలిచింది. ఈ కార్యక్రమాలలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి,జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి, ఆర్డీవోలు సుమా, ఉమారాణి, జిల్లా నోడల్ అధికారులు భాగ్యలక్ష్మి, పుష్పలత, తహశీల్దార్లు విజయ్, రవిచంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నా ఇష్టం నా రాజ్యం నేను చెప్పిందే వేదం అంటున్న

## శ్రీ గణేష్ ప్రైవేట్ ఆసుపత్రి డాక్టర్లు



**జహీరాబాద్,నేటిధాత్రి:**సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గ లోని శ్రీ గణేష్ ప్రైవేట్ ఆసుపత్రి డాక్టర్లు యందు అహంకారంగా పూరితంగా ప్రవర్తిస్తు పేద ప్రజల దగ్గర కన్సల్టేషన్ పేరున ఇష్టానుసారంగా డబ్బులు దోచుకుంటూ స్కెనింగ్ డాక్టర్ ఎన్. శశిధర్ ఎం బి బి ఎస్ డిఎమ్ఆర్డి రేడియోలోజిస్ట్ యజమాని దగ్గర పని చేసేవారు ఎటుపడితే అటు అడ్డంగా దోచుకుంటున్నరు పేద ప్రజలు జబ్బు పాడిన పడి హాస్పిటల్కు వస్తే పేషంట్లను నోటికి వచ్చినట్టు మాట్లాడుతున్నరు ఇలా ప్రవర్తించడం మంచిది కాదంటే మా ఇష్టం ఇక్కడ మేము చెప్పిందే వేదం అంటూ ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకపో అని పేషెంట్లకు నాన్న ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఈ యజమాన్యంపై వీరిపై ప్రభుత్వాలు వైద్య అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని పేషెంట్లు కోరుతున్నారు. ఒక్క స్కానింగ్ కు ఒక పేషెంట్ దగ్గర 1200 రూపాయలు తీసుకుంటూ ఎటుపడితే అటు ఆడపిల్లలను అసభ్యంగా ప్రవర్తిస్తూ బీద ప్రజలతో చెలగాటం ఆడుతున్న సిబ్బందిపై అధికారులు కఠినమైన చెరుకు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# విగ్రహం చోరీ ఘటనపై సర్పంచ్ సస్పెన్షన్ డిమాండ్

## బంజారా జాతి ద్రోహి సర్పంచ్ జాటోత్ రవి



**వరంగల్, నేటిధాత్రి:**వరంగల్ నగరంలోని నాయుడు పెట్రోల్ పంపు ప్రాంతంలో ఏర్పాటు చేసిన సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని చోరీ చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న నల్లబెల్లి మండలం బజ్జు తండాకు చెందిన సర్పంచ్ జాటోత్ రవిని తక్షణమే సస్పెండ్ చేయాలని గోర్ సేన ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గిరిజనుల ఆరాధ్య దైవంగా భావించే సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని తొలగించడం ద్వారా బంజారా జాతి మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశారని ఆరోపించారు. సంబంధిత ఘటనపై జిల్లా కలెక్టర్ తక్షణ చర్యలు తీసుకుని సర్పంచ్‌పై సస్పెన్షన్ విధించాలని కోరారు. అదేవిధంగా, ఎస్టీ సర్టిఫికెట్‌తో సర్పంచ్‌గా ఎన్నికై, అనంతరం ఇతర మతంలోకి మారినట్లు ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో సమగ్ర విచారణ జరిపి వాస్తవాలు వెలుగులోకి తేవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఇలాంటి చర్యలను యావత్ బంజారా సమాజం ఖండిస్తోందని తెలిపారు. ఈ ఘటనపై అధికార యంత్రాంగం స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని గోర్ సేన డిమాండ్ చేసింది.






చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


# తిరోగమనంలో భారతీయ చలనచిత్ర పరిశ్రమ

## రొడ్డకొట్టుడు కంటెంట్‌తో ప్రేక్షకుల్లో నిరాసక్తత

- టిక్కెట్ ధరల పెంపుతో సినిమాకు సామాన్యులు దూరం
- మధ్యతరగతి వారికి విలాసంగా, విహారయాత్రగా మారిన వైనం
- కంటెంట్ బాగుంటే చిన్న బడ్జెట్ చిత్రాలకూ మంచి ఆదరణ
- కొంతమంది నటులకంటే, కొత్తవారికి అవకాశం కల్పించాలి
- భారీ బడ్జెట్లు, పెద్ద నటులకు తలకుమించిన ఫీజులు జనాలను ఆకట్టుకోలేవు
- థియేటర్‌లో సగటు ప్రేక్షకుడికి ఒక కొత్త అనుభూతి కలగాలి
- రాజకీయాల్లో మాదిరిగా చిత్ర పరిశ్రమను వేధిస్తున్న "స్టార్‌కిడ్" జాడ్యం
- కొత్త నటులు, కొత్త రచయితలకు ఆహ్వానం పలకాలి
- ఎప్పటికప్పుడు నూతనత్వం లేకపోతే ప్రేక్షకాదరణ వుండదు

**హైదరాబాద్, నేటిధాత్రి:**
ఒకప్పుడు మనదేశంలో సినిమా థియేటర్లు ప్రేక్షకులతో కళకళలాడేవి. అభిమాన హీరోలు, మంచి కథా చిత్రాలను చూసేందుకు జనం విరగబడేవారు. ఫలితంగా అప్పట్లో వున్న సింగిల్ స్క్రీన్‌లపైనే మంచి చిత్రాలు వందరోజుల నుంచి ఏడాది వరకు ఆడటం మనకు తెలుసు. ఆవిధంగా సినిమా అనేది సామాన్యుడి వినోదసాధనంగా గొప్ప ప్రాచుర్యం పొందింది. అంతటి బలమైన పాత్ర పోషించిన వినోదరంగం దేశంలో సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నదన్నది వర్తమాన పరిణా మాలను పరిశీలిస్తే తెలుస్తుంది. దేశంలోని ఉత్తర, దక్షిణ ప్రాంతాల్లో థియేటర్లలో సినిమాల ప్రదర్శన తీవ్ర ఒత్తిడికి లోనవుతుండటం వర్తమాన చరిత్ర. ఉదాహరణకు 2024తో పోల్చినప్పుడు 2025లో థియేటర్లను సందర్శించిన వీక్షకుల సంఖ్య ఆరుశాతం పడిపోయింది. సినిమా నిర్వా హకులు టిక్కెట్ రేట్లను పెంచడం వల్ల ఆదాయం సమకూరుతున్నప్పటికీ, 2024లో అంతకు ముందుతో పోలిస్తే థియేటర్లకు వచ్చే ప్రేక్షకుల సంఖ్య 16% పడిపోవడం గమనార్హం. ఇక కోవిడ్ మహమ్మారి సమయానికి ముందుతో పోలిస్తే ఏకంగా 30కోట్ల వరకు వీక్షకుల సంఖ్య తగ్గిం ది. ఢిల్లీ వంటి మహానగరాల్లో అయితే 2016–2024 మధ్యకాలంలో థియేటర్లకు వచ్చే వారి సంఖ్య ఏకంగా 83% పడిపోయింది. ఇక తమిళ సినిమా 2025లో 15% వీక్షకుల సంఖ్యలో తగ్గుదలను చూసింది. ఇది 2016 నుంచి చూస్తే ఇంతపెద్ద సంఖ్యలో వీక్షకులు తగ్గడం ఇదే ప్రథమం. మళయాళ సినిమా కూడా తక్కువ వీక్షకులకే పరిమితమైనప్పటికీ, కన్నడ సినిమాలకు 2025లో కొన్ని హిట్‌ల కారణంగా థియేటర్లకు వచ్చే జనసంఖ్య 35% పెరగడం విశేషం.

మొత్తంమీద పరిశీలిస్తే థియేటర్లకు వచ్చేవారి సంఖ్య పడిపోవడానికి కొన్ని ముఖ్య కారణాలు కనిపిస్తాయి. ఉత్తరాదిలో సింగిల్ స్క్రీన్లు 16%కు తగ్గిపోవడం ప్రేక్షకుల సంఖ్య తగ్గడానికి ప్రధానకారణం కాగా, దక్షిణాదిలో 62% సింగిల్ స్క్రీన్లు ఇంకా నడుస్తుండటం గమనార్హం. ఇక ఉత్తరాదితో పోలిస్తే స్క్రీన్ల సాంద్రత దక్షిణాదిలోనే అధికం. దేశం మొత్తంమీద 9వేల స్క్రీన్లుండగా వీటిల్లో 54% ఐదు దక్షిణాది రాష్ట్రాల్లోనే వుండటం గమనార్హం. ఉత్తరాది లో చిత్రపరిశ్రమ ఆదా యం ముఖ్యంగా మల్టీప్లెక్స్‌లపై ఆధారపడుతోంది. ఇక సినిమా థియేటర్లలో టిక్కెట్ ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో, ఒకప్పుడు సామాన్యులకు తక్కువ ధరలో అందుబాటులో వున్న వినో దం అందని ద్రాక్షగా మారిపోగా, మధ్య, ఎగువ మధ్యతరగతి ప్రజలు విలాసంగా చూస్తూ, కేవలం వారాంతం లేదా పక్షం రోజులకు




లేదా నెలకోసారి వెళుతూ దీన్నొక ఆర్థిక భారంగా పరిగ ణించే పరిస్థితి ఏర్పడింది. గతంలో తక్కువ టిక్కెట్ ధర వున్నప్పుడు ఒకటికి నాలుగుసార్లు చూ సే సినిమాను ఇప్పుడు ఒక్కసారి చూడటమే కష్టమైపోతున్నది.

### ఆలోచనా ధోరణిని మార్చిన ఓటీటీ

సరిగ్గా ఇదే సమయంలో అందుబాటులోకి వచ్చిన ఓటీటీ సామాన్యుల ఆలోచనా ధోరణుల్లో స మూల మార్పు తీసుకొచ్చింది. అంత ఖర్చు పెట్టుకొని థియేటర్‌కు వెళ్లి మూడు నాలుగు గంటలపాటు కుర్చీలోనే కట్టడిగా కూర్చునేదానికంటే, హెూం రిలీజ్ అయితే స్వేచ్ఛగా తమకు ఇష్టమైన రీతిలో చూసే అవకాశాన్ని ఓటీటీ కల్పించింది. 2024లో మనదేశంలో ఓటీటీ వీక్షకుల సం ఖ్య 547 మిలియన్ల కంటే అధి కంగా నమోదు కావడమే ఇందుకు గొప్ప ఉదాహరణ. ప్రేక్షకులు అదీకాకుండా ప్రేక్షకుల అభి రుచుల్లోకూడా మార్పు వచ్చింది. స్త్రీ–2, పుష్ప–2 వంటి ఈవెంట్ చిత్రాలకు, కంటెంట్ వున్న తక్కువ బడ్జెట్ చిత్రాలను చూడటానికి థియేటర్లకు వచ్చేందుకు ఇష్టపడుతున్నారు. మధ్య తరహా చిత్రాలు ప్రేక్షకులను థియేటర్లకు ఆకర్షించలేకపోతున్నాయి. 2024లో హిందీ సినిమా పీకల్లోతుకష్టాల్లో కూరుకుపోయినా, మళయాళ సినిమా తన మార్కెట్‌వాటాను రెట్టింపు చేసుకొని, మొత్తంబాక్సాఫీస్ వాటాల్లో పదిశాతం నమోదు చేయగా, గుజరాతీ సినిమా 66% వృద్ధిని నమోదు చే సింది. 2025లో బాలీవుడ్ వసూళ్లు గతంలో కంటే అత్యధి కంగా రూ.13వేల కోట్లు న మోదు చేయడానికి ప్రధాన కారణం దురంధర్ వంటి చిత్రాలు బ్లాక్‌బస్టర్ నమోదు చేయడమే కారణం.

### దక్షిణాదిలో వ్యక్తి ఆరాధన

ఉత్తరాదితో పోలిస్తే దక్షిణాదిలో వ్యక్తి ఆరాధన అధికం. అంటే ఈ ప్రాంతంలోని ప్రతి హీరోకు కొంతమంది అభిమానులుంటారు. దక్షిణాదిలో తలసరి వీక్షణల సంఖ్య అధికంగా వుండటానికి ఇదే ప్రధాన కారణం. ఈ అభిమానుల సంస్కృతి ఉత్తరాదిలో పెద్దగా కనిపించదు. దీనికి తోడు ఉత్తర భారత్‌లో డిజిటల్ ప్రభావం ఎక్కువగా వుండటం...టెలివిజన్ వీక్షణ, థియేటర్లకు హాజరు పై ప్రభావం చూపుతోంది. థియేటర్లకు వచ్చే వీక్షకుల సంఖ్య తక్కువగా వున్నప్పటికీ 2025లో సినీ పరిశ్రమ ఆదాయం 11.4% పెరగడం విశేషం. ఇది టిక్కెట్ల ధరలు పెంచడం వల్ల సాధ్య మైంది తప్ప, ప్రేక్షకుల సంఖ్య పెరగడం వల్ల కాదు! అంటే సినీ పరిశ్రమ ఆదాయం టికెట్ల వాల్యూమ్ కంటే, టిక్కెట్ల విలువ ఆధారంగా పెరుగుతున్నదన్నది ఇక్కడ ప్రధానం. బాలీవుడ్ చిత్రాలు బ్లాక్‌బస్టర్ ఇచ్చినప్పటికీ, 2023 తర్వాత వీక్షకుల సంఖ్యలో గణనీయమైన క్షీణత నమోదైం ది. 2024లో మొత్తం బాక్సాఫీస్ కలెక్షన్లు 3% నుంచి 18%కు పడిపోవడం, థియేటర్లకు వచ్చే ప్రేక్షకుల సంఖ్య దారుణంగా తగ్గిపోవడాన్ని సూచిస్తుంది. ఉదాహరణకు 2023లో బాక్సాఫీస్ ఆదాయం రూ.5380 కోట్ల నుంచి 2024లో రూ.4679కోట్లకు పడిపోయింది. ఇక 2024లో హిందీ సినిమాల సంఖ్య కూడా 37% తగ్గిపోయింది. ఇదే సమయంలో థియేటర్లకు వచ్చేవారి సంఖ్య కూడా 16% క్షీణించింది. అంటే 883 మిలియన్ల మంది మాత్రమే సినిమాహాళ్లకు వచ్చారు. ఇదే సంవత్సరం అంటే 2024లో తెలుగు, తమిళం, మళయాళం, కన్నడం వంటి ప్రాంతీయ భాషా చిత్రాలు బాక్సాఫీస్‌లో 60% వాటా సాధించాయి. మిగిలిన వాటా హిందీ చిత్రాలది!!

దేశవ్యాప్తంగా సింగిల్ స్క్రీన్ల సినిమాహాళ్ల సంఖ్య 9500 నుంచి 6500కు తగ్గాయి. ఇటీవలి కాలంలో 3వేలకు పైగా సింగిల్ స్క్రీన్లు మూతబడటం గమనార్హం.

### పతనానికి కారణాలు

అమెజాన్ ప్రైమ్ వీడియో, నెట్‌ఫ్లిక్స్, జియోహాట్‌స్టార్, ఆహా, జీ5 వంటి ఓటీటీ ప్లాట్‌ఫాంలు వీక్షకులు సినిమాహాళ్లకు వెళ్లే అవసరాన్ని బాగా తగ్గించివేసాయి. ఫలితంగా డైరెక్ట్ టు డిజిటల్ విడుదలకోసం జనం వేచివుంటున్నారు. అన్ని భాషా చిత్రాల రేట్లు బాగా పెరిగిపోవడం వీక్షకుల్లో థియేటర్లకు రావాలన్న ఆసక్తిని తగ్గించింది. చాలా సినిమాలు కంటెంట్ పరంగా పేలవంగా వుండటం కూడా 50% కంటే ఎక్కువ ప్రేక్షకుల్లో నిరాసక్తతకు కారణం. విపరీతంగా పెంచిన టిక్కెట్ ధరల కారణంగా సాధారణ మధ్యతరగతి కుటుంబానికి థియేటర్‌కు రావడమనేది ఒక విహార యాత్రగా మారింది! ఈ ఖర్చు భరించడం కష్టమన్న భావన మధ్యతరగతి కుటుంబాల్లో స్ప ష్టంగా కనిపిస్తోంది. ఫలితంగా ఇప్పుడు ఎంపిక చేసుకున్న సినిమాలకు మాత్రమే వెళ్లేందుకు ఇష్టపడుతున్నారు. అంటే 'తప్పక చూడవచ్చు' అనే అభిప్రాయం కలిగినప్పుడు మాత్రమే వీక్షకులు థియేటర్ వైపు మొగ్గ చూపడానికి టిక్కెట్ ధరల పెంపు కారణమవుతోంది. ఈ ప్రభావం చిన్న, మధ్యతరహా చిత్రాలపై పడుతోంది. ఇది చిత్రపరిశ్రమపై ప్రతికూల ప్రభావం పడటానికి ప్రధానకారణాల్లో ఒకటి! ఒకవైపు థియేటర్ల సంఖ్య తగ్గుతూ రావడం, తగ్గుతున్న ప్రేక్షకుల హాజరు, పెద్ద హిట్ అయితే తప్ప సినిమాహాల్‌కు రావడానికి ఇష్టపడకపోవడం వంటివి సినిమా పరిశ్రమపై ఒత్తిడిని అంతకంతకూ పెంచుతున్నాయి. అదీ కాకుండా ప్రేక్షకులను ఆకర్షించడానికి గ్రాండ్ అనుభవాలకోసం వెంపర్లాట పెరిగింది. ఫలితంగా 2025లో థియేటర్లకు వచ్చే ప్రేక్షకుల సంఖ్యలో 6% తగ్గుదల నమోదైంది. ఇటువంటి పరిస్థితుల్లో మొదటిరోజు, మొదటిషో అనే ఒకప్పటి

ఉత్సాహాన్ని ఇప్పుడు ఊహించడం కూడా కష్టమే!


### పతన పథంలో బాలీవుడ్

మొత్తంమీద 2025–26 నివేదికను పరిశీలిస్తే భారతీయ చలనచిత్ర పరిశ్రమ ముఖ్యంగా బాలీవుడ్ పతన పథంలో పయనిస్తోందని స్పష్టమవుతోంది. రీమేక్‌లు, సీక్వెల్స్‌పై బాలీవుడ్ ప్రధానంగాఆధారపడటం కూడా ఈ క్షీణతకు ఒక కారణం. ఆకట్టుకునేరీతిలో లేకపోవడంతో బాలీవుడ్ ని ర్మాతలకు, ప్రేక్షకులకు దూరం పెరుగుతోంది. ఇదే దక్షిణభారత భాషా సినిమాలు అంటే తెలుగు, తమిళం, మళయాళం, కన్నడం మరియు గుజరాతీ సినిమాలు నాణ్యత, కంటెంట్ పరంగా ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. చలనచిత్ర పరిశ్రమ ప్రధానంగా ఎదుర్కొంటున్న ప్రతికూలత "స్టార్ కిడ్స్"పై ఆధారపడటం. అంటే స్టార్ హీరోల సంతానం లేదా బంధువులు మాత్రమే రంగంలో వుండటం, ఇతర ప్రతిభావంతులైన నటులకు స్థానం లేకపోవడం కూడా సినిమాలు దెబ్బతినడానికి మరోకారణం. పాతచిత్రాలనే మళ్లీ మళ్లీ విడుదల చేయడం కూడా సినిమాల పట్ల ప్రేక్షకుల ఆసక్తిని దెబ్బతీస్తోంది. గతంలో నిర్మాతలు స్వతంత్రంగా చిత్రాలను నిర్మించేవారు. కానీ ఇప్పుడు పరిస్థితి మారి, చిత్ర నిర్మాణం స్టూడియోల చేతికి వెళ్లడం కూడా క్షీణతకు దారితీస్తోంది. 2024–25లో దేశంలో హిందీ చిత్రాల మార్కెట్ విలువ 40గీ41శాతానికి పడిపోయింది. ఇది కోవిడ్ మహమ్మారికి ముందునాటి గరిష్ట స్థాయిలో వున్న హిందీ చిత్ర మార్కెట్‌తో పోలిస్తే ఇది చాలా తక్కువ. పుష్పా2, కల్కి వంటి దక్షిణాది హిందీ డబ్బింగ్ చిత్రాలు మార్కెట్‌ను ఊపేయడంతో ఒరిజినల్ హిందీ చిత్రాల మార్కెట్ వెలవెలబోయింది.




### టిక్కెట్ ధరల పెంపు

ప్రస్తుతం బాక్సాఫీస్ విజయాన్ని, ప్రేక్షకుల సంఖ్య కంటే, ఒక్కొక్క సీటుకు వచ్చిన అధిక ఆదా యం ద్వారానే గణిస్తున్నారు. ఫలితంగా సినీ నిర్మాతలు టిక్కెట్ పెంపుకోసం ప్రభుత్వాలను ఆశ్రయిం చడం, అందుకు అనుమతి లభిస్తుండటం వర్తమాన చరిత్ర. ఇది ప్రేక్షకులపై తీవ్ర ఒత్తిడిని పెంచుతోంది. ఫలితంగా సినిమా నాణ్యత, టిక్కెట్ ధరల మధ్య సమతుల్యత కోసం డిమాండ్ క్రమంగా పెరుగుతోంది. ప్రేక్షకులు ఇప్పుడు ఓటీటీ, షార్ట్ ఫామ్ కాంటెంట్ పట్ల మొగ్గ చూపుతుండటం (అంటే అభిరుచుల్లో మార్పు), సినిమాల్లో వాస్తవికత లోపించడం, వారసులను రంగం లోకి దించడం, యువ ప్రేక్షకులతో అనుసంధానత కోల్పోవడం, విపరీతంగా పెరిగిన బడ్జెట్ వల్ల కలిగే ఆర్థిక ఒత్తిళ్ళ కారణంగా భారతీయ చలనచిత్ర పరిశ్రమ ముఖ్యంగా బాలీవుడ్ క్షీణతనుఎదు ర్కొంటున్నది. థియేటర్‌లో ప్రేక్షకుడికి ఒక సినిమా ప్రత్యేక అనుభవాన్ని ఇవ్వకపోతే, వారు సినిమాహాల్‌కు రావడానికి ఇష్టపడరు. ఓటీటీలో చూడటానికే మొగ్గు చూపుతారు. సృజనాత్మకతలేకపోవడం, పేలవమైన సంభాషణలు, రొటీన్ కథలు ప్రేక్షకుల్లో నిరాసక్తతను పెంచుతాయి. సినీ రంగంలో వారసత్వ జాడ్యం వల్ల, ప్రేక్షకులకు కొత్తదనం లభించడం లేదు. రొడ్డకొట్టుడు అనుసరణలు తప్ప ప్రత్యేకత కనిపించదు. ఇది వీక్షకుల నమ్మకాన్ని దెబ్బతీస్తుంది. అధిక నిర్మాణ వ్యయం, స్టార్‌లకు పెద్దమొత్తంలో ఫీజు చెల్లింపు (30–40%) వంటి వాటితోప్రేక్షకులకు సంబం ధం లేదు. ఆసక్తిలేని కథనంతో ఎంత నిర్మాణవ్యయం చేసినా అది వీక్షకులను ఆకట్టుకోలేదు. ఇందుకు ఫలితం నష్టాన్ని చవిచూడటమే! ఆకర్షణీయమైన కథ చెప్పకుండా, ఫార్ములాపై ఆధారపడటం కూడా నష్టాలకు కారణం. సినిమా కంటెంట్ కేవలం పట్టణాలకే పరిమితం కాకుండా దేశంలోని గ్రామీణ ప్రాంతాలకు కూడా ప్రాధాన్యతనిస్తే తక్కువ ఖర్చుతో విజయాలు నమోదు చేయవచ్చు. ప్రేక్షకులు ఇప్పుడు కంటెంట్‌కు ప్రాధాన్యమిస్తున్నారు. 2024–25లో చిత్ర విజయాలను పరిశీలిస్తే కేవలం స్టార్‌డమ్ మాత్రమే కాదు, ఉత్తమ స్క్రిప్ట్‌లు మాత్రమే విజయం సాధిస్తాయని స్పష్ట మైంది. కేవలం కొంతమంది నటులపైనే ఆధాపడటం తగ్గించి చిత్ర పరిశ్రమలోకి కొత్త నటులను, కొత్త రచయితలను ఆహ్వానించాలి. ఆవిధంగా కొత్త దృక్కోణాలను తెరపై ఆవిష్కరించాలి. అన్నింటికంటే ముఖ్యంగా తలకు మించిన భారంగా తయారైన నటుల ఫీజును తగ్గిం చాలి. ఆర్థికంగా సుస్థిర రుసుము కంటే, చిత్ర లాభాల్లో కొంత వాటా తీసుకోవడం ఇప్పుడు పె రుగుతున్న తాజా ధోరణి. వైఫల్యాలను దృష్టిలో పెట్టుకొని నిర్మాతలు బడ్జెట్‌ను చాలావరకు కు దించుకోవాలి. టిక్కెట్ ధరలను సామాన్యులకు కూడా అందుబాటులోకి తీసుకురావాలి. థియేటర్లలో ప్రేక్షకులకు ఎప్పటికప్పుడు కొత్త 'ఈవెంట్' అనుభవాన్ని ఐమాక్స్, 4డిఎక్స్ సౌకర్యం, స్పష్టమైన సౌండ్ వంటి సదుపాయాల ద్వారా అందించాలి. సినిమా స్క్రీన్లను ప్రధాన నగరాలకు మా త్రమే పరిమితం చేయకుండా, పట్టణాలు, సెమీఅర్బన్ ప్రాంతాలకు కూడా విస్తరించి ప్రేక్షకుల సంఖ్యను పెంచుకోవాలి. థియేటర్, ఓటీటీల మధ్య ప్రస్తుతం వున్న 'విండో'ను మరింత పెంచితే అప్పుడు థియేటర్లకు రావాలన్న ఆసక్తి పెరుగుతుంది. నిర్మాతలు థియేటర్లకు ప్రత్యామ్నాయ ఆదాయవనరుగా ఓటీటీలను ఎంచుకోవచ్చు. పెద్ద స్క్రీన్లకు అధిక నాణ్యమైన కంటెంట్‌పై దృష్టి పెట్టాలి. సోషల్ మీడియాలో ప్రతికూల ప్రచారాలను అధిగమించి, సానుకూలంగా పాల్గనడం ద్వారా పరిశ్రమ ఇమేజ్‌ను పెంచుకోవడానికి కృషిచేయాలి. అప్పుడు థియేటర్లకు ఎక్కువమంది ప్రేక్షకులను ఆకర్షించవచ్చు.





# నేటిధాత్రి 9
NETI DHATHRI

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా
"నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్ లో పనిచేయుటకు

## ఆసక్తి కలిగిన కెమెరామెన్లు, రిపోర్టర్లకు

# ఆహ్వానం




పత్రికా రంగంలో "23 వసంతాల" అనుభవం
కలిగిన "నేటిధాత్రి" తెలుగు వార్త పత్రిక ఆధ్వర్యంలో
ఇప్పుడు "నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్‌ని
"పాఠక దేవుళ్ళ కోసం" "శక్తి బ్రాడ్ కాస్టింగ్స్" ద్వారా
మీ ముందుకు తీసుకు వస్తున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాము.

"నేటిధాత్రి" పత్రికను ఆదరించిన
విధంగానే "నేటిధాత్రి 9"
"యూట్యూబ్ ఛానల్" కూడా
ఆదరిస్తారని కోరుకుంటూ....



మీ
**కట్టా శివ సుబ్రహ్మణ్యం**
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444



మీ
**కట్టా రాఘవేందర్ రావ్**
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
8297779999

సంప్రదించవలసిన చిరునామా..

**Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03**
**Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034**

## సినిధాత్రి

# నటి నుంచి డాక్టర్‌గా..


### మెడిసిన్ పట్టా అందుకున్న టాలీవుడ్ సెన్సేషన్ శ్రీలీల




టాలీవుడ్ యంగ్ సెన్సేషన్ శ్రీలీల తన జీవితంలో ఒక అద్భుతమైన ఘట్టాన్ని పూర్తిచేసుకుంది. వెండితెరపై నటిగా అలరిస్తున్న ఆమె, ఇప్పుడు అధికారికంగా డాక్టర్ శ్రీలీలగా మారారు. తన మెడికల్ డిగ్రీని (వీదీదీూ) విజయవంతంగా పూర్తి చేసిన శ్రీలీల తాజాగా కాన్వొకేషన్ వేడుకలో మెడిసిన్ పట్టాను అందుకుంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియోలు ఫొటోలు వైరల్‌గా మారాయి.

నిజానికి శ్రీలీల తన తల్లి, ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ స్వర్ణలత గారిని స్ఫూర్తిగా తీసుకుని మెడిసిన్ వైపు అడుగులు వేశారు. గత ఏడాది చేతినిండా సినిమాలతో అత్యంత బిజీగా ఉన్నప్పటికీ, తన లక్ష్యం కోసం చదువుపై ప్రత్యేక దృష్టి సారించారు. ఒక్కోసారి రోజంతా షూటింగ్‌లతో బిజీగా ఉంటూనే, విరామ సమయంలో పుస్తకాలు చదువుతూ ఆమె పడ్డ శ్రమ ఇప్పుడు ఫలించింది. చిన్నతనంలో తన అమ్మమ్మ అనారోగ్యం పాలైనప్పుడు ఒక వైద్యురాలిగా సేవ చేయాలన్న తన కోరికను ఆమె నేడు నెరవేర్చుకున్నారు.

# కుంభమేళా బ్యూటీ గొప్ప నిర్ణయం.. తొలి పారితోషికంతో పాఠశాల ప్రారంభం



మహా కుంభమేళాలో పూసల దండలు అమ్ముతూ ఒక్కసారిగా అందరి దృష్టిని ఆకర్షించిన "కుంభమేళా బ్యూటీ" మోనాలిసా ఇప్పుడు తన జీవితంలో మరో కీలక నిర్ణయం తీసుకుంది. తన మొదటి సినిమా నుంచి వచ్చే రెమ్యునరేషన్‌తో బాలికల కోసం ఒక పాఠశాలను ప్రారంభిస్తానని ప్రకటించి అందరి ప్రశంసలు అందుకుంటోంది. సాధారణ జీవితం నుంచి సినీ రంగం వరకు ఆమె చేసిన ఈ ప్రయాణం ఇప్పుడు ఎంతో మందికి ప్రేరణగా మారింది. ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన మహా కుంభమేళా సమయంలో మోనాలిసా దండలు అమ్ముతున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఆమెకు అనూహ్యంగా సినిమా అవకాశాలు వచ్చాయి. ప్రస్తుతం ఆమె సినీ పరిశ్రమలో అడుగుపెట్టి వరుస చిత్రాలతో బిజీగా మారింది.

ఇటీవల ఆమె తొలి హిందీ చిత్రం 'ది డైరీ ఆఫ్ మణిపూర్' ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని భావోద్వేగానికి గురైంది. సినీ ప్రపంచంలోకి వచ్చినా తన పాత జీవితాన్ని ఎప్పటికీ మర్చిపోనని, ఆ అనుభవాలే తనకు బలం ఇచ్చాయని తెలిపింది. ఇటీవల మోనాలిసా మళ్లీ ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లి గంగా తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించింది. తన జీవితాన్ని మార్చిన ఆ స్థలానికి కృతజ్ఞతలు తెలుపుతూ, సమాజానికి తిరిగి ఏదో చేయాలనే ఆలోచనతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. మధ్యప్రదేశ్‌లోని ఖార్గోన్ జిల్లాలో బాలికల కోసం పాఠశాల స్థాపించాలన్నదే తన కల అని చెప్పింది. ఆ ప్రాంతాల్లో అమ్మాయిలకు సరైన విద్యావకాశాలు లేవని, చదువు లేక వెనుకబడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది.

బాలికల విద్య ద్వారానే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుందని, అందుకే తన సంపాదనను వ్యక్తిగత సౌకర్యాల కోసం కాకుండా భవిష్యత్ తరాల కోసం వినియోగించాలనుకుంటున్నానని మోనాలిసా స్పష్టం చేసింది. ప్రస్తుతం ఆమె మూడు సినిమాలతో బిజీగా ఉంది. అందులో రెండు తెలుగు చిత్రాలు కాగా, మరోటి హిందీ చిత్రం 'ది డైరీ ఆఫ్ మణిపూర్'. సినీ రంగంలో ఎదుగుతూ సమాజానికి సేవ చేయాలన్న ఆమె సంకల్పం నెటిజన్ల ప్రశంసలు అందుకుంటోంది.

# యోధుడిగా నిఖిల్.. 'స్వయంభు' టీజర్ విడుదల




యంగ్ హీరో నిఖిల్ సిద్ధార్థ్ కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న పీరియాడికల్ యాక్షన్ డ్రామా 'స్వయంభు'. సమ్మర్ కానుకగా ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. ఈ సినిమా టీజర్‌ను చిత్రబృందం నేడు విడుదల చేసింది. పాన్ ఇండియా స్థాయిలో అత్యున్నత సాంకేతిక విలువలతో, 3ఐ ఫార్మాట్‌లో రూపొందిన ఈ టీజర్ ప్రేక్షకులను కట్టిపడేస్తోంది. భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో నిఖిల్ క్రీస్తుశకం 985 నాటి పరాక్రమవంతుడైన యోధుడిగా కనిపిస్తున్నారు. భారీ సెట్టింగ్‌లు, అద్భుతమైన పీరియడ్ వార్ సీక్వెన్స్‌లతో కూడిన ఈ టీజర్, నిఖిల్ మేకోవర్ మరియు ఆయన యుద్ధ విన్యాసాలను అద్భుతంగా ఆవిష్కరించింది. సంయుక్త మీనన్, నభా నటేష్ హీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రానికి 'కేజీఎఫ్', 'సలార్' చిత్రాల ఫేమ్ రవి బస్రూర్ సంగీతాన్ని అందిస్తుండగా, ప్రముఖ సినిమాటోగ్రాఫర్ కె.కె. సెంథిల్ కుమార్ విజువల్స్ సమకూర్చారు. 'కార్తికేయ-2' విజయం తర్వాత నిఖిల్ నటిస్తున్న ఈ చిత్రంపై టాలీవుడ్‌తో పాటు దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి.

# నేషనల్ లెవెల్‌లో అల్లు అర్జున్ నామస్మరణ..



### '42 రూల్స్' వివాదంతో ఫుల్ ఫోకస్ అయిన ఐకాన్ స్టార్

టాలీవుడ్ నుంచి పాన్ ఇండియా స్థాయికి ఎదిగి బాక్సాఫీస్‌ను రూల్ చేస్తున్న హీరోలలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పేరు ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిందే. రాజమౌళి బ్రాండ్ లేకుండానే తనకున్న మార్కెట్, ఫ్యాన్ బేస్‌ను స్వయంగా పరీక్షించుకుని 'పుష్ప 2'తో భారీ విజయాన్ని అందుకోవడం ద్వారా బన్నీ తన పాన్ ఇండియా స్టామినాను మరోసారి నిరూపించుకున్నాడు. ఉత్తర భారతదేశంలో కూడా అపారమైన ఆదరణ సంపాదించుకున్న ఆయన, ప్రస్తుతం నేషనల్ వైడ్‌గా చర్చనీయాంశంగా మారారు.

ఇటీవల సోషల్ మీడియాలో అల్లు అర్జున్‌కు సంబంధించిన '42 రూల్స్' అనే వివాదం ఒక్కసారిగా వైరల్ అయింది. ఆయనను కలవాలంటే అనేక నియమాలు పాటించాల్సి ఉంటుందని, సెట్స్‌లో కఠినమైన ప్రోటోకాల్స్ ఉంటాయని వచ్చిన ప్రచారం అభిమానుల్లో ఆసక్తితో పాటు కొంత అసహనాన్ని కూడా రేకెత్తించింది. అయితే ఈ ఆరోపణలపై వెంటనే అల్లు అర్జున్ టీమ్ స్పందిస్తూ అలాంటి ఎలాంటి రూల్స్ లేవని స్పష్టంచేసింది. అంతేకాకుండా ఆయనతో కలిసి పనిచేసిన పలువురు నటులు, టెక్నీషియన్లు కూడా బన్నీ వ్యక్తిత్వాన్ని ప్రశంసిస్తూ ఈ వార్తలను ఖండించారు.

ఈ వివాదం చెలరేగినప్పటికీ, దీనివల్ల అల్లు అర్జున్ పేరు మాత్రం దేశవ్యాప్తంగా మరింతగా వినిపిస్తోంది. కేవలం సోషల్ మీడియా వరకు పరిమితం కాకుండా నేషనల్ న్యూస్ ఛానళ్లలో, ఎంటర్‌టైన్‌మెంట్ పోర్టల్స్‌లో కూడా ఆయన గురించే చర్చ కొనసాగుతోంది. ఒకవైపు 'పుష్ప' ఫ్రాంచైజ్ విజయాలు, మరోవైపు ఈ తరహా వివాదాలు కలిసి బన్నీని నిరంతరం వార్తల్లో నిలిపేలా చేస్తున్నాయి. సినీ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, అల్లు అర్జున్ ప్రస్తుతం బ్రాండ్‌గా మారిపోయాడని, ఆయనకు సంబంధించిన చిన్న విషయమే అయినా పెద్ద చర్చకు దారితీస్తోందని చెబుతున్నారు. అభిమానుల మద్దతు కూడా ఆయనకు బలంగా నిలుస్తోంది. వివాదాలు వస్తూ పోతున్నా, బన్నీ ఇమేజ్‌పై పెద్దగా ప్రభావం చూపలేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

మొత్తంగా చూస్తే, '42 రూల్స్' వివాదం నిజమా కాదా అన్నది పక్కన పెడితే... ప్రస్తుతం నేషనల్ లెవెల్లో అల్లు అర్జున్ పేరు గట్టిగా వినిపించడం మాత్రం నిజం. ఈ చర్చలు ఎక్కడివరకు వెళ్లి ఆగుతాయో చూడాల్సి ఉన్నా, బన్నీ మాత్రం మళ్లీ ఒకసారి దేశవ్యాప్తంగా ఫోకస్‌లోకి వచ్చాడనేది స్పష్టంగా కనిపిస్తోంది.

# వాలెంటైన్స్ డే స్పెషల్.. 25 ఏండ్ల తర్వాత 'మనసంతా నువ్వే' రీ-రిలీజ్



టాలీవుడ్ లవర్ బాయ్, దివంగత నటుడు ఉదయ్ కిరణ్ కెరీర్‌లో క్లాసిక్ హిట్‌గా నిలిచిన 'మనసంతా నువ్వే' మరోసారి థియేటర్లలో సందడి చేసేందుకు సిద్ధమైంది. సరిగ్గా 25 ఏండ్ల క్రితం విడుదలైన ఈ అద్భుత ప్రేమకథా చిత్రాన్ని ఈ ఏడాది ప్రేమికుల రోజు సందర్భంగా ఫిబ్రవరి 14న గ్రాండ్‌గా రీ-రిలీజ్ చేయబోతున్నారు మేకర్స్. ఎం.ఎస్. రాజు నిర్మాణంలో, వి.ఎన్. ఆదిత్య దర్శకత్వంలో వచ్చిన ఈ మూవీ అప్పట్లో సెన్సేషన్ క్రియేట్ చేయడమే కాకుండా, ఉదయ్ కిరణ్ ఇమేజ్‌ను శిఖరాగ్రానికి తీసుకెళ్లింది. ఇప్పుడు అదే మ్యాజిక్‌ను వెండితెరపై మళ్ళీ తీసుకురాబోతున్నారు. నిరంజన్ రెడ్డి, చైతన్యా రెడ్డి, రఘురామ్ రెడ్డి, రవికాంత్ రెడ్డి సంయుక్తంగా ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు.

అయితే ఈ రీ-రిలీజ్ సందర్భంగా ఉదయ్ కిరణ్ కుటుంబ సభ్యులు ఎమోషనల్ వీడియోలను షేర్ చేస్తూ తమ సంతోషాన్ని పంచుకున్నారు. ఉదయ్ కిరణ్ మేనకోడలు మహతి మాట్లాడుతూ.. ఈ సినిమా విడుదలైనప్పుడు తనకు కేవలం రెండు నెలల వయస్సు మాత్రమేనని, ఇప్పుడు ఇన్నేళ్ల తర్వాత తన మామయ్య సినిమాను వెండితెరపై చూడటం చాలా స్పెషల్ అని పేర్కొంది. మరోవైపు మేనల్లుడు తేజ స్పందిస్తూ.. ఆనాడు సినిమా విడుదలైనప్పుడు తనకు ఏడేళ్లని, ఇప్పుడు ఇన్నేళ్ల తర్వాత కూడా మామయ్యపై ప్రేక్షకులు చూపిస్తున్న ఆదరణ చూస్తుంటే గర్వంగా ఉందని తెలిపాడు. తన మామయ్య జ్ఞాపకాలను మళ్ళీ గుర్తు చేసుకుంటూ కుటుంబం మొత్తం కలిసి థియేటర్లలో ఈ సినిమాను చూస్తామని అతను ఆకాంక్షించారు. నేటి తరం ప్రేక్షకులకు కూడా ఒక స్వచ్ఛమైన ప్రేమకథను పరిచయం చేస్తూ, రీమా సేన్, తనూ రాయ్‌ల నటన, ఆర్.పి. పట్నాయక్ అందించిన మధురమైన గీతాలతో ఈ సినిమా ప్రేమికుల రోజున థియేటర్లలో మరోసారి మారుమోగనుంది.

# విజయ్ దేవరకొండ -రష్మిక మందన్న పెళ్లి ఉదయ్‌పూర్‌లో .. రిసెప్షన్ సంగతి ఏంటి?



టాలీవుడ్‌లో అత్యంత పాపులర్ జంటలలో ఒకటైన విజయ్ దేవరకొండ -- రష్మిక మందన్న పెళ్లి వార్తలు మరోసారి సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. గత కొన్నేళ్లుగా ఈ ఇద్దరూ ప్రేమలో ఉన్నారనే వార్తలు సోషల్ మీడియాలో తరచూ వినిపిస్తున్నాయి. కలిసి పలు సినిమాల్లో నటించిన తర్వాత వీరి మధ్య సన్నిహిత్యం పెరిగిందని, ఆ పరిచయం ప్రేమగా మారిందని ఫ్యాన్స్ నమ్మకం. ఇటీవల వీరిద్దరూ సైలెంట్‌గా ఎంగేజ్మెంట్ కూడా చేసుకున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. దీంతో ఈ జంట పెళ్లి ఎప్పుడు జరుగుతుందా అని అభిమానులతో పాటు సినీ ప్రముఖులు కూడా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం విజయ్ -- రష్మిక వివాహం ఫిబ్రవరి 26న రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో ఒక ప్రైవేట్ ప్యాలెస్‌లో జరగనుందని టాక్ వినిపిస్తోంది. ఈ వేడుకకు కేవలం కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులు మాత్రమే హాజరవుతారని తెలుస్తోంది. ప్రస్తుతం ఇద్దరూ తమ తమ సినిమా షూటింగ్స్‌తో బిజీగా ఉన్నప్పటికీ, పెళ్లి కోసం ప్రత్యేకంగా గ్యాప్ తీసుకుని ఈ కార్యక్రమాన్ని సింపుల్‌గా కానీ గ్రాండ్‌గా నిర్వహించేందుకు ప్లాన్ చేస్తున్నట్లు వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. పెళ్లి ఫోటోలు ఎప్పుడొస్తాయా అంటూ ఫ్యాన్స్ ఇప్పటికే సోషల్ మీడియాలో ఆసక్తి వ్యక్తం చేస్తున్నారు. ఇక వివాహం అనంతరం మార్చ్ 4న హైదరాబాద్‌లోని ఓ ప్రముఖ హోటల్‌లో గ్రాండ్ రిసెప్షన్ ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం.

ఈ రిసెప్షన్‌కు టాలీవుడ్‌కు చెందిన పలువురు స్టార్ హీరోలు, దర్శకులు, నిర్మాతలు హాజరయ్యే అవకాశముందని సినీ వర్గాలు చెబుతున్నాయి. అభిమానులు కూడా ఈ ఈవెంట్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. విజయ్ -- రష్మిక జంట ఇప్పటికే 'గీత గోవిందం', 'డియర్ కామ్రేడ్' సినిమాల్లో కలిసి నటించి మంచి కెమిస్ట్రీతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఈ సినిమాల తర్వాత వీరి ఆన్‌స్క్రీన్ జోడీకి ప్రత్యేకమైన ఫాలోయింగ్ ఏర్పడింది. ప్రస్తుతం మరోసారి ఈ జంట 'రణబలి' అనే ప్రాజెక్ట్‌లో కలిసి నటించబోతున్నట్లు సమాచారం. పెళ్లి తర్వాత కాస్త విరామం తీసుకుని మళ్లీ షూటింగ్‌లో పాల్గొననున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ పెళ్లి వార్తలపై ఇప్పటివరకు అధికారిక ప్రకటన ఏదీ రాకపోయినా, సోషల్ మీడియాలో మాత్రం వీరి వివాహం గురించి ఊహాగానాలు ఆగడం లేదు. నిజంగా ఈ జంట పెళ్లి బంధంలోకి అడుగుపెడుతుందా? లేక ఇది కేవలం రూమరేనా? అన్నది అధికారిక క్లారిటీ వచ్చిన తర్వాతే తేలాల్సి ఉంది.

# చెక్ బౌన్స్ కేసులో జైలుకు రాజ్‌పాల్ యాదవ్.. సల్మాన్, అజయ్ సహా సాయమందిస్తున్న బాలీవుడ్


రూ.9 కోట్ల చెక్ బౌన్స్ కేసులో నటుడు రాజ్‌పాల్ యాదవ్ తిహార్ జైలులో లొంగిపోయిన సంగతి తెలిసిందే. ఈ నెల 5వ తేదీ నుంచి అతడు జైలులోనే ఉన్నాడు. తన దగ్గర డబ్బులు లేవని, వాటిని తిరిగి చెల్లించే స్థితి లేదని అతడు అంతకుముందు మీడియాకు తెలిపాడు. తనను ఆదుకునే స్నేహితులు కూడా లేరని చెప్పాడు. ఇక.. తప్పనసరిగా జైలుకు వెళ్లాల్సిందే అని, ఈ పరిస్థితిని తనొక్కడే ఎదుర్కోవాలని చెప్పాడు. అయితే, ఈ మాటలు బాలీవుడ్‌ను కదిలించాయి. దీంతో చాలా మంది వరుసగా అతడికి సాయం చేసేందుకు ముందుకొస్తున్నారు. మొదటగా నటుడు సోనూ సూద్ స్పందించారు. కొంత సాయం అందిస్తున్నట్లు చెప్పారు. తనలాగే సినిమా ఇండస్ట్రీ కూడా స్పందించాలని కోరాడు. దీంతో చాలామంది సినీ ప్రముఖులు, టీవీ రంగ ప్రముఖులు అతడికి సాయం చేస్తున్నారు. స్టార్స్, డైరెక్టర్స్, మ్యూజిక్ డైరెక్టర్స్, పొలిటీషియన్స్.. ఇలా పలువురు సాయం



అందిస్తున్నారు. బాలీవుడ్ సూపర్ స్టార్స్ సల్మాన్ ఖాన్, అజయ్ దేవగణ్, వరుణ్ ధావన్, అనీస్ బజ్మీ, గుర్మీత్ చౌదరి, డేవిడ్ ధావన్, రతన్ జైన్, కమల్ ఆర్ ఖాన్, నవాజుద్దీన్ సిద్ధిఖీ సహా పలువురు ప్రముఖులు తలా కొంత సాయం చేస్తున్నట్లు ప్రకటించారు. అలాగే జెమ్ ట్యూన్స్ సంస్థ అధినేత, రావ్ ఇంద్రజీత్ సింగ్ యాదవ్.. తన సంస్థ తరఫున రూ.1.1 కోట్లు సాయం చేస్తానని ప్రకటించారు.

అలాగే రాజకీయ నాయకుడు తేజ్ ప్రతాప్ యాదవ్ రూ.11 లక్షలు ప్రకటించారు. రాజ్‌పాల్ యాదవ్ దర్శకుడిగా 2012లో రూపొందించిన అటా పటా లాపటా అనే సినిమాకు నష్టాలు రావడంతో అప్పుల్లో కూరుకుపోయారు. వాటికి సంబంధించి చెల్లించాల్సిన రూ.9 కోట్ల చెక్ బౌన్స్ కేసులో అతడు కోర్టులో లొంగిపోయాడు. అతడు డబ్బు చెల్లించేందుకు ఇంకాస్త సమయం కోరినప్పటికీ ఢిల్లీ కోర్టు నిరాకరించింది. దీంతో తన దగ్గర డబ్బులు లేవని చెబుతూ రాజ్‌పాల్ యాదవ్ కోర్టులో లొంగిపోయాడు. మరోవైపు అతడికి రెండు రోజుల్లో బెయిల్ వచ్చే అవకాశం ఉందని అతడి మేనేజర్, లాయర్ తెలిపారు.

# స్పీకర్ సమవర్తిగా ఉండాల్సిందే!



దెస్క్, నేటిధాత్రి:
స్పీకర్ సమర్థతపైనే చట్టసభల్లో సమస్యలపై చర్చ సాగుతుంది. స్పీకర్ నిజాయితీగా, నిష్పక్షపాతంగా ఉంటే చట్టసభల్లో అర్థవంతమైన చర్చకు అవకాశం ఉంటుంది. అసెంబ్లీ అయినా పార్లమెంట్ అయినా ఇదే వర్తిస్తుంది. గతంలో కాంగ్రెస్ హయాలో అయినా, ఎన్‌డిఎ హయాంలో అయినా చర్చలు ఫలవంతంగా సాగేవి. ప్రతిపక్షాలు ఎక్కడ ఏ సమస్యలు లేవనెత్తుతాయా అని ప్రభుత్వాలు ఒళ్లు దగ్గర పెట్టుకుని పనిచేసేవి. నీలం సంజీవరెడ్డి, బలరాం జాకడ్, శివరాజ్ పాటిల్, పిఎ సంగ్మా ఇలా ఎందరో స్పీకర్లు సభాధ్యక్షస్థానానికి వన్నె తెచ్చారు. సమస్యలపై చర్చలకు అవకాశం ఇచ్చారు. ఇక్కడ చర్చలంటే విపక్షం నుంచే అన్నది వేరుగా చెప్పాల్సిన అవసరం లేదు. అయితే గత 12 ఏళ్లుగా అంటే..మోడీ అధికారం చేపట్టిన తరవాత చట్టసభల్లో అర్థవంతమైన చర్చలకు ఆస్కారం లేకుండా పోయింది. అర్థవంతం కాదు కదా అసలు చర్చలకే ఆస్కారం కనిపించడం లేదు. విపక్షం నుంచి ఎవరైనా లేస్తే..స్పీకర్ మైక్ కట్ చేయడం అలవాటు చేసుకున్నారు. అలాంటప్పుడు ప్రజలు ఏమనుకుంటున్నారో ఎలా తెలుస్తుంది. నిజానికి ప్రభుత్వమే చర్చలను ఆహ్వానించాలి. తమ పాలనా విధానాలపై ప్రజల్లో ఎలాంటి ప్రభావం ఉందో అన్నది తెలుసు కోవాలి. అయితే మోడీ ప్రభుత్వం సమస్యలపై చర్చలను కోరుకోవడం లేదు. చర్చ జరిగితే సమాధానం ఇవ్వడం, ఇరుకున పడడం ప్రభుత్వానికి ఇష్టం లేదన్నది సుస్పష్టం. ఇకపోతే ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ ఏదేని సమస్యపై లేచి నిలబడితే మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదు. కనీసం విపక్షనేతకు గౌరవం ఇవ్వాలన్న ఆలోచన కూడా లేకుండా లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా వ్యవహరిస్తున్నారు. సమావేశాలను ప్రత్యక్షంగా వీక్షించే వారికి ఇది స్పష్టంగా కనిపిస్తుంది. ఒకవేళ రాహుల్ విపక్ష నేతగా సరిగా మాట్లాడకపోతే దానికి సమాధానం ఇవ్వడానికి ప్రభుత్వానికి అవకాశం ఉంటుంది. కానీ అసలు మైక్ ఇచ్చీ ఇవ్వనట్లుగా స్పీకర్ వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలో స్పీకర్ ఓంబిర్లాపై అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టాల్సి వచ్చింది. ఇది కూడా మంచిదే. ఎలాగూ బలం ఉంది. స్పీకర పదవికి వచ్చిన ధోకా లేదు. కనీసంఈ సందర్భంగా అయినా పార్లమెంట్‌లో చర్చ సాగితే మంచిదే. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై విపక్ష ఎంపీలు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు మంగళవారంనాడు నోటీసులు ఇచ్చారు. నోటీసును లోక్‌సభ సెక్రటరీకి అందజేశారు. ఇండియా కూటమికి చెందిన 118 మంది ఎంపీలు అవిశ్వాస తీర్మానం నోటీసుపై సంతకాలు చేశారు. సభలో మాట్లాడేందుకు విపక్ష నేతలకు స్పీకర్ అవకాశం ఇవ్వడం లేదంటూ ఈ నోటీసు ఇచ్చారు. కాంగ్రెస్, సమాజ్‌వాదీ, డీఎంకే పార్టీలు దీనికి మద్దతు పలుకగా, తృణమూల్ కాంగ్రెస్ ఇంతవరకూ సంతకం చేయలేదు. ఈ పక్రియను సమీక్షించనున్నట్టు టీఎంసీ నేత అభిషేక్ బెనర్జీ తెలిపారు. అవిశ్వాస తీర్మానంపై రాహుల్ గాంధీ సంతకం చేయలేదని కాంగ్రెస్ పార్టీ వర్గాలు తెలిపాయి. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో స్పీకర్ తొలగింపు పిటిషన్‌పై ప్రతిపక్ష నేత సంతకం చేయడం సరైంది కాదని, రాహుల్ గాంధీ సంతకం చేయకపోవడానికి అదే కారణమని పేర్కొన్నాయి. కాగా, అవిశ్వాస తీర్మానం పరంగా లోక్‌సభలో బలాబలాలను చూసినప్పుడు లోక్‌సభలో అధికార పార్టీకి స్పష్టమైన మెజారిటీ ఉంది. 293 మందితో మెజారిటీ సభ్యుల బలం వారికి ఉండగా, విపక్షాలకు 214 మంది సభ్యుల బలం ఉంది. బలాల సంఖ్య ఎలా ఉన్నా విషయం మాత్రం ప్రజలకు కూడా తెలుస్తుంది. పార్లమెంట్ సమావేశాలు ఎన్ని రోజులు జరిగినా మొక్కుబడిగా మమ అనిపిస్తున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై చర్చ సాగడం లేదు. దేశంలో అవినీతి, అక్రమాలు, నిరుద్యోగం, ధరల పెరుగుదల వంటి అనేక సమస్యలు ఉన్నాయి. రాష్ట్రపతి ప్రసంగం, బడ్జెట్ సమావేశాల్లో ఈ అంశాలను చర్చకు అవకాశం ఉంటుంది. కానీ విపక్షాలకు అలాంటి అవకాశం రావడం లేదు. కేవలం ప్రధాని పడికట్టు పదాలతో ఇచ్చే ఉపన్యాసమే ప్రధాన వార్తగా చలామణి అవుతుంది. వికసిత భారత్, ఆత్మనిర్భర భారత్ వంటి పడికట్టు పదాలు తప్ప దేశం పురోగతికి సంబంధించి న అంశాలపై చర్చలకు ఆస్కారం కలగడం లేదు. మాజీ ఆర్మీచీఫ్ నరవాణె అముద్రిత పుస్తకంలోంచి కొన్ని పదాలను ఉటంకిస్తూ రాహుల్ మాట్లాడాలనుకున్న అవకాశం దక్కలేదు. ఒకవేళ అముద్రిత పుస్తకం ప్రస్తావన వద్దని చెప్పడం వేరు. కానీ అసలు మాట్లాడనీయక పోవడం సరికాదు. వాజ్‌పేయ్, పివి నరసింహారావు, రాజీవ్ గాంధీ, మన్మోహన్ సింగ్ ప్రధానులుగా ఉన్న సమయాల్లోనూ పార్లమెంటులో అర్థవంతమైన చర్చలు సాగేవి. కానీ ప్రస్తుతం చర్చలకు ఆస్కారం లేకపోవడంతో విపక్ష ఎంపిలు పోడియం వద్ద ఆందోళన చేయడం, సభనుంచి బయటకు రావడం రివాజుగా మారింది. ఇకపోతే లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఈ విషయంలో ఎందుకనో విపక్షం వైపు చూడడం మానేశారు. విపక్ష సభ్యుల ప్రస్తావనలకు స్పందించడం లేదు. ఇది ఆయన ఆత్మ పరిశీలన చేసుకోవాలి. అంతేకాదు...తన వైఖరిని మార్చుకుని ప్రజలకోసం పార్లమెంట్ అన్నది గుర్తించాలి. ఇకపోతే అవిశ్వాస తీర్మానంపై చర్చ పూర్తయ్యేంత వరకూ సభకు దూరంగా ఉండాలని ఓంబిర్లా నిర్ణయం తీసుకున్నారు. స్పీకర్‌ను తొలగించాలంటూ అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు లోక్‌సభ సెక్రటరీకి కాంగ్రెస్ నోటీసు ఇచ్చిన నేపథ్యంలో ఓం బిర్లా ఈ నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో రాహుల్ గాంధీకి స్పీకర్ అవకాశం ఇవ్వలేదని, నిలదీసిన 8 మంది ఎంపీలపై సస్పెన్స్ వేటువేశారని విపక్షాలు తప్పుపడు తున్నాయి. విపక్షానికి చెందిన మహిళా ఎంపీలు దాడికి ప్రయత్నిస్తారనే సమాచారంతో ప్రధాని ప్రసంగం లేదని సభాపతి స్థానం నుంచి ఓం బిర్లా ప్రకటించడం, మహిళా ఎంపీలపై తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసిన బీజేపీ ఎంపీపై స్పీకర్ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడాన్ని విపక్షాలు విమర్శిస్తున్నాయి. ఈ క్రమంలో 118 మంది సభ్యుల సంతకాలతో మంగళవారం ఉదయం లోక్‌సభ సెక్రటరీ జనరల్‌కు విపక్షాలు అవిశ్వాస తీర్మానం నోటీసు అందజేశాయి. కాగా, దీనికిముందు అధికార పార్టీకి తలొగ్గి తమపై నిరాధారమైన ఆరోపణలు చేశారంటూ ఓం బిర్లాకు రాసిన లేఖలో కాంగ్రెస్ మహిళా ఎంపీలు నిరసన తెలిపారు. ఇవన్నీ ఎలా ఉన్నా పార్లమెంటులో చర్చలు జరగాలి. అర్థవంతమైన చర్చలకు ఆస్కారం ఉండాలి. స్పీకర్ అలాంటి అవకాశం కల్పించాలి. గతంలో పనిచేసిన స్పకీర్లు అనుసరించిన తీరును నడవాలి. అప్పుడే పార్లమెంట్ సమావేశాలకు అర్థం ఉంటుంది. అధికార బిజెపి కూడా ప్రజాస్వామ్యబద్ధంగా పనిచేయడానికి సిద్దంగా ఉండాలి. గత పదేళ్లతో పోలిస్తే 2024 ఎన్నికల్లో బిజెపి బలం గణనీయంగా పడిపోయింది. ఇప్పుడు ఎన్‌డిఎ పక్షాల మద్దతుతో కొనసాగుతున్నామని గుర్తించాలి. ఇంకా మభ్య పెట్టే పనులతో ప్రజల్లో మరింత పలచన కాకుండా చూసుకుంటే మంచిది.



# టాయ్‌లెట్ పేపర్ కన్నా నీచంగా వాడేసారు

- అనవసర యుద్ధాల్లోకి మమ్మలను లాగారు
- అఫ్ఘాన్ వ్యతిరేక యుద్ధంలో పాల్గొనడంతో తీరని నష్టం
- అమెరికా తీరుపై తీవ్ర విమర్శలు గుప్పించి పాక్ రక్షణ మంత్రి

ఇస్లామాబాద్,నేటిధాత్రి:
ఒక దేశానికి ఇంత కంటే అవమానం ఏముంటుందీ.. ప్రతి దానికీ అడుక్కోవటం మొదలైతే ఇంత కన్నా విలువ ఎవరిస్తారు.. పక్క దేశంపై ఏడుపులు, పెడబొబ్బలు.. దాడులు.. కుట్రలు, విధ్వంసంతో నిత్యం హింసతో బతికే దేశానికి ఇంత కంటే గౌరవం ఎవరిస్తారు.. ఇవన్నీ మన పక్కనే ఉన్న పాకిస్తాన్ దేశం గురించే.. పాకిస్తాన్ దేశాన్ని టాయిలెట్ పేపర్ కంటే నీచంగా.. నీచాతి నీచంగా చూస్తున్నారని స్వయానా రక్షణమంత్రి వాపోయారు. స్వయంగా పాక్ పార్లమెంట్‌లో ఏడుస్తూ చెప్పిన మాటలు.. పాకిస్తాన్ దేశం గౌరవం అమెరికా దగ్గర ఎలా ఉంది అంటే.. టాయిలెట్ పేపర్.. టిష్యూ పేపర్ కంటే నీచంగా ఉందంటూ ఆయన మాట్లాడిన మాటలు ఇప్పుడు వైరల్ అయ్యాయి. పాకిస్తాన్ రక్షణ శాఖ మంత్రి ఆసిఫ్ ఖవాజా ఆ దేశ పార్లమెంట్ సాక్షిగా షాకింగ్ కామెంట్స్ చేశారు. అమెరికా తన సొంత ప్రయోజనాల కోసం పాకిస్తాన్‌ను టాయిలెట్ పేపర్ కంటే దారుణంగా వాడుకుని వదిలేసిందని వాపోయారు. అమెరికాతో సత్సంబంధాలు పాకిస్తాన్‌ను బలహీనపరిచి అస్థిరంగా మార్చిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. 1999 తర్వాత అమెరికాతో కలిసి పనిచేయాలని పాకిస్తాన్ తీసుకున్న నిర్ణయం దేశానికి తీవ్ర నష్టాన్ని కలిగించిందని అన్నారు. పాకిస్తాన్ ఎప్పుడూ తమకు సంబంధం లేని యుద్ధాల్లోకి లాగబడిం దని ఆయన బహిరంగంగా అంగీకరించారు. అమెరికా తన రాజకీయ ప్రాధాన్యాలు, అవసరాలు, వ్యూహాత్మక ప్రయోజనాల కోసం తమ దేశాన్ని వాడుకొందని అన్నారు. తర్వాత తమను టాయిలెట్ పేపర్ కంటే ఘోరంగా తీసిపారేసిందన్నారు. అఫ్గానిస్థాన్ విషయంలో 1999 తర్వాత అమెరికాతో చేతులు కలపడం తాము చేసిన పెద్ద తప్పిదమని అన్నారు. దీనివల్ల దేశం చాలా నష్టపోయిందని.. దాని పర్యవసానాలను ఇప్పటికీ అనుభవిస్తోందని వాపోయారు. 1999లో అప్పటి పాక్ సైన్యాధిపతి జనరల్ పర్వేజ్ ముషారఫ్ నేతృత్వంలోని సైన్యం.. ప్రధాన మంత్రి నవాజ్ షరీఫ్ ప్రభుత్వాన్ని కూల్చేసి అధికారాన్ని చేజిక్కించు కుందని ఆసిఫ్ ఖవాజా అన్నారు. 2001 తర్వాత అమెరికా మద్దతుతో ఉగ్రవాదాన్ని నిర్మూలించడానికి తాలిబన్లకు వ్యతిరేకంగా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుందని పేర్కొన్నారు. అయితే, తాలిబన్లు తిరిగి తమపై హింసకు పాల్పడ్డారన్నారు. తాము ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పుడు అగ్రరాజ్యం తమకు ఎటువంటి సహాయం చేయలేదని ఆరోపించారు. అఫ్గాన్‌పై అమెరికా చేసిన యుద్ధానికి పాక్ మద్దతు ఇవ్వడం ద్వారా తాలిబన్లకు పాకిస్తాన్ వ్యతిరేకంగా మారిందని ఒప్పుకున్నారు. అమెరికా చివరికి ఈ ప్రాంతం నుండి వైదొలగడంతో పాకిస్తాన్ దీర్ఘకాలిక హింస, తీవ్రవాదం, ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటోందని అన్నారు. అమెరికాను సంతృప్తి పరచడానికే పాక్ మాజీ సైనిక పాలకులు జియా-ఉల్-హక్, పర్వేజ్ ముషారఫ్ ఆఫ్ఘనిస్తాన్ యుద్ధంలో చేరారని పేర్కొన్నారు. మనం ఎదుర్కొన్న నష్టాలను ఎప్పటికీ భర్తీ చేయలేమని.. పాకిస్తాన్ చేసిన తప్పులను తిరిగి మార్చలేనివి అని అన్నారు. ఇటీవల అమెరికాతో పాక్ చెట్టాపట్టాలేసుకుని తిరుగుతోంది. ఈ క్రమంలో అమెరికాకు వ్యతిరేకంగా పాక్ రక్షణ మంత్రి ఆసిఫ్ ఖవాజా బహిరంగంగా వ్యాఖ్యలు చేయడం చర్చనీయాంశంగా మారింది.

# మార్చి 7 వరకు అసెంబ్లీ సమావేశాలు




అమరావతి, నేటిధాత్రి:
ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు మార్చి 7 వరకు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. 14 ఆర్థిక మంత్రి బడ్జెట్ సమర్పిస్తారు. అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై బిజినెస్ అడ్వైజరీ కమిటీ కీలక నిర్ణయాలు తీసుకుంది. మార్చి 7వ తేదీ వరకు సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించింది. ప్రతిరోజూ ఉదయం గం.9:00 నుంచి మధ్యాహ్నం గం.1:30 వరకు ఈ సమావేశాలు జరగనున్నాయి. ఈనెల 14న బడ్జెట్ సమావేశం నిర్వహించనుంది. 15, 16న సెలవులు కాబట్టి 17, 18వ తేదీల్లో బడ్జెట్‌పై చర్చ, 18న రాష్ట్ర పద్దుపై ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వివరణ ఉంటుంది.
19వ తేదీ నుంచి 8 పనిదినాలు, డిమాండ్ల గ్రాంట్లపై అసెంబ్లీ బీఏసీ చర్చించనుంది ఈ నెల 28న శనివారం నాడు కూడా అసెంబ్లీ కార్యకలాపాలు యథావిధిగా కొనసాగనున్నాయి. మార్చి 1, 2, 3వ తేదీల్లో అసెంబ్లీకి సెలవు దినాలుగా నిర్ణయించింది. మార్చి 6, 7న బడ్జెట్‌పై మరోసారి చర్చించనున్నారు. ఆ తర్వాత అవసరం మేరకు అసెంబ్లీ సమావేశాలను పొడిగించాలా? వద్దా? అనే విషయమై అసెంబ్లీ బీఏసీ నిర్ణయించనుంది. అసెంబ్లీ సమావేశాల్లో రోజూ జీరో అవర్ నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఏపీ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అధ్యక్షతన నిర్వహించిన బీఏసీ సమావేశంలో ఈ నిర్ణయాలు తీసుకున్నారు. 17 రోజులపాటు అసెంబ్లీ కార్యకలాపాలు నిర్వహించనున్నారు. 15 ఆదివారం కాగా.. మహా శివరాత్రి తర్వాత రోజు 16న సెలవు ప్రకటించారు. ఫిబ్రవరి 24, 25, 26 తేదీల్లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు క్రీడాపోటీలు నిర్వహించనున్నారు. మార్చి 1, 2, 3 తేదీల్లో అసెంబ్లీకి సెలవు ప్రకటించారు. మార్చి 6న అమరావతిలోనే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రోజూ ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సమావేశాలు జరగనున్నాయి. ఉదయం 10 గంటలకు ప్రశ్నోత్తరాలు ముగించాలని.. రోజూ జీరో అవర్ నిర్వహించాలని బీఏసీ భేటీలో నిర్ణయించారు. డిమాండ్ ఫర్ గ్రాంట్స్‌పై 8 రోజుల పాటు చర్చ జరగనుంది. ఆరు ఆర్డినెన్స్‌లకు సభ ఆమోదం తెలపనుంది. సమావేశాల సందర్భంగా పలు కీలక చర్చలు, బిల్లుల ఆమోదం జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. ప్రభుత్వ విధానాలు, ఆర్థిక ప్రణాళికలపై ప్రతిపక్షం నుంచి తీవ్ర చర్చలు జరిగే అవకాశముందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. బ్జడెట్ సమావేశాల మధ్యలో ఎమ్మెల్యేల కోసం ప్రత్యేక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేశారు. ఫిబ్రవరి 24, 25, 26 తేదీల్లో ఎమ్మెల్యేలకు ఆటల పోటీలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా సభ్యుల మధ్య స్నేహపూర్వక వాతావరణం పెంపొందించడమే లక్ష్యంగా ఉన్నట్లు సమాచారం. ఈసారి అసెంబ్లీ సమావేశాలు రాజకీయంగా, పరిపాలనా పరంగా కీలకంగా మారనున్నాయి.




# వందేమాతర గీతం ఇక తప్పనిసరి

- జగనణమన కంటే ముందే వందేమాతరం
- ఉత్తర్వులు జారీ చేసిన కేంద్రం

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
అన్ని ప్రభుత్వ కార్యక్రమాలు, పాఠశాలల్లో ఇక నుంచి జాతీయ గీతం జనగణమన కంటే ముందుగా జాతీయ గేయం వందేమాతరం ఆలపించడాన్ని కేంద్రం తప్పనిసరి చేసింది. ఈ మేరకు బుధవారం కేంద్ర హోం మంత్రిత్వ శాఖ కొత్త నిబంధలను అమల్లోకి తెచ్చింది. వందేమాతరం ఆలపిస్తున్న సమయంలో అందరూ లేచి నిలబడాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. అంతేకాకుండా అన్ని పౌరపురస్కారాలు ఇచ్చే సమయంలో, రాష్ట్రపతి హాజరయ్యే అన్ని కార్యక్రమాల్లో వందేమాతరం ఆలపించాలని తెలిపింది. అయితే సినిమా హాళ్లలో దీనిని ప్రదర్శించాల్సిన అవసరం లేదని నిబంధనల్లో పేర్కొంది. జాతీయ గీతం, గేయం పాడుతుండగా.. అంతరాయం కలిగించేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నారు. కొత్త నిబంధనల కింద బాధ్యులకు గరిష్ఠంగా మూడేళ్ల జైలుశిక్ష విధించనున్నారు.
ఇదిలా ఉంటే.. బంకించంద్ర ఛటర్జీ తొలుత 1875లో వందేమాతరాన్ని రచించారు. తర్వాత తన ఆనంద్‌మఠ్ నవలలో దీన్ని భాగం చేశారు. ప్రస్తుతం కేంద్రప్రభుత్వం 'వందేమాతరం' 150వ వార్షికోత్సవాలను నిర్వహిస్తోంది. ఈ నేపథ్యంలో తాజా ఉత్తర్వులు వచ్చాయి. అందులో ఆరు చరణాలను పాడాలని కేంద్రం పేర్కొంది. వాటిని 3 నిమిషాల 10 సెకన్లలో ఆలపించాలి. స్వాతంత్ర్య పోరాట సమయంలో ముస్లింలీగ్ అభ్యంతరాల మేరకు.. ఆరు భాగాల్లోంచి ఎలాంటి మతపరమైన ప్రస్తావనా లేని తొలి రెండింటిని మాత్రమే కాంగ్రెస్ స్వీకరించింది. స్వాతంత్ర్యానంతరం నెహ్రూ ప్రభుత్వం వివాదంలేని తొలి రెండు భాగాలతో.. వందేమాతరాన్ని జాతీయ గేయంగా ప్రకటించింది.

# ప్రీలాంచ్ ఆఫర్ల పేరుతో కుచ్చుటోపీ



- 500 మంది నుంచి 270 కోట్లు వసూళ్లు
- ఎనిమిదేళ్లయినా అతీగతీ లేని ప్రాజెక్టు
- ఫిర్యాదుతో పోలీసుల కేసు నమోదు

హైదరాబాద్, నేటిధాత్రి:
ఊదరగొట్టే ప్రకటనలు ఇస్తారు. అతి తక్కువ ధరకే ప్లాట్స్ ఇస్తామంటూ ఊరిస్తారు. తీరా చూస్తే.. డబ్బులు కట్టించుకుని ఏళ్లకు ఏళ్లు.. వారి చుట్టూ తిప్పించుకుంటారు. డబ్బులు చేతిలో పడ్డాక.. ఉసూరమనిపిస్తారు. అంతా రియల్ మాయాజాలం. ఆ రియల్ మాయకు అమాయకులైన జనం మోసపోతున్నారు. హైదరాబాద్‌లో ఇలాంటి రియల్ మోసాలు చాలా జరుగుతున్నాయి. తాజాగా అలాంటి చీటింగ్ గ్యాంగ్ ఒకటి వెలుగులోకి వచ్చింది. కూకట్‌పల్లిలో వైట్ వాటర్ పేరుతో ప్లాట్స్ అమ్ముతున్నామని ప్రీలాంచ్ ఆఫర్ పేరుతో మోసం చేసిన వారిపై పోలీసులు కేసు నమోదు చేశారు. దాదాపు 500 మంది నుంచి 270 కోట్ల రూపాయలు వసూలు చేసినట్లు ఫిర్యాదులు వచ్చాయి. పదేళ్ల నుంచి ప్రాజెక్టు పేరు చెప్పి డబ్బులు వసూలు చేశారని ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. వైట్ వాటర్ కన్స్టక్షన్ యజమాని అజయ్‌తో పాటు పలువురుపై కేసుల నమోదు చేసి సైబరాబాద్ ఈఓడబ్ల్యూ పోలీసులు విచారణ చేస్తున్నారు. ఈ కేసు మూసాపేట పవర్ నగర్ కాలనీకి చెందిన భోగాడి సుజాత ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా నమోదు చేశారు పోలీసులు. ఐతే ఈ కేసులో ఇప్పటి వరకు ఎవరినీ అరెస్ట్ చేయలేదు. వైట్ వాటర్స్ యాజమాన్యానికి ఫ్లాట్ కొనుగోలు కోసం ఫిర్యాదుదారు సుజాత సుమారు 80 లక్షల రూపాయలు చెల్లించారు. కానీ ఆమె తీసుకున్న ఫ్లాట్‌ను బ్యాంకులో తనఖా పెట్టినట్లు ఆమెకు తెలిసింది. దీంతో ఆమె పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. మరోవైపు వైట్ వాటర్స్ యాజమాన్యం.. ఫ్లాట్ల కొనుగోలుదారులకు ఫ్లాట్లను స్వాధీనం చేయకుండా ఆలస్యం చేస్తున్నారు. ఇప్పటికే డబ్బు చెల్లించి పదేళ్లు గడిచిపోయిందని బాధితులు చెబుతున్నారు. పైగా ధరలు పెంచడం, ఒకే ఫ్లాట్‌ను పలుమార్లు అమ్మారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. దీంతో వైట్ వాటర్స్ యాజమాన్యంపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. నిజానికి ఈ వైట్ వాటర్స్ ప్రాజెక్టు వెంచర్‌ను 2018లో ప్రారంభించారు. కానీ ఇప్పటివరకు కేవలం టవర్స్‌లో నిర్మాణం కొంతమేర పూర్తయింది. అ, ఆ టవర్ల బేస్‌మెంట్లు మాత్రమే పూర్తి చేశారు. ఇ, ఈ టవర్ల నిర్మాణం ఇంకా ప్రారంభం కాలేదు. నమోదు గడువు ఇప్పటికే రెండుసార్లు పొడిగించగా.. ఈ ఏడాది జూన్‌లో అది కూడా ముగియనుందని కొనుగోలుదారులు ఆరోపిస్తున్నారు. గతంలో డిసెంబర్ 2024, డిసెంబర్ 2025లో ఫ్లాట్లు హ్యాండ్ ఓవర్ చేస్తామని చెప్పి మోసం చేసినట్లు బాధితులు చెబుతున్నారు. వైట్ వాటర్స్ యజమాని అజయ్‌పై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరుపుకున్నారు. ముందస్తుగా డబ్బులు చెల్లిస్తే అతి తక్కువ ధరకే ఫ్లాట్ ఇస్తామంటూ అందరిని నమ్మించాడు అజయ్. దీంతో ప్రీ లాంచ్ ఆఫర్ పేరుతో వచ్చిన దీనిని ఆకర్షితులై చాలా మంది పెట్టుబడులు పెట్టారు. ఇప్పటివరకు 270 కోట్ల రూపాయలకు వసూలు చేసినట్లు అధికారులు గుర్తించారు. ఇక్షచి పోలీసులకి ఇప్పటివరకు వందమంది కాంటాక్ట్ అయ్యారు. మరోవైపు పోలీస్ కేసు నుంచి తప్పించుకునేందుకు అజయ్ కొత్త నాటకానికి తెర తీసినట్టు బాధితులు చెబుతున్నారు. తమకు డబ్బులు ఇస్తామని చెప్పి నమ్మించి.. కొందరి చేత కేసులు విత్ డ్రా చేయించే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు.

# వైకాపా కుట్రలపై అప్రమత్తంగా ఉండాలి



అమరావతి, నేటిధాత్రి:
వైకాపా కుట్రల పట్ల తెదేపా, జనసేన, భాజపా సభ్యులు అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సూచించారు. అసెంబ్లీ వాయిదా పడిన అనంతరం కమిటీ హాల్‌లో సీఎం చంద్రబాబు అధ్యక్షతన నిర్వహించిన ఎన్డీయే శాసనసభాపక్ష సమావేశం అయ్యింది. అసెంబ్లీ కమ్యూనిటీ హాల్లో జరిగిన ఈ సమావేశానికి మూడు పార్టీల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడారు. వైకాపా విధ్వంస కుట్రలను ఈ సందర్భంగా పవన్ లేవనెత్తారు. మతాన్ని రాజకీయంగా వాడుకోవాలని వైకాపా చూస్తోందన్నారు. సభలో ఎంతసేపు మాట్లాడామనే దానికంటే.. కంటెంట్ ఎంత మాట్లాడామనేదే ముఖ్యమని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. దావోస్‌లో సీఎం, తాను కలిసే ప్రతి సంస్థపై ముందస్తుగా కసరత్తు చేశామని చెప్పారు. 7 నిమిషాల్లో ప్రతి అంశాన్ని సీఎం వివరించి సమావేశాలను ముగించేవారన్నారు. తక్కువ సమయంలో ఎక్కువమంది పారిశ్రామికవేత్తలను సీఎం కలవగలిగారని చెప్పారు. ఆయన స్ఫూర్తితో సభ్యులు కూడా సభలో ఎక్కువ విషయం చెప్పగలగాలన్నారు. వైసీపీ.. హిందూ మతాన్ని రాజకీయంగా వాడుకోవాలని చూస్తోందని పవన్ కల్యాణ్ ఆరోపించారు. దక్షిణ భారతదేశంలో ప్రతి ఒక్కరూ మతాన్ని గౌరవిస్తారని తెలిపారు. అవైసీపీ నేతలు చేసే విధ్వంస కుట్రలను సమావేశంలో డిప్యూటీ సీఎం లేవనెత్తారు. మన ప్రభుత్వంపై జగన్ అండ్ కో చేసే కుట్రలపై మూడు పార్టీల సభ్యులు పూర్తి అప్రమత్తంగా ఉండాలని పవన్ దిశానిర్దేశం చేశారు.
ఏపీ అసెంబ్లీలో సభ్యులు ఎంతసేపు మాట్లాడామనే దానికంటే ఏం మాట్లాడమనేది ముఖ్యమని శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. దావోస్ పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు పలువురు పారిశ్రామికవేత్తలను కలిశారని ప్రస్తావించారు. ఆయన కలిసే ప్రతీ సంస్థ గురించి ముందస్తు సమాచారం సేకరించి ముఖ్యమైన అంశాల గురించి మాట్లాడేవారని గుర్తుచేశారు. దావోస్ పర్యటనలో పలువురు పారిశ్రామిక వేత్తలతో జరిగిన భేటీలో ఆ సంస్థకు మన ప్రభుత్వ పరంగా కావాల్సినవి ఏమిటి? మనకు ఉన్న వనరులేమిటనే విషయంపై సూటిగా చెప్పి.. ప్రతి సమావేశాన్ని నిమిషాల వ్యవధిలో చంద్రబాబు ముగించారని ప్రస్తావించారు. దీంతో తక్కువ సమయంలో ఎక్కువ మంది పారిశ్రామిక వేత్తలను కలిసేందుకు వీలైందని చెప్పుకొచ్చారు. అసెంబ్లీలో సభ్యులు కూడా ముఖ్యమంత్రి స్ఫూర్తితో.. తక్కువ సమయంలో కీలక అంశాల గురించి ప్రస్తావించాలని మంత్రి పయ్యావుల కేశవ్ మార్గనిర్దేశర చేశారు.

# గవర్నర్ ప్రసంగం అడ్డుకునే యత్నం



అమరావతి, నేటిధాత్రి:
ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు బుధవారం గవర్నర్ ప్రసంగంతో ప్రారంభం అయ్యాయి. గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగిస్తున్న సమయంలో వైసీపీ సభ్యులు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ.. సభ నుంచి వాకౌట్ చేశారు. లడ్డు కల్తీ ఆరోపణలు, నిరుద్యోగ భృతి అంశం, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వంటి విషయాలపై ప్రభుత్వం వైఖరికి వ్యతిరేకంగా ఆందోళన చేపట్టారు. సభలో స్పీకర్ పోడియాన్ని చుట్టుముట్టి వైసీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నినాదాలు చేశారు. తమ డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ గవర్నర్ ప్రసంగాన్ని అడ్డుకునే ప్రయత్నం చేశారు. వైసీపీ సభ్యుల నినాదాలతో పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో సభలో కొంతసేపు గందరగోళం నెలకొంది. కొందరు సభ్యులు స్పీకర్ చైర్ వైపు పేపర్లు విసిరి నిరసన వ్యక్తం చేశారు. సభలో క్రమశిక్షణ పాటించాలంటూ స్పీకర్ సూచించినప్పటికీ.. వైసీపీ సభ్యులు ఆందోళన కొనసాగించారు. అనంతరం సభను బహిష్కరిస్తూ వాకౌట్ చేశారు. ఈ సంఘటనతో అసెంబ్లీ సమావేశాలు రాజకీయంగా మరింత వేడెక్కాయి. ప్రభుత్వ-ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం మరింత ముదురే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# మూసీ ప్రాజెక్టులో కీలక అడుగు

## భూసేకరణకు ప్రభుత్వం నోటిఫికేషన్



హైదరాబాద్, నేటిధాత్రి:
మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టులో కీలక పరిణామం చోటుచేసుకుంది. మూసీ అభివృద్ధికి భూసేకరణ పక్రియను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రారంభించింది. ఈ మేరకు మూసీ రివర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ బుధవారం ఓ ప్రకటన విడుదల చేసింది. దీని ప్రకారం ఫేజ్ ఏ1లో హిమాయత్ సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు 9.2 కిలోమీటర్లు, ఫేజ్ ఏ2లో ఉస్మాన్ సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు 11.8 కిలోమీటర్ల పరిధిలో అధికారులు భూసేకరణ చర్యలు చేపట్టనున్నారు . హైదరాబాద్, గోల్కొండ మండలం, రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం పరిధిలో
భూముల సేకరణ కోసం నోటిఫికేషన్ జారీ చేశారు. సుమారు 50 ఎకరాలకు పైగా భూమి సేకరించేందుకు పక్రియ ప్రారంభమైంది. భూ యజమానులకు మార్కెట్ విలువ ఆధారంగా పరిహారం అందించేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చింది. ఆయా యజమానులు తమ హక్కుల పత్రాలు పట్టాలు, ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా వివరాలు నిర్దేశిత సమయంలో సమర్పించాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ఏమైనా అభ్యంతరాలంటే నిర్ణీత సమయంలో తెలియజేయాలని అధికారులు సూచించారు. సర్వే నంబర్లు, గ్రామాల వారీగా పూర్తి జాబితాను కూడా ప్రకటించారు. నిబంధనల ప్రకారం.. ఈ భూసేకరణ పక్రియను అధికారులు చేపట్టనున్నారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లాల పరిధిలో మూసి అభివృద్ధి పనులు దశలవారీగా కొనసాగనున్నాయి. మొత్తం గండిపేట నుంచి గౌరెల్లి వరకు సుమారు 55 కిలోమీటర్ల పరిధిలో, 14 మండలాలు, 46 గ్రామాల్లో మూసీ అభివృద్ధి జరగనుంది.

# 11 వ తేదీ..11మంది..11 నిముషాలు

అమరావతి, నేటిధాత్రి:
ఏపీ అసెంబ్లీ లాబీలో మీడియాతో స్పీకర్ అయ్యన్నపాత్రుడు సరదా వ్యాఖ్యలు చేశారు. వైకాపా సభ్యులు గవర్నర్ ప్రసంగం సందర్భంగా సభకు హాజరై కాసేపు నిరసన తెలిపి వెళ్లిపోయారు. ఈ నేపథ్యంలో స్పీకర్ స్పందిస్తూ 11వ తేదీన 11 మంది 11 నిమిషాలు ఉండి వెళ్లిపోయారు!.. అంతకుమించి ఎక్కువ సమయం లేరుగా..! అని వ్యాఖ్యానించారు. సభ్యులు సభా సంప్రదాయాలను పాటిస్తే మంచిదని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు బుధవారం ఉదయం 10:00 గంటలకు ప్రారంభమయ్యాయి. సభ ఆరంభమైన కాసేపటికే వైసీపీ సభ్యులు అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు. మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సహా వైసీపీ ఎమ్మెల్యేలంతా 11 నిమిషాల వ్యవధిలోనే అసెంబ్లీ నుంచి బయటకు వెళ్లిపోయారు. తిరుమల లడ్డూ గోవిందా, గోవిందా అంటూ లాబీల్లో నినాదాలు చేశారు. ఈ సమయంలో జై జగన్ అనే నినాదాలని వైసీపీ సభ్యులు చేయగా.. నినాదాలు చేయొద్దని జగన్ వారించినట్లు తెలుస్తోంది. జగన్ చెప్పిన వినకుండా మరింత బిగ్గరగా సభ్యులు అరిచారు. సరిగ్గా 10 గంటలకు అసెంబ్లీలోకి వైసీపీ సభ్యులు వెళ్లి.. కేవలం 11 నిమిషాల పాటు నినాదాలు చేసి వైసీపీ సభ్యులు బయటకు వచ్చారు.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999